18 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 224 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## మున్సిపల్ ఎన్నికల్లో కీలక ముందడుగు

రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

ఎన్నికల సంఘానికి అందనున్న రిజర్వేషన్ల జాబితా






## పాలమూరు బిడ్డల శ్రమతోనే

# ప్రాజెక్టులు

### పాలమూరు అన్యాయం చేసిన కెసిఆర్

- బిఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం
- పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం
- జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పిన సిఎం రేవంత్

**మహబూబ్ నగర్ జనవరి 17 ( వెలుతురు ) :** దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారి చెమట అందులో ఉంటుందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్దండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. గతంలో పాలమూరు



జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత



# ఒక్క ఛాన్స్ ప్లీజ్...

- మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా
- అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గెలిపిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తెస్తాం
- అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి బీజేపీ పాలిత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేస్తాం
- కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- బీఆర్ఎస్ కు ఓటేస్తే... గెలిచిన వాళ్లంతా మళ్లీ కాంగ్రెస్ గూటికే వెళతారు
- కరీంనగర్, నిజామాబాద్, బైంసా, నిర్మల్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో మజ్లిస్ దోస్తీ
- బీజేపీ గెలిచే చోట ఓట్లను తారుమారు చేసి మజ్లిస్ కు అధిక సీట్లు వచ్చేలా డీలిమిటేషన్ పేరుతో కుట్ర చేసిన కాంగ్రెస్
- కాంగ్రెస్, మజ్లిస్, బీఆర్ఎస్ కుట్రలను చిత్తు చేస్తాం
- మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటాం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పైసలను నమ్ముకుని గెలవాలనుకుంటున్నాయి
- బీజేపీ ప్రజలను నమ్ముకుని ఎన్నికల్లోకి వెళుతోంది
- అభివృద్ధి, ప్రజా సమస్యలు, హిందుత్వం ఈ 3 అంశాలే బీజేపీ ఎన్నికల ఎజెండా
- ఇక నుండి పోలింగ్ జరిగే వరకు ఒక్కో ఇంటికి 6 సార్లు వెళ్లండి
- వార్డుల వారీగా సమస్యలున్న చోటకే వెళ్లి భరోసా ఇవ్వండి



**హైదరాబాద్ వెలుతురు జనవరి 17:** రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం. అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గెలిపిస్తే ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని ఒప్పించి కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొస్తాం. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి బీజేపీ పాలిత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేస్తాం."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ?ప్తి చేశారు. కేంద్రం నుండి వస్తున్న నిధులతోనే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నయాపైసా కూడా పట్టణ స్థానిక సంస్థల్లో ఖర్చు చేయలేదని

# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

- బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి
- చొరబాటుదారులకు తృణమూల్ అండతో నష్టం
- అవినీతి కారణంగా ప్రజలకు చేరని పథకాలు
- బీహార్ తరువాత ఇప్పుడు బెంగాల్ వంతు
- మాల్దా సభలో తృణమూల్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ



**కోల్‌కతా,జనవరి17 వెలుతురు:** బెంగాల్ ప్రజల పట్ల ఏమాత్రం కనికరం లేని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి చొరబాట్లకు తృణమూల్ అండగా నిలవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. బీజేపీ అభివృద్ధి మోడల్‌ను జెన్‌జీ తరం విశ్వసిస్తోందని.. ఈసారి బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ బీజేపీకి పట్టం కడతారనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. బృహన్ ముంబై ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం అనంతరం తొలిసారి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈ ఏడాది ప్రథమార్థంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. రాష్ట్రంలో అవినీతి కారణంగా కేంద్ర పథకాల ప్రయోజనాలు.. పేద ప్రజలకు చేరడం లేదని ప్రధాని ఆరోపించారు. బెంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు, ఉచిత రేషన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలన్నదే తన కోరిక అని అన్నారు. పేద ప్రజల కోసం పంపిన సొమ్ములను టీఎంసీ నేతలు లూటీ చేస్తున్నారన్నారు. 'టీఎంసీ ప్రభుత్వం నాకు, బెంగాల్ ప్రజలకు శత్రువుగా మారుతోంది' అని తీవ్రంగా ఆక్షేపించారు మోదీ. బెంగాల్ విజన్‌తోనే 2047 నాటికి అభివృద్ధి భారత్ విజన్ సాకారమవుతుందని ప్రధాని అన్నారు. శా, త్రిపుర, అస్సాం, బిహార్‌లో బీజేపీ

## పట్టాలెక్కిన తొలి వందేభారత్ స్లీపర్

- మాల్దాలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని



## నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో

# సిఎం పర్యటన



- సిపిఐ శతవార్షికోత్సవ సభలో పాల్గొననున్న రేవంత్
- జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- మేడారంలో ఆలయం ప్రారంభించనున్న సిఎం
- అక్కడే కేబినేట్ భేటీకి ఏర్పాట్లు పూర్తి

### జనవరి 28 నుండి 31వరకు

# మేడారం జాతర

కాకతీయ రాజులతో పోరాడి నేలకొరిగిన కోయరాజులు

నాటినుంచే మేడారం జాతరకు శ్రీకారం



## మున్సిపల్ ఎన్నికలకు


# బిజెపి సన్నద్ధం

- సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాం
- మున్సిపల్ పోరులోనూ బిజెపి హవా చాటుతాం
- రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా



## గణతంత్ర దినోత్సవ వేళ రాష్ట్రాలకు హై అలర్ట్

ఉగ్రదాడుల నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం




**న్యూఢిల్లీ,జనవరి17 వెలుతురు:** గణతంత్ర దినోత్సవం-2026 సందర్భంగా అన్ని రాష్ట్రాలకు భద్రతా సంస్థలు

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

- గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రత్యేక ప్రోత్సాహం
- గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌కు సిఎం శంకుస్థాపన
- 2027 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుందన్న చంద్రబాబు
- గ్రీన్ అమ్మోనియా ఓ మైలు రాయి అన్న పవన్ కళ్యాణ్



**కాకినాడ,జనవరి 17 వెలుతురు:** గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ



# తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం

- సికింద్రాబాద్ అస్తిత్వం దెబ్బతీసేలా చర్యలు
- సికింద్రాబాద్‌పై పోరాటం ఆపేది లేదు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,జనవరి17 వెలుతురు:** హైదరాబాద్, సికింద్రాబాద్ కు ఎంతో చరిత్ర ఉందని.. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని

## పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు

నాదని అన్నారు. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి కొడతారని సీఎం అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదదని, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సిఎం పర్యటన

**వరంగల్,జనవరి17 వెలుతురు:**

ఖమ్మం వరంగల్ జిల్లాల్లో సిఎం రేవంత్ రెడ్డి నేడు పర్యటించనున్నారు. ఖమ్మంలో సిపిఐ వందో వార్షికోత్సవంలో పాల్గొననున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతారు. మద్దులపల్లిలో జెఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపనతో పాటు, నర్సింగ్ కాలేజీని ప్రారంభిస్తారు. వ్యవసాయ మార్కెట్ ప్రారంభంతో పాటు మున్నేరు లింక్ కెనాల్ ప్రారంభిస్తారు. కూసుమంచిలో వందపడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. ఇకపోతే వరంగల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. మేడారంలో అమ్మవారి గద్దెలను ప్రారంభిస్తారు. అనంతరం మేడారంలో కేబినేట్ భేటీ ఉంటుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రులంతా అక్కడికి చేరుకుంటారు. మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేబినేట్‌లో పలు కీలక అంశాలు చర్చించనున్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికలపైనా చర్చిస్తారని సమాచారం. ఇకపోతే మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సీతక్క వివరించారు.

## మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సన్నద్ధం

**హైదరాబాద్,జనవరి17 వెలుతురు:**

రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవు తుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేండ్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలన్నారు రాంచందర్ రావు. ప్రజల సేవకు కమిట్మెంట్‌తో పనిచేస్తామని, ప్రజలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలకు కేటాయించిన ప్రాంతాల్లో నాయకులు అక్కడే ఉండాలని, బీజేపీ జెండాను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

కోరుతున్నారు. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికాం అని అన్నారు. కాకినాడలో ఏర్పాటయ్యేది ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ. 2027 జూన్ నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు అననారు. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండేది మనదేశంలోనే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ .. మన రాష్ట్రానికి వరం అని అన్నారు. మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మర్చిపోకూడదు. ఆలోచనలు ఆచరణలో పెట్టేవారు చాలా కొద్ది మందే ఉంటారు. వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చింది. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారు. ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేస్తోంది. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవుతుందని అన్నారు. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలి. గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉందని సీఎం అన్నారు. బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తాను పుట్టి పెరిగిన కాకినాడకి అనిల్ ఎంతో చేస్తున్నారని అభినందించారు. అనేక కష్టాలను తట్టుకుని ఏఎమ్ గ్రీన్ కంపెనీ పెట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించు కుంటూ ముందుకెళ్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా కీలకం. క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం అన వివరించారు. కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి. రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో ఇది గేమ్ ఛేంజర్ కానుంది. ఈ ప్రాజెక్టు వల్ల వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారని అన్నారు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తెలుసు. పార్టీలు మారవచ్చు.. కానీ, ప్రభుత్వ వ్యవస్థ శాశ్వతం అని పవన్ అన్నారు.

# ఒక్క ఛాన్స్ ప్లీజ్...

విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి"అని సవాల్ విసిరారు. సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో జరిగిన 'బీజేపీ మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమ్మేళనం'లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు... కాంగ్రెస్ పార్టీ 'జై శ్రీరాం' అంటే కూడా భయపడుతోంది. జై శ్రీరాం బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు.. చెక్ చేసుకోవాలని ఎంపీ అరవింద్ అంటే గాంధీ భవన్ లో బీజేపీ సభ్యత్వాలపై ఆరా తీస్తున్నారట. ప్రజలంతా బీజేపీ కార్యకర్తలు, నాయకులను చూడగానే 'జై శ్రీరాం' అని అంటున్నారు. శ్రీరాం వారసులు బీజేపీ వాళ్లేనని జనమే గుర్తించారు. ఫిబ్రవరి 15లోపు ఎన్నికలు జరిగే అవకాశముంది. ఈనెల 28లోపు షెడ్యూల్ వెలువడే అవకాశముందని చర్చ జరుగుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు లక్కీ హ్యాండ్. రాష్ట్రమంతా బీజేపీకి మంచి వాతావరణం ఉంది. గతంకంటే అధిక పంచాయతీ స్థానాలను గెలుచుకున్నాం. అర్బన్ లో బీజేపీకి పూర్తి అనుకూలంగా ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ అత్యధిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకుంటాం. ఆయన ఆధ్వర్యంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామేమో... క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ లేదు. ఎందుకంటే బీఆర్ఎస్ నుండి ఎవరు గెలిచినా మళ్లీ కాంగ్రెస్ లోకి వెళతారు. ఆ పార్టీ నుండి పోటీ చేయడానికి ఆసక్తి కూడా చూపడం లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ ఉండబోతోంది. అభ్యర్థుల ఎంపికపై సర్వేలు నిర్వహించాలి. కార్యకర్తలు గెలిచే అవకాశమున్న చోట వాళ్లకు మాత్రమే టిక్కెట్ ఇవ్వాలి. కష్టపడితే గెలుస్తామనుకున్న చోట కూడా వాళ్లకే టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుందాం. ఇక ఏం చేసిన కార్యకర్త గెలిచే అవకాశం లేదని అనుకుంటే ఇతర పార్టీల్లో మంచి పేరున్న నాయకులను బీజేపీలోకి తీసుకుందాం. అంతిమంగా గెలుపే ప్రాతిపదికగా టిక్కెట్లు ఇవ్వాలి. కాంగ్రెస్ ముక్త్ భారత్ బీజేపీ లక్ష్యం. దేశంలో 3 రాష్ట్రాలకే కాంగ్రెస్ పరిమితమైంది. హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో బీజేపీ గెలుపు ఖాయమైంది. ఇక మిగిలింది తెలంగాణే. బెంగాల్, తమిళనాడు, అసోం ఎన్నికల తరువాత జాతీయ నాయకత్వం దృష్టి మొత్తం తెలంగాణ మీదే ఉండబోతోంది. 2028 ఎన్నికల్లో బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు. ఎన్నికల హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేందుకు రాష్ట్ర ప్రజలంతా రడీగా ఉన్నారు. ఇది గమనించే బీఆర్ఎస్ నేతలు గత కొద్దిరోజులుగా ఏదో పోరాటాలు చేస్తున్నట్లు డ్రామాలాడుతూ ఓట్లు దండుకోవాలని చూస్తోంది. కరీంనగర్, నిజామాబాద్, బైంసా, నిర్మల్ వంటి ప్రాంతాల్లో బీజేపీ గెలుస్తుందనే సర్వేలు చెబుతున్నాయి. కానీ డీలిమిటేషన్ పేరుతో ఓట్లను తారుమారు చేసి ఎంఐఎంకు ఎక్కువ సీట్లు వచ్చేలా కాంగ్రెస్ కుట్ర చేసింది. మజ్లిస్ పార్టీలో రెండు వర్గాలున్నాయి. ఒక వర్గం కాంగ్రెస్ తో, ఇంకో వర్గం బీఆర్ఎస్ తో కలిసి పనిచేస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో మజ్లిస్ కు 10, 12 సీట్లు వచ్చినా అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ సహకారంతో మేయర్ సీటును కైవసం చేసుకోవాలని చూస్తున్నాయి. అదే సమయంలో ఆ పార్టీలకు డిప్యూటీ మేయర్ పదవి ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి, ప్రజా సమస్యలు, హిందుత్వ అంశాలే బీజేపీ ప్రధాన ఎజెండా. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2014కు ముందు, ఆ తరువాత జరిగిన అభివృద్ధి గురించి బేరీజు వేయాలని ప్రజలను కోరదాం. మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్ర నిధులవల్లే. స్మార్ట్ సిటీ, స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన, అమ్రుత్ పథకాల పేరుతో వేల కోట్ల నిధులిస్తోంది. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను కోరదాం. అప్పుడు ప్రజల్లో బీజేపీకి ఎందుకు అవకాశం ఇవ్వాలనే అంశంపై చర్చ జరుగుతుంది. బీజేపీని అత్యధిక మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను అప్పగిస్తే... కిషన్ రెడ్డి, రామచంద్రరావు, నేను ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసి ఒప్పించి ఆయా మున్సిపాలిటీలకు అధిక నిధులు తెస్తాం. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి పేరుతో బీజేపీ ప్రజల్లోకి వెళుతుంటే... మజ్లిస్ తో కలిసి కాంగ్రెస్, బీఆర్ఎస్ మతం పేరుతో ఎన్నికల్లో వెళ్లాలని చూస్తున్నాయి. హిందూ దేవాలయాలపై అనేక దాడులు జరుగుతున్నాయి. అసదుద్దీన్ ఒవైసీ మాత్రం హిందువులే వాళ్ల ఆలయాలపై దాడులు చేస్తున్నారని విష ప్రచారం చేస్తున్నారు. ఆ ఖర్మ హిందువులకు పట్టలేదు. హిందువులు తమ ఆలయాలపై దాడులు చేసిన దాఖలాల్లేవ్. నిజానికి వాళ్లే ప్రార్ధనా మందిరాలపై దాడులు చేసిన దాఖలాలున్నాయి. మక్కా మసీద్ పై బాంబు పేలుళ్లకు పాల్పడిందెవరో అందరికీ తెలుసు. ముస్లిం, క్రిస్టియన్ల గురించి కాంగ్రెస్, బీఆర్ఎస్ మాట్లాడుతున్నాయి. 80 శాతమున్న హిందువుల పక్షాన మాట్లాడే ఏకైక పార్టీ బీజేపీయే. ఈ విషయాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లండి. వాడ వాడలా వెళ్లి ప్రజలు సమస్యలు ఉన్న చోటకు వెళ్లి బీజేపీని గెలిపిస్తే ఆ సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇవ్వండి. ఒక్కో ఇంటికి 6 సార్లు వెళ్లండి. ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయండి. డివిజన్ల వారీగా ర్యాలీలు తీయండి. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పైసలను నమ్ముకుని గెలవాలనుకుంటున్నాయి. బీజేపీ మాత్రం ప్రజలనే నమ్ముకుని ఎన్నికలకు వెళుతోంది. టిక్కెట్లు రానివారు బాధపడొద్దు. వాళ్లకు పార్టీ పదవులతోపాటు అవసరమైతే నామినేటెడ్ పదవులిస్తాం. కలిసి కట్టుగా పనిచేసి మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండాను ఎగరేద్దాం...

# తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం

తొలగించే విధంగా చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తుగ్లక్ గురించి పుస్తకాల్లో చదువుకున్నాం.. ప్రత్యక్షంగా తుగ్లక్ అంటే ఎలా ఉంటాడో కనిపిస్తుందని విమర్శించారు. మొట్టమొదటి పని టీఎస్‌ను టీజీగా చేశారు.. దీనివల్ల ఏ పేదవాడికి న్యాయం జరిగిందో తెలియదు.. తెలంగాణ తల్లిని తీసేసి కాంగ్రెస్ తల్లిని తీసుకొచ్చి పెట్టారన్నారు. ప్రజల దగ్గరికి పాలన పోవాలని అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలని వీకేంద్రీకరణను ఒక విశాల దృక్పథంతోనే కేసీఆర్ ప్రారంభించారని.. కొత్త గ్రామాలు మండలాలు రెవెన్యూ డివిజన్లు జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారని.. హైదరాబాదులోనూ వార్డులను జోన్లను పెంచడం జరిగిందన్నారు. వాటికి అభివృద్ధి నిధులను కూడా అధికంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ సికింద్రాబాద్ అనేది తెలంగాణ ప్రజల గొప్ప అస్తిత్వం చిహ్నాలు.. కానీ రేవంత్ రెడ్డి తీసుకున్న తుగ్లకు నిర్ణయం వలన సికింద్రాబాద్‌కి చారిత్రక గుర్తింపు పూర్తిగా పోయేటట్లు ఉన్నదని అభిప్రాయపడ్డారు. సికింద్రాబాద్లోని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజలంతా సంఘటితమై.. మా పార్టీని ఆహ్వానించడం జరిగిందని.. అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు మొత్తం మా పార్టీకి చెందిన వార అన్నారు. సికింద్రాబాద్లో పుట్టిన బిడ్డలుగా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్నారు.. అధికారం ఇచ్చింది పట్టణాల అస్తిత్వాలను ప్రజల అస్తిత్వాలను గుర్తు లేకుండా చేరుపడం కోసం కాదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.. 'అధికారం ఇచ్చింది గ్యారెంటీలను అమలు చేయడానికి అధికారం ఇచ్చింది ప్రజలు వారికి మంచి చేయాలని.. కానీ ఇలాంటి ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేయడం లేదు.. హైదరాబాద్ నగరంలో రెండు సంవత్సరాలుగా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు.. ఒక్క రోడ్డు కూడా వేయలేదు ఒక ఇల్లు కూడా కట్టలేదు.. కానీ నగరం మొత్తం తన విధ్వంసం ప్రణాళికలతోని ముందుకు పోతున్నారు.. ఈరోజు శాంతి ర్యాలీ పేరుతో సికింద్రాబాద్ ప్రజలు ప్రజాప్రతినిధులు ఒక కార్యక్రమాన్ని శాంతియుతంగా చేపట్టారు.. ప్రజల కోరిక మేరకు ప్రజాప్రతినిధులని కోరిక మేరకు తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి వెళ్తామని సిద్ధంగా ఉన్నాం.. కానీ నిన్న రాత్రి వరకు అనుమతి ఉందని చెప్పి, ఇప్పుడు అనుమతి లేదని చెప్పి వేలాది మందిని కార్పొరేటర్లను, మాజీ కార్పొరేటర్ లను పార్టీ సీనియర్ నాయకులను సాధారణ ప్రజలను ఎక్కడికి అక్కడ అరెస్టు చేశారు.. ఇంత అరాచకంగా అక్రమంగా పనిచేస్తున్న ప్రభుత్వం అధికారం శాస్వతంగా కాదని గుర్తుపెట్టుకోవాలి.. ఇప్పుడున్న పదవిలో ఎల్లకాలం కొనసాగరని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాసయాదవ్, కాలె యాదయ్య, కెపి వివేకానంద, ఎమ్మెల్సీలు దేశపతి, వాణి తదితరులు పాల్గొన్నారు.

### జనవరి 28 నుండి 31వరు

# మేడారం జాతర

**ములుగు,జనవరి17 వెలుతురు:**

రెండేళ్లకోమారు జరిగే మేడారం జాతర ఈ యేడు జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28న కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజులను గద్దెలపై ప్రతిష్టింప చేస్తారు. రెండవ రోజున 29నసమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకోని వచ్చి గ్దదెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద, విశిష్ట ఆదివాసిల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందింది. 12వ శతాబ్దంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాతంలోని పొలవాసను పాలించే ఆదివాసి దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను ఆయన మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజు కిచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు సారలమ్మ, జంపన్న ఇద్దరు సంతానం. కాకతీయులకు ప్రతీ సంవత్సరం చెల్లించే కప్పం కట్టలేదన్న కారణంతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తుతాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు మేడారం పోయి అజ్ఞాత వాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే పగిడిద్దరాజు కాకతీయుల సామంతునిగా వుంటూ కరువు కాటకాల కారణంగా కప్పం కట్టలేక పోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ ఆదివాసిల సార్వభౌమునికి వ్యతిరేకంగా తిరుగుబాటు భావాజాలాన్ని నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణాలతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తుతాడు. సాంప్రదాయ ఆయుధాలు ధరించి పోరాడిన పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, జంపన్న, గోవిందరాజులు విరోచితంగా పోరాటం చేసినప్పటికీ సుశిక్షుతులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుంచి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది. ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్ప తిప్పలు పెడుతుంది. ఆదివాసి మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యచకితుడు అవుతాడు. చివరికి సమ్మక్కను కాకతీయుల సైన్యం వెనుక వైపు నుండి బరిసెతో పొడుస్తారు. శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుకల గుట్టవైపు వెళుతూ మార్గమధ్యములోనే అదృశ్యమవుతుంది. సమ్మక్కను వెతుక్కుంటూ వెళ్ళిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు. కానీ ఆ ప్రాంతంలో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల కుంకుమ భరణ లభిస్తుంది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క – సారలమ్మ జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. గిరిజనుల ఆచారం మేరకు ఈ సంప్రదాయ జాతరకు ప్రభుత్వం భారీగా ఏర్పాట్లుచేసింది. గద్దెలను కొత్తగా నిర్మించింది. ఈ పనులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభిస్తారు.

## తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

వరుస విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు బెంగాల్‌లో సుపరిపాలనకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఇటీవల చారిత్రక విజయం సాధించిందని, ముఖ్యంగా ముంబై పురపోరు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిందని గుర్తుచేశారు. 'ఈసారి బెంగాల్లో మార్పు అవసరముందని నేను చెబుతాను.. బీజేపీ సర్కార్ కావాలి' అని మీరు చెప్పండి.. అంటూ సభికులను మోదీ ఉత్సాహపరిచారు. కేంద్ర పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అడ్డుకున్న ఏకైక రాష్ట్రం బెంగాల్ అని, పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందనీయడం లేదని మోదీ చెప్పారు. ఇలాంటి క్రూర ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పే సమయం వచ్చిందన్నారు. మాల్దాలో ఫ్యాక్టరీలు లేకపోవడంతో మాల్దా, ముర్షిదాబాద్ ప్రజలు ఉద్యోగాల కోసం వలసలు వెళ్తున్నారని, మామిడి రైతులు ప్రభుత్వ విధానాలు, వరదల సమయంలో చూపిస్తున్న నిర్లక్ష్యంతో ఎంతో నష్టపోతున్నారని అన్నారు. గంగా, ఫులాహార్ నదీ తీర కోత కారణంగా వేలాది మంది ఇళ్లు కోల్పోయారని, రక్షణ గోడ కోరుతూ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలను టీఎంసీ సర్కార్ ఖాతారు చేయడం లేదని విమర్శించారు.

కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్దిదారులకు చేరలేదని కాగ్ నివేదకలు కూడా చెబుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ అనుచిత విధానాలకు స్వస్తి చెప్పి, వరదల నివారణకు సమగ్ర పరిష్కారం కల్పిస్తామని, మామిడి సాగు చేసే మాల్దా రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే భాజపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక బెంగాల్‌కు సమయం ఆసన్నమైందన్నారు. ఈ సందర్భంగా బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ చొరబాట్లేనని.. వీటి కారణంగానే మాల్దా, ముర్షిదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల జనాభా వర్గీకరణలోనూ మార్పు వచ్చిందని, వీటిని అరికట్టడానికి తృణమూల్ కాంగ్రెస్ ఎటువంటి చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి వరద సహాయ నిధులను 40 సార్లు అందించామని, అయినా అవి అసలైన లబ్దిదారులకు చేరలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేంద్రం నిధులను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లగొడుతోందని.. ఆ పార్టీ అవినీతి, హింస, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే పార్టీ అని అన్నారు. టీఎంసీ అధికారం కోల్పోయి.. భాజపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తూర్పు భారత్ దశాబ్దాలుగా వెనకబడి ఉందన్నారు.

## పునర్విభజన పేరుతో జిల్లాల రద్దు

**- ప్రభుత్వ ప్రయత్నాలను తిప్పి కొట్టాలి**

**- పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు**

**హైదరాబాద్,జనవరి17 వెలుతురు:**

ప్రజలకు పరిపాలన ఫలాలు అందకుండా జిల్లాల పునర్విభజన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లాల రద్దుపై చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ముఖ్య నేతలతో ఆయన మాట్లాడారు. పాలమూరు, నల్గొండ జిల్లాలకు సంబంధించిన పాల మూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న ఆలస్యం, కృష్ణా జలాల వాటా వంటి కీలక అంశాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. పాలమూరు జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడి ప్రజలకు ప్రభుత్వం యొక్క సేవలు, అభివృద్ధి అందాల్సిన అవసరాలను వివరించాలన్నారు. కేసీఆర్ పరిపాలన, వికేంద్రీకరణ అనే దృక్పథంతో పాలమూరును అనేక జిల్లాలుగా మార్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు.

పాలమూరు జిల్లా బిడ్డను అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఆ ఉమ్మడి జిల్లాపై కుట్రతో జిల్లాలను రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ రెండు అంశాలపై ఎక్కడికక్కడ ప్రజలను సమీకరించే విధంగా చైతన్యపరిచేలా వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోవైపు రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రతి మున్సిపాలిటీ వారీగా ప్రత్యేక కార్యాచరణతో, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమష్టిగా ముందుకు పోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న ఏకైక కార్పొరేషన్ అయిన మహబూబ్‌నగర్ పట్టణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని వెల్లడించారు. దీంతోపాటు 20 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హామీల అమలు వైఫల్యాన్ని, మోసాన్ని ఎండగట్టాలని సూచించారు.

ఒకప్పుడు తీవ్రంగా వెనుకబడిన నల్లగొండ జిల్లాను బీఆర్ఎస్ హయాంలో ఏ విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుతం ఇద్దరు మంత్రులు ఉన్న నల్లగొండ జిల్లాకు ప్రత్యేకంగా చేసిందేమీ లేదని విమర్శించారు. నల్లగొండ పట్టణాన్ని అభివృద్ధి చేసిన తీరును పట్టణ ప్రజలకు వివరించాలన్నారు. గతంలో టీయూఎఫ్ఐ డీసీ , పురపాలక శాఖ ద్వారా గతంలో అనేక వందల కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించాల న్నారు. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలో మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారని, అదే స్ఫూర్తిని మున్సిపల్ ఎన్నికల్లో కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి , పలువురు పాల్గొన్నారు.

వెలుతురు

# జాతీయ యువజన పార్లమెంట్ బహుమతుల ప్రదాన కార్యక్రమంలో పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులకు సత్కారం

**సిద్దిపేట, వెలుతురు జనవరి 17, 2026:**
జవహర్ నవోదయ విద్యాలయాలకు ఉద్దేశించిన '26వ జాతీయ యువజన పార్లమెంటు పోటీ 2024-2025' పురస్కారాల ప్రదానోత్సవాన్ని 2026 జనవరి 15న న్యూఢిల్లీలోని రఫీ మార్గ్‌లో కల ఇండియా కాన్‌స్టిట్యూషన్ క్లబ్- మావలంకర్ సభా భవనంలో నిర్వహించారు. పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి, చట్ట- న్యాయ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర) శ్రీ అర్జున్ రామ్ మేఘ్‌వాల్ పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. పోటీలో అసాధారణ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు, పాఠశాలలకు మంత్రి బహుమతులను అందజేశారు.




ఇదే కార్యక్రమంలో, 26వ జాతీయ యువజన పార్లమెంటు పోటీ 2024-2025లో ప్రథమ స్థానంలో నిలిచిన రాజస్థాన్ (జైపూర్ ప్రాంతం)లోని శ్రీగంగానగర్-IIకు చెందిన "సూరత్‌గఢ్ పీఎమ్ శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయ" విద్యార్థులు 'యువజన పార్లమెంటు కార్యకలాపాలను పునః ప్రదర్శించారు. జవహర్ నవోదయ విద్యాలయాలకు యువజన పార్లమెంటు పోటీల్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ గత 29 సంవత్సరాలుగా నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా, 26వ పోటీని 2024-25లో నిర్వహించారు. దేశంలోని నవోదయ విద్యాలయ సమితికి చెందిన 8 ప్రాంతాల పరిధిలోని 88 విద్యాలయాలు ఈ పోటీలో పాల్గొన్నాయి. విద్యార్థులకు క్రమశిక్షణ, భిన్నాభిప్రాయాలను గౌరవించడం, అభిప్రాయాలను నిష్పక్షపాత వైఖరితో వ్యక్తం చేయడం, ప్రజాస్వామిక ఆదర్శాల పరిరక్షణ వంటి విలువలను అలవరచాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలుచేస్తున్నారు. ఈ సందర్భంగా, మంత్రి చేతుల మీదుగా తెలంగాణలోని సిద్దిపేట జిల్లా వర్గల్‌కు చెందిన ఎనిమిది మంది జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు బహుమతులను అందుకున్నారు. పురస్కారాలు స్వీకరించిన విద్యార్థులలో కుమారి పి. వైష్ణవి (స్పీకర్), మాస్టర్ అభినవ్ (ప్రతిపక్ష నేత), కుమారి కె. వైశాలి (ఆర్థిక మంత్రి), మాస్టర్ బెన్‌హర్‌పాల్ (వ్యవసాయ శాఖ మంత్రి), మాస్టర్ రామ్ చరణ్ (పర్యావరణ శాఖ మంత్రి), కుమారి పి. శ్రీమణి (ప్రతిపక్ష సభ్యురాలు), మాస్టర్ ఆదినాథ్ (ప్రధానమంత్రి), కుమారి టి. నక్షత్ర (ప్రతిపక్ష సభ్యురాలు) ఉన్నారు. మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లాలో గల జవహర్ నవోదయ విద్యాలయలో 2025 ఫిబ్రవరిలో నిర్వహించిన 26వ జాతీయ యువజన పార్లమెంట్ పోటీలో తమ విద్యార్థులు కనబరిచిన అద్భుత ప్రదర్శనను దృష్టిలో పెట్టుకొని ఎంపిక చేశారని విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ దాసి రాజేందర్ తెలిపారు. ప్రథమ స్థానాన్ని దక్కించుకున్న రాజస్థాన్ (జైపూర్ ప్రాంతం) లోని శ్రీగంగానగర్-IIకు చెందిన "సూరత్‌గఢ్ పీఎమ్ శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయ"కు రనింగ్ షీల్డుతో పాటు ట్రోఫీని అందించారు. దీనికి అదనంగా, ఈ కింద పేర్కొన్న ప్రాంతాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జవహర్ నవోదయ విద్యాలయాలకు మెరిట్ ట్రోఫీలను కూడా మంత్రి ప్రదానం చేశారు: పీఎమ్ శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ, వల్‌సాడ్, గుజరాత్ - (పుణే ప్రాంతం); పీఎమ్ శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ, అంబేద్కర్ నగర్, ఉత్తరప్రదేశ్ - (లఖ్‌నవూ ప్రాంతం); పీఎమ్ శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ, సిమ్లా, హిమాచల్ ప్రదేశ్ - (చండీగఢ్ ప్రాంతం); పీఎమ్ శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ, బీర్‌భూమ్, పశ్చిమ బెంగాల్ - (పాట్నా ప్రాంతం); పీఎమ్ శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ, గోల్‌ఘాట్, అస్సామ్ - (షిల్లాంగ్ ప్రాంతం); పీఎమ్ శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ, మెదక్, తెలంగాణ - (హైదరాబాద్ ప్రాంతం); పీఎమ్ శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ, మహాసముంద్, ఛత్తీస్‌గఢ్- (భోపాల్ ప్రాంతం). 26వ జాతీయ స్థాయి యువజన పార్లమెంట్ పోటీలో ప్రశంసనీయమైన పనితీరును కనబరిచి బహుమతులు గెలిచిన విద్యార్థులకు, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అభినందనలు తెలిపారు. న్యూఢిల్లీలోని రఫీ మార్గ్‌లో గల ఇండియా కాన్‌స్టిట్యూషన్ క్లబ్- మావలంకర్ సభా భవనంలో నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో పాటు, వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్‌నీ, గైడ్లుగా వ్యవహరించిన ఉపాధ్యాయుల్ని కూడా ఆయన ప్రశంసించారు. పార్లమెంటరీ విలువలను పరిరక్షించినందుకూ, సంస్థకు కీర్తిప్రతిష్ఠలను తీసుకువచ్చినందుకూ విద్యార్థులతో పాటు బోధన సిబ్బందిని ఎంపీ మెచ్చుకున్నారు.

# సింగరాయ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలి

**- రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్**



**సిద్దిపేట వెలుతురు 17 జనవరి 2026:**
హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గం కోహెడ మండలంలో గల సింగరాయకొండపై గల సింగరాయ ప్రతాపరుద్ర లక్ష్మీనరసింహస్వామి జాతర ఈనెల 18వ తేదీన ఆదివారం నాడు వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ప్రకృతి ప్రసాదించిన అందమైన కొండల మధ్య కొలువై భక్తుల కొంగుబంగారంగా పిలవబడే లక్ష్మీ నరసింహ స్వామిని ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి మెదక్, హైదరాబాద్ జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, మహారాష్ట్ర నుండి లక్షలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు సౌకర్యం, భక్తులు స్వామివారిని ప్రశాంత వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని అన్నారు. తూర్పు నుండి పడమరకు ప్రవహించే నదులలో మాఘమాస స్నానాలు చేయడం వల్ల కలిగే ఆధ్యాత్మిక ప్రయోజనాలతో పాటు అడవులు, కొండల నుండి ప్రవహించే మోయతుమ్మెద వాగులో ఔషధ గుణాలు గల నీటిలో స్నానం చేయడం మరియు ఆ నీటితో పండగ సందర్భంగా వండే ప్రత్యేకమైన శాఖాహార వంటకం చిక్కుడుకాయ, టమాట, వంకాయ కూరను భుజించడం వలన ఆరోగ్యకరమైన అనేక ప్రయోజనాలు కలుగుతాయని ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు తెలిపారు.

## పట్టాలెక్కిన తొలి వందేభారత్ స్లీపర్



**కోల్‌కతా,జనవరి17 వెలుతురు :**
భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డా- నుంచి అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

## మున్సిపల్ ఎన్నికల్లో కీలక ముందడుగు

**హైదరాబాద్,జనవరి 17 వెలుతురు:**
తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. శనివారం సాయంత్రానికి మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కానుంది. రాత్రికి లేదాఆదివారం ఉదయానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది. ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎస్ఈసీ సిద్ధంగా ఉంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. 10 కార్పొరేషన్లలో ఎస్సీ-1, ఎస్టీ-1, బీసీ-3(ఒకటి మహిళ)లకు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఐదు స్థానాలకు గానూ ఏకంగా నాలుగు స్థానాలను మహిళలకు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్సీ-17, ఎస్టీ-5, బీసీ-38, జనరల్-61 కేటాయించడం జరిగింది.కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు... ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ - ఎస్టీ (జనరల్),రామగుండం కార్పొరేషన్- ఎస్సీ (జనరల్),మహబూబ్‌నగర్ కార్పొరేషన్- బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్- బీసీ (జనరల్), కరీంనగర్ కార్పొరేషన్ - బీసీ (జనరల్), ఖమ్మం కార్పొరేషన్- మహిళ (జనరల్), నిజామాబాద్ కార్పొరేషన్- మహిళ (జనరల్), వరంగల్ కార్పొరేషన్- జనరల్, జీహెచ్ఎంసీ - మహిళ (జనరల్) నల్లగొండ కార్పొరేషన్- మహిళ (జనరల్) కు కేటాయించారు.

## గణతంత్ర దినోత్సవ వేళ రాష్ట్రాలకు హై అలర్ట్

హై అలర్ట్ ప్రకటించాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరిగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే ఉగ్ర గ్రూపులు ఢిల్లీ, హరియాణా, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్ సహా పలు ప్రధాన నగరాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరో(ఏఃః) హెచ్చరించింది. ఆయా నగరాల్లోని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిపే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ నిఘా పెంచారు అధికారులు. ఇప్పటికే సుమారు 50,000 మందికి పైగా పోలీసులు, 65 కంపెనీల పారామిలిటరీ దళాలు ఢిల్లీలో మోహరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల భద్రతా బలగాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో పేర్కొంది.

# లక్కీ డ్రాల పేరుతో మోసాలు

- అలాంటి వారిని బొక్కలో తోస్తాం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- నగరపోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక



**హైదరాబాద్,జనవరి17 వెలుతురు:**
సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ప్లాట్, ఖరీదైన బహుమతులు' అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతమంది ఇన్‌ఫ్లుయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్(బ్యానింగ్) యాక్ట్1978 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే ఐటీ యాక్ట్, చీటింగ్ కేసులు, క్రిమినల్ చట్టం కింద సెక్షన్లు విధించే అవకాశం ఉందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజలు లక్కీ డ్రాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మకండని.. ముందుగా డబ్బులు అడిగే లక్కీ డ్రాలు మోసమేనని, కార్లు, బైకులు, ఎ÷-లాట్లు ఇస్తామంటూ చేసే ఆఫర్లను నిర్ధారించుకోకుండా నమ్మొద్దని సూచించారు. అనుమానాస్పద ఖాతాలు, పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. లక్కీ డ్రా స్కామ్‌లకు గురైన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్ విభాగంలో అధికారిక హెల్ప్‌లైన్స్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రా అంటూ కొత్త వేషాలతో వీళ్లు దర్శనమిస్తున్నారని తెలిపారు. ఈ తరహా మోసాలకు పాల్పడే సెలబ్రిటీలైనా, సోషల్‌మీడియా స్టార్లయినా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు.


## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ

**- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి**



**హైదరాబాద్,జనవరి17( వెలుతురు):**
తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. మున్సిపల్ షెడ్యూల్ విడుదలకు ముందే అధికారుల బదిలీ జరగడం విశేషం. ఈ క్రమంలో 20మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి నియమితులయ్యారు. లాజిస్టిక్స్ ఎడిగా గజారావు భూపాల్, ఇంటెలిజెన్స్ డిఐజిగా ఆర్.భాస్కరన్, ఫ్యూచర్ సిటీ అడిషనల్ సీపీగా చందన దీప్తి, సైబరాబాద్ డిసిపిగా టి.అన్నపూర్ణ, ట్రాఫిక్-3 డిసిపిగా రాహుల్ హెగ్డే బదిలీ అయ్యారు. అలాగే అఎఆ ఎస్పీగా ఆర్.వెంకటేశ్వర్లు, హైదరాబాద్ క్రైమ్ డిసిపిగా ఎస్.చైతన్యకుమార్, ట్రాఫిక్-1 డిసిపిగా అవినాష్ కుమార్, ట్రాఫిక్-2 డిసిపిగా కాజల్, సైబరాబాద్ కమిషనరేట్ డిసిపిగా శేషాద్రిని రెడ్డి, మల్కాజ్‌గిరి కమిషనరేట్ డిసిపిగా రాహుల్ రెడ్డి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డిసిపిగా శివం ఉపాధ్యాయ, మల్కాజ్‌గిరి ట్రాఫిక్-2 డిసిపిగా వి.శ్రీనివాసులు బదిలీ అయ్యారు.

## జెఇఇ పరీక్షల అడ్మిట్ కార్డుల విడుదల




**న్యూఢిల్లీ,జనవరి17 వెలుతురు:**
జేఈఈ మెయిన్ సెషన్-1 పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శనివారం విడుదల చేసింది. జనవరి 21, 22, 23, 24 తేదీల్లో జరగనున్న పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డుల్ని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. దేశవ్యాప్తంగా జనవరి 21, 22, 23, 24, 28 తేదీల్లో జేఈఈ మెయిన్ పేపర్-1 పరీక్ష, 29న పేపర్ -2 పరీక్ష జరగనున్నాయి. ప్రస్తుతానికి తొలి నాలుగు రోజుల అడ్మిట్ కార్డులను విడుదల చేయగా.. 28, 29 తేదీల్లో జరిగే పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులను తర్వాత విడుదల చేయనున్నారు. మొత్తం రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. తొలి షిఫ్టు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు; రెండో షిఫ్టు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు.

## ముంబయిలో కుట్ర పూరిత గెలుపు

**- యుద్ధం ఇప్పుడే మొదలయ్యింది**
**- కార్యకర్తల భేటీలో ఉద్ధవ్ ఠాక్రే**

**ముంబై,జనవరి17 వెలుతురు:**
యుద్ధం ముగియలేదని.. ఇప్పుడే మొదలయ్యిందని శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే పేర్కొన్నారు. బిజెపి వారి కుట్రలను త్వరలోనే బయటపెడతామన్నారు. మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో స్థానికంగా బలంగా ఉన్న పవార్, ఠాక్రే కుటుంబాలను వెనక్కి నెట్టి భాజపా నేతృత్వంలోని కూటమి ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే తమ కార్యకర్తలతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్నికల్లో అవకతవకలు జరిగినందువల్లే భాజపా గెలుపొందిందని ఆరోపించారు. కుట్రపూరితంగా, అక్రమంగా విజయం సాధించిందన్నారు. ముంబయిని పూర్తిగా తాకట్టు పెట్టాలని ఆ పార్టీ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఈ ఒక్క గెలుపుతో తమను నిర్వీర్యం చేశామని భాజపా నేతలు భావిస్తున్నారని, అది ఎప్పటికీ సాధ్యం కాదని ఉద్ధవ్ ఠాక్రే అన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ 64 స్థానాలను కైవసం చేసుకుందని తెలిపారు. ముంబయిలో శివసేన (జఃః) నుంచి మేయర్‌ను నియమించాలనేది తన కల అని.. అదే జరగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. 227 స్థానాలున్న బృహన్‌ముంబయి (బీఎంసీ)లో అధికారాన్ని కైవసం చేసుకోవడానికి అవసరమైన 114 సీట్ల కన్నా అధికంగానే భాజపా, శివసేన (శిందే)తో కూడిన కూటమి సీట్లు సాధించింది. భాజపా 89 స్థానాల్లో విజయం సాధించింది. శిందే నేతృత్వంలోని శివసేన 27 చోట్ల గెలుపొందింది. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన 64 స్థానాలను కైవసం చేసుకుంది. రెండు దశాబ్దాల పాటు విడివిడిగా ఉన్న ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే (మహారాష్ట్ర నవ నిర్మాణ సేన) ఈ ఎన్నికలకు ముందే జట్టుకట్టినా మహాయుతి విజయాన్ని అడ్డుకోలేకపోయారు.

# సంపాదకీయం.. అనేక దేశాల్లో అస్థిరతలకు కుట్రలు

ప్రపంచంపై పెత్తనం సాగించాలన్న ట్రంప్ రాజ్యకాంక్ష కారణంగా అనేక దేశాల్లో అస్థిరత నెలకొంటోంది. అయితే సుంకాలు లేదంటే బెదరింపులు..మరీ అయితే దాడులు అన్న మంత్రాన్ని ఎంచుకున్న ట్రంప్ రంపం కోతలు పెడుతున్నారు. అనేక దేశాలు ఇప్పుడు ట్రంప్ గుప్పిట్లో ఇరుక్కున్నాయి. పైకి తీయగా మాట్లాడుతూ..తన ధృతరాష్ట్ర కౌగిలిని బిగిస్తున్నారు. వెనిజులా తరవాత ఇరాన్‌లో అదే తరహా సన్నాహాలకు దిగినా ఎందుకనో వెనకడుగు వేశారు. అమెరికా సిఐఎ ఇప్పుడు ప్రపంచంలో చిచ్చు పెట్టే పనిలో ఉంది. శ్రీలంక,బంగ్లాదేశ్,నేపాల్, ఇరాన్, ఇరాక్, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక దేశాల్లో అంతర్గత కలహాలకు ఆజ్యం పోస్తోంది. భారత్‌ను దెబ్బతీసేందుకు నానారకాల గడ్డీ కరిచింది. సిఐఎ గుప్పిట తెలియ కుండానే పడ్డ ఎందరో తమ దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. అందులో భారత్‌లోని కొందరు నేతలు కూడా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఎందుకంటే కొంతకాలంగా భారత్‌లో అస్థిరతకు అనేక రకాల ప్రయత్నాలు సాగాయి. మణిపూర్ అల్లర్లు, రైతుల ఆందోళనలు, సర్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, బంగ్లాను ఎగదోయడం, పాక్‌కు పాలుపోసి పెంచడం వంటివన్నీ భారత్‌లో అస్థిరతకు కారణాలుగా చూడాలి. తాజాగా ఇరాన్‌లో సాగుతున్న ఆందోళనలను అమెరికా ఎగదోస్తోంది. అక్కడి ప్రజల్లో విషం నిండానికి ప్రయత్నం చేస్తోంది. అయితే ఇరాన్‌పై సైనిక చర్య తప్పదంటూ ఇటీవల వరుస హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి వెనక్కి తగ్గినట్టే కనిపిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేపట్టిన నిరసనకారుల అణచివేత విషయంలో టెహ్రాన్ మెత్తబడినట్లు కనిపిస్తోందని పేర్కొన్న ఆయన.. సమీప భవిష్యత్తులో ఆ దేశంపై దాడి చేయబోమన్న సంకేతాలిచ్చారు. దనీఇకి కూడా కారణం లేకపోలేదు.



ఇరాన్‌పై దాడులకు దిగితే ఆ దేశంలో అనిశ్చితి మరింత పెరిగే ముప్పుండటంతో పాటు అది దీర్ఘకాలిక యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వచ్చాయి. అలాగే ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలు ఉండటం క ఊడా అమెరికా గమనించి ఉంటుంది. పరిమిత స్థాయి సైనిక చర్యతో ఆగిపోకుండా దీర్ఘకాలం పాటు దాడులు కొనసాగించక తప్పని పరిస్థితులు నెలకొంటే కొత్త తలనొప్పులు రావచ్చని ట్రంప్‌కు సలహాలు అందాయని అంటున్నారు. అందుకే సైనిక చర్యపై ట్రంప్ నిర్ణయం మార్పునకు కారణమైనట్లు తెలుస్తోంది. నిరసనకారులపై ఉక్కుపాదం మోపితే ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ పదేపదే హెచ్చరించాక కొంత తగ్గారని గమనించాలి. 24 గంటల్లోనే టెహ్రాన్‌పై వాషింగ్టన్ సైనిక చర్యకు దిగడం ఖాయమనీ అంతా అనుకున్నారు. పశ్చిమాసియాలోని పలు వైమానిక స్థావరాల నుంచి అమెరికా హడావుడిగా తన బలగాలను కొంతమేర ఉపసంహరించుకోవడంతో సైనిక చర్య తప్పదన్న వార్తలకు బలాన్నిచ్చాయి. అయితే ట్రంప్ కొంత తెలివిని ప్రదర్శించారనే అనుకోవాలి. అందుకే ప్రస్తుతానికి సైనిక చర్య ప్రయత్నాలు నిలిచిపోయినట్టే కనిపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో చురుగ్గా పాల్గొన్న ఎర్ఫాన్ సొల్తానీ అనే 26 ఏళ్ల యువకుడికి ఈ నెల 14న మరణశిక్ష అమలు చేయాలని ఇరాన్ తొలుత భావించింది. కానీ చివరి నిమిషాల్లో ఆ శిక్ష అమలును నిలిపివేసింది. సైనిక చర్యపై ట్రంప్ వెనక్కి తగ్గడానికి ఇది బాగా ఉపయోగపడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో ట్రంప్ వెనక్కు తగ్గడానికి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు కూడా ఓ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇరాన్ అంత తేలికగా తలొగ్గబోదని ట్రంప్‌నకు నెతన్యాహు హితబోధ చ ఏసి ఉంటారని కూడా అంటున్నారు. గతంలో టెహ్రాన్‌పై సైనిక చర్యను కోరిన నెతన్యాహుయే ఇప్పుడు దాడులు వద్దని స్వయంగా చెప్పడం ట్రంప్‌ను పునరాలోచనలో పడేసి ఉంటుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. గల్ఫ్‌లో అమెరికా మిత్రదేశాలైన సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ వంటి దేశాలతో పాటు ఈజిప్టు కూడా సైనిక చర్య నివారణకు ట్రంప్‌తో ముమ్మరంగా దౌత్య ప్రయత్నాలు చేశాయి. ఇరాన్‌పై దాడులు ప్రాంతీయంగా యుద్ధమేఘాలకు కారణమవుతాయని, దానివల్ల అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుదుపులకు లోనవుతుందని సూచించాయి. అయితే ఇరాన్‌లో నిరసనకారులపై హత్యాకాండను ఆపడమే తన ప్రాథమిక లక్ష్యమని ఆయా దేశాల అధికారులతో ట్రంప్ తెలిపారు. టెహ్రాన్ ఆ దిశగా సంకేతాలిస్తే సైనిక చర్యకు దిగబోనని స్పష్టం చేశారు. ఆపై కొన్ని గంటలకే ఎర్ఫాన్ సొల్తానీ మరణశిక్షను టెహ్రాన్ నిలిపివేయడం, 'ఇది శుభవార్త.. ఇదే కొనసాగుతుందని ఆశిస్తున్నా' అంటూ అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యలు చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిరసనకారుల మరణశిక్షలను నిలిపివేసినందుకు ఇరాన్‌కు ట్రంప్ కృతజ్ఞతలు తెలపడం గమనార్హం. ఇదిలావుంటే ఇరాన్ అత్యంత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆర్థిక కష్టాలపై ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా విస్తరించి, సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖామెనీ అధికారానికి నిరంతర సవాలుగా మారింది. హింస పెరుగుతున్న వేళ, ఉరిశిక్షల బెదిరింపులు, దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ నిలిపివేత, అలాగే ముఖ్యంగా అమెరికా వంటి విదేశీ శక్తుల జోక్యం...ఇరాన్ అంతర్గత కలకలిని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల సంస్థలు పరిస్థితులు వేగంగా క్షీణిస్తున్నాయని హెచ్చరిస్తున్నాయి. సంపూర్ణ ఇంటర్నెట్ బ్లాక్‌ఔట్ కారణంగా హత్యలు, అరెస్టులపై ఖచ్చితమైన సమాచారం అందడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే ఇరాన్‌లోని 31 ప్రావిన్సులన్నింటిలోనూ నిరసనలు చెలరేగాయి. 180కు పైగా నగరాల్లో వందలాది ప్రదర్శనలు నమోదయ్యాయి. ఇటీవలి వారాల్లో కనీసం 850 మంది మరణించారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని హక్కుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. బ్లాక్‌ఔట్ వల్ల కుటుంబాలు పరస్పరం సంబంధాలు కోల్పోయాయి. ఇదంతా జరుగుతుండగానే భద్రతా బలగాలు తమ దమన చర్యలను మరింత కఠినతరం చేశాయి. తాజా నిరసనలకు కారణం ఆర్థిక పతనం ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. ఇరానియన్ రియాల్ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పడిపోయింది. ద్రవ్యోల్బణం సుమారు 40 శాతానికి చేరింది. ఆహారం, ఇంధన ధరలు ఆకాశాన్నంటాయి. పెట్రోల్ ధరల పెంపు, చాలా వస్తువులపై సబ్సిడీ మారకపు రేట్ల రద్దు ఇవన్నీ అనేక కుటుంబాలను అంచుల దాకా నెట్టాయి. అయితే నిరసనలు త్వరలోనే ఆర్థిక అంశాలను దాటి, రాజకీయ దమనంపై ఉన్న కోపాన్ని ప్రతిబింబించాయి. నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘర్షణాత్మక ధోరణి అవలంబించారు. నిరసనలు కొనసాగించాలని ఇరానీయులను ప్రోత్సహిస్తూ వచ్చారు. మొత్తంగా ట్రంప్ వెనక్కి తగ్గినా ఇరాన్ తాజా పరిస్తితులు దారికి వస్తాయా అన్నది అనుమానమే. ఛాందసవాద పాలన కారణంగా ప్రజలు నలగి పోతున్నారు. దీనినుంచి బయటపడే మార్గాలను ఇరాన్ ఆలోచించాల్సి ఉంది.

# బీసీలకు ప్రధాన శత్రువుల పార్టీలు... కాంగ్రెస్,బిజెపి, బిఆర్‌ఎస్....కాదా...!




మన్నారం నాగరాజు.

సామాజిక రాజకీయ విశ్లేషకులు.


**భారత రాజకీయాల్లో బీసీ అనే అక్షరజోడీకి అర్థం మారిపోయి చాలా కాలమైంది. ఒకప్పుడు అది వెనుకబడిన వర్గాల సామాజిక గుర్తింపు. ఇప్పుడు అది రాజకీయ గణితం. ఓట్ల లెక్క. అధికారపు మెట్లెక్కు. ఎన్నికల వేళ బీసీల పేరు వినిపించనిదే సభ లేదు. మేనిఫెస్టో లేదు. హామీ లేదు. కానీ అధికారంలోకి వచ్చాక అదే బీసీలు మళ్లీ కనిపించకుండా పోతారు. ఇది యాదృచ్ఛికం కాదు. ఇది వ్యవస్థాగత రాజకీయ మోసం.**

బీసీల జీవితాల్లో మార్పు ఎందుకు రావడం లేదు అని అడిగితే, సమాధానం పథకాల్లో లేదు. బడ్జెట్ సంఖ్యల్లో లేదు. సమాధానం రాజకీయ నిర్మాణంలో ఉంది. అధికార కేంద్రాల నుంచి బీసీలను శాశ్వతంగా దూరం పెట్టే ఆ నిర్మాణమే అసలు సమస్య. అదే కాంగ్రెస్, అదే బీజేపీ, అదే బీఆర్ఎస్. పేర్లు వేరు. జెండాలు వేరు. నినాదాలు వేరు. కానీ బీసీల విషయంలో తీరూ, తత్వమూ ఒక్కటే.

తెలంగాణ రాజకీయాలను తీసుకుంటే ఈ నిజం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ అనే మాటతో ఎన్నికల్లోకి వెళ్లింది. ఆ మాట బీసీ సమాజంలో ఒక ఆశను రేపింది. ఇది సాధ్యమా, సాధ్యం కాదా అనే చర్చకు ముందే, ఒక నమ్మకం పుట్టింది. ఈసారి అయినా ఏదో జరుగుతుందేమో అన్న భావన వచ్చింది. అదే కాంగ్రెస్‌కు విజయాన్ని తెచ్చిపెట్టింది.

కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నమ్మకం నెమ్మదిగా ఆవిరైపోతోంది. 42 శాతం రిజర్వేషన్‌పై ఇప్పటివరకు స్పష్టమైన దిశ లేదు. టైమ్‌లైన్ లేదు. చట్టపరమైన ప్రక్రియపై స్పష్టత లేదు. కేంద్రంతో పోరాటం చేస్తామన్న మాటలు తప్ప, ఆ పోరాటం ఎలా ఉంటుందో చెప్పే ధైర్యం లేదు. బీసీ సంఘాలతో నిరంతర సంప్రదింపులు లేవు. ఇది అశక్తత అని అనుకోవాలా. లేక ముందే సాధ్యం కాదని తెలిసి కూడా చెప్పిన రాజకీయ అబద్ధమా.

కాంగ్రెస్ చరిత్రను ఒకసారి వెనక్కి తిరిగి చూస్తే, బీసీలు ఎప్పుడూ ఆ పార్టీ విధాన నిర్ణయ కేంద్రంలో లేరు. వ్యక్తిగతంగా కొంతమంది బీసీ నేతలు ఎదిగారు. కానీ ఆ ఎదుగుదల వ్యక్తిగతం. సామూహికం కాదు. విధానాలు రూపొందించే టేబుల్ దగ్గర బీసీ సమాజం ఎప్పుడూ అతిథే. యజమాని కాదు. 42 శాతం రిజర్వేషన్ కూడా అలాగే మరోసారి బీసీలను నమ్మించి ఓట్లు తీసుకునే సాధనంగా మారిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.

బీజేపీ బీసీల విషయంలో మరింత చురుకైన రాజకీయాన్ని ఆడింది. మోడీ ఓబీసీ అన్న భావోద్వేగాన్ని దేశవ్యాప్తంగా విస్తృతంగా వాడుకుంది. సామాజిక న్యాయం, అంత్యోదయ వంటి పదాలతో ఒక నైతిక వలయాన్ని నిర్మించింది. కానీ వాస్తవ పాలనలో బీసీలకు ఏమిచ్చింది అన్న ప్రశ్నకు సమాధానం చాలా బలహీనంగా ఉంటుంది.

పది సంవత్సరాల కేంద్ర పాలన. కానీ ఇప్పటికీ సమగ్ర కులగణాంకాలు లేవు. కులగణాంకాలు చేస్తామన్న మాట ఎన్నికల ముందు వినిపిస్తుంది. ఎన్నికలు అయిపోయాక మాయమవుతుంది. ఎందుకంటే ఆ గణాంకాలు బయటపడితే, దేశంలో అసలు బలమైన సంఖ్య ఎవరిదో స్పష్టమవుతుంది. అది రాజకీయ సమీకరణాలను తలకిందులు చేస్తుంది. అందుకే బీజేపీ ఆ ఫైల్‌ను ఎప్పుడూ పూర్తిగా తెరవలేదు.

బీసీ రిజర్వేషన్ల పెంపుపై స్పష్టమైన చర్యలు లేవు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లపై చర్చే లేదు. మాటల్లో సామాజిక న్యాయం. చేతల్లో సామాజిక నియంత్రణ. బీసీలు ఓటర్లుగా అవసరం. కానీ హక్కులు అడిగితే ప్రమాదం. ఇదే బీజేపీ బీసీ రాజకీయాల అసలు స్వరూపం. ఇక బీఆర్ఎస్ విషయానికి వస్తే, అక్కడ మోసం మరింత సున్నితంగా జరిగింది. బీసీ బంధు అనే నినాదంతో పది సంవత్సరాలు పాలించింది. ప్రతి సంవత్సరం వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించింది. లెక్కలు చూస్తే, చెప్పిన డబ్బు మొత్తం ఖర్చు కాలేదు. ఖర్చు అయిన డబ్బు కూడా బీసీల జీవితాల్లో దీర్ఘకాలిక మార్పును తీసుకురాలేదు.

అంతకన్నా ప్రమాదకరమైన విషయం ఇంకొకటి. బీఆర్ఎస్ బీసీలకు ఇచ్చిన అభివృద్ధి మోడల్. గొర్రెలు, మేకలు, పెంచుకోండి. పందులు పెంచుకోండి. చేపలు పట్టుకోండి. కోళ్లు పెంచుకోండి, బర్రెలు పెంచుకోండి, సంప్రదాయ వృత్తుల్లోనే ఉండండి. గుట్టల పోంటి తిరగండి, చదువు అవసరం లేదు. పోటీ పరీక్షలు అవసరం లేదు. ఇది అభివృద్ధి కాదు. ఇది రాజకీయంగా బీసీలను ఒక నిర్దిష్ట సామాజిక స్థాయిలోనే నిలిపివేయాలనే ఆలోచన.

బీఆర్ఎస్ బీసీలను నాయకులుగా తయారు చేయలేదు. పాలసీ మేకర్లుగా నిలబెట్టలేదు. వారిని కేవలం పథకాల లబ్ధిదారులుగా మాత్రమే చూసింది. అది కూడా ఓట్ల కోసమే. ఇప్పుడు మళ్లీ మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయి. మళ్లీ సభలు. మళ్లీ నినాదాలు. మళ్లీ బీసీల పేరు. కానీ గత అనుభవం ఒకటే చెబుతోంది. మాటలు మారతాయి. ముఖాలు మారతాయి. కానీ బీసీల స్థానం మారదు.

ఈ మూడు పార్టీలను కలిపి చూస్తే ఒక స్పష్టమైన రాజకీయ సత్యం కనిపిస్తుంది. కాంగ్రెస్ హామీ ఇస్తుంది. అమలు చేయదు. బీజేపీ నినాదం ఇస్తుంది. నిజం దాచుతుంది. బీఆర్ఎస్ పథకాలు చూపిస్తుంది. రాజకీయంగా అణిచివేస్తుంది. తేడాలు ఉన్నా, బీసీల విషయంలో ఒకే లక్ష్యం. అధికార కేంద్రానికి దూరంగా ఉంచడం.

బీసీలు ఓట్లు వేయాలి. ప్రశ్నించకూడదు. నాయకత్వం కోరుకోకూడదు. ఇదే అంతర్గత అజెండా. ఈ అజెండాను అర్థం చేసుకోకుండా, మళ్లీ మళ్లీ హామీలకు మురిసిపోతే, చరిత్ర పునరావృతం అవుతుంది.

ఇప్పుడు ప్రశ్న బీసీల ముందు ఉంది. ఇంకెంతకాలం నమ్మకం. ఇంకెంతకాలం మౌనం. ఇంకెంతకాలం ఓటుబ్యాంక్ పాత్ర. బీసీ సమాజం ఇకనైనా కొన్ని స్పష్టమైన రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలి. హామీలను కాదు, అమలును చూడాలి. నినాదాలను కాదు, విధానాలను పరిశీలించాలి. బీసీ నాయకత్వం లేని పార్టీలను ప్రశ్నించాలి. విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం ప్రధాన అజెండాగా మారాలి. కేవలం పథకాలు కాదు. పాలసీ మేకింగ్‌లో భాగస్వామ్యం కావాలి. బీసీలు గొర్రెలు కారు. బీసీలు ఓటుబ్యాంక్ కాదు. బీసీలు ఈ దేశానికి వెన్నెముక. ఆ వెన్నెముక నిటారుగా నిలబడకపోతే, రాజకీయ వ్యవస్థ ఎప్పటికీ వంగే ఉంటుంది.

ఇప్పుడు ప్రశ్న బీసీల ముందుంది. ఇంకెంతకాలం నమ్మకం? ఇంకెంతకాలం మౌనం? ఇంకెంతకాలం ఓటుబ్యాంక్ పాత్ర? స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఈ దేశ రాజకీయాల్లో బీసీలు కీలక శక్తిగా ఉన్నప్పటికీ, నిర్ణయాధికారం మాత్రం చాలా అరుదుగా వారి చేతుల్లోకి వచ్చింది. ఎన్నికల వేళ నినాదాలు, హామీలు, సంక్షేమ పథకాలు వినిపిస్తాయి. కానీ అధికారంలోకి వచ్చాక విధానాల రూపకల్పనలో బీసీల పాత్ర ఎంత? పాలసీ మేకింగ్ టేబుల్ వద్ద బీసీ ప్రతినిధ్యం ఎంత? ఈ ప్రశ్నలకు సమాధానాలు బాధాకరంగా ఉంటాయి.

బీసీ సమాజం సంఖ్యాబలం కలిగిన వర్గం. వ్యవసాయం, కార్మిక రంగం, చిన్న వ్యాపారాలు, సేవా రంగాలు, దేశ ఆర్థిక వ్యవస్థను మోస్తున్న వెన్నెముక బీసీలే. అయినా రాజకీయంగా మాత్రం బీసీలు తరచూ పక్కకు నెట్టబడుతున్నారు. ఓటు వేసే వేళ "మీరు మా బలం" అంటారు. అధికారంలోకి వచ్చాక "సరైన సమయం కాదు", "సమతుల్యత అవసరం" అంటూ నిర్ణయాలను వాయిదా వేస్తారు. ఇది దశాబ్దాలుగా కొనసాగుతున్న రాజకీయ మోసం. ఇకనైనా బీసీ సమాజం కొన్ని స్పష్టమైన రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలి. హామీలను కాదు, అమలును చూడాలి. నినాదాలను కాదు, విధానాలను పరిశీలించాలి. బీసీ నాయకత్వం లేని పార్టీలను నేరుగా ప్రశ్నించాలి. మీ పార్టీలో బీసీ నేతలకు ఎంత ప్రాధాన్యం? టికెట్ల పంపిణీలో, మంత్రివర్గాల్లో, కీలక కమిటీల్లో బీసీల స్థానం ఏమిటి? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లేని పార్టీలకు గుడ్డిగా మద్దతివ్వడం ఆత్మహత్యతో సమానం.

విద్య బీసీలకు మౌలిక ఆయుధం. కానీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉందా? ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు బలోపేతం అవుతున్నాయా? ప్రైవేటీకరణ పేరుతో విద్య వ్యాపారంగా మారినప్పుడు దాని భారాన్ని ఎక్కువగా మోసేది బీసీలే. ఉద్యోగాల విషయంలో కూడా అదే పరిస్థితి. ఖాళీలు భర్తీ చేయకుండా, కాంట్రాక్ట్ విధానాలు పెంచుతూ, రిజర్వేషన్లను పరోక్షంగా బలహీనపరుస్తూ ప్రభుత్వాలు తప్పించుకుంటున్నాయి. ఈ అంశాలపై బీసీ సమాజం ఒకే గొంతుతో ప్రశ్నించాల్సిన అవసరం ఉంది.

రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదు. పంచాయతీల నుంచి పార్లమెంట్ వరకు బీసీల సంఖ్యకు తగ్గ ప్రాతినిధ్యం ఉందా? ఉన్నా అది నిర్ణయాధికారంతో కూడుకున్నదేనా? లేక కేవలం అలంకార పదవులేనా? బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్నారని చెప్పుకోవడం సరిపోదు. వారు స్వతంత్రంగా మాట్లాడగలుగుతున్నారా? బీసీ సమస్యలను అజెండాగా ముందుకు తీసుకెళ్తున్నారా? లేక పార్టీ ఆదేశాలకు పరిమితమవుతున్నారా? ఈ ఆత్మపరిశీలన బీసీ సమాజంలో మొదలవ్వాలి.

కేవలం పథకాలు సరిపోవు. పథకాలు తాత్కాలిక ఉపశమనం మాత్రమే. నిజమైన మార్పు పాలసీ మేకింగ్‌లో భాగస్వామ్యం వల్లే వస్తుంది. బడ్జెట్ కేటాయింపులు, విద్యా విధానాలు, ఉపాధి వ్యూహాలు, పరిశ్రమల స్థాపన,ఇవన్నీ బీసీ జీవితాలపై నేరుగా ప్రభావం చూపుతాయి. ఈ నిర్ణయాల సమయంలో బీసీ స్వరం వినిపించకపోతే, ఎంత సంక్షేమం ప్రకటించినా అసమానతలు అలాగే ఉంటాయి.అందుకే బీసీ సమాజం రాజకీయంగా చైతన్యవంతం కావాలి. సోషల్ మీడియా పోస్టులు, సభల హాజరు మాత్రమే కాదు, స్పష్టమైన డిమాండ్లతో, నిర్దిష్ట అజెండాతో పార్టీలను ఎదుర్కోవాలి. ఇకపై బీసీ సమాజం ఎవరి మాటలు నమ్మాల్సిన అవసరం లేదు. ఎవరి హామీలకు మురిసిపోవాల్సిన అవసరం లేదు. ఎవరు అధికారంలోకి వచ్చాక ఏం చేశారు అన్నదే కొలమానం కావాలి. గతంలో బీసీల కోసం తీసుకున్న నిర్ణయాలు ఏమిటి? అమలు చేసిన చట్టాలు ఏమిటి? ఖర్చు చేసిన నిధులు ఎంత? ఫలితాలు ఏంటి? ఈ డేటా ఆధారంగానే మద్దతు ఇవ్వాలి. భావోద్వేగాలు కాదు, వాస్తవాలు రాజకీయ నిర్ణయాలకు పునాది కావాలి.

బీసీల అభివృద్ధిపై నిజమైన చిత్తశుద్ధి ఉన్నవారికే మద్దతు ఇవ్వాలి. లేదంటే మళ్లీ మోసం. మళ్లీ మౌనం. మళ్లీ చరిత్ర తిరగబడుతుంది.

ఈ దేశ ప్రజాస్వామ్యం బలపడాలంటే బీసీ సమాజం రాజకీయంగా నిటారుగా నిలబడాలి. ఓటు వేయడం హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా. ఆ బాధ్యతను అవగాహనతో నిర్వర్తించినప్పుడు మాత్రమే మార్పు సాధ్యం. హామీల రాజకీయానికి ముగింపు పలికి, అమలుపై ఆధారిత రాజకీయాన్ని బీసీలు డిమాండ్ చేయాలి. అప్పుడు మాత్రమే వెన్నెముక నిటారుగా నిలుస్తుంది. అప్పుడు మాత్రమే రాజకీయ వ్యవస్థ సరిదిద్దబడుతుంది. ఇది ఆశ కాదు ,అవసరం. ఇది నినాదం కాదు,రాజకీయ సత్యం.

# మంత్రి వివేక్ ఒంటెద్దు పోకడలు

## - పార్టీకి రాజీనామా చేసిన కాంగ్రెస్ నేత

**మంచిర్యాల,జనవరి17 వెలుతురు:** మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీలో ఒంటెద్దు పోకడలు, ఏకపక్ష నిర్ణయాలు, నియంత పరిపాలన తీవ్రంగా కలిచి వేసిందని పేర్కొంటూ కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. త్వరలో తాను అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు రాజిరెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా రాజీనామాకు గల కారణాలను లేఖ ద్వారా వివరించారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, చెన్నూర్ మేనిఫెస్టోకు ఆకర్షితుడినై గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ , స్థానిక శాసన సభ్యుడు గడ్డం వివేక్ విజయానికి విశేష కృషి చేశానని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీలో ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని ఆరోపించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. మంత్రి వివేక్ చెన్నూరు నియోజక వర్గానికి ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టోలో ఒక్క హామీని నెరవేర్చ లేదని దుయ్యబట్టారు. దీనికి తోటు నియోజకవర్గంలో 45 వేల మంది యువకులకు ఉద్యోగాలు, మైనింగ్ ఇన్సిట్యూట్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, అగ్రిరీసెర్చ్ సెంటర్, అగ్రికల్చర్ మినీ యూనివర్సిటీ, కరకట్టల నిర్మాణం హామీ ముందడుగు పడలేదని వెల్లడించారు.ఎమ్మెల్యే వివేక్‌పై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత, వివేక్ విడుదల చేసి మోసపూరిత మేనిఫెస్టోతో ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోవడంతోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు.

# ఇక సంగారెడ్డి న ఉంచి పోటీ చేసేది లేదు

## - కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**సంగారెడ్డి,జనవరి17( వెలుతురు):** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. తాను జీవితంలో సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ' ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీని.. నేను సంగారెడ్డికి పిలిచి అవమానించానేమో అని ఫీల్ అయ్యాను. నాకోసం ఆయన సంగారెడ్డికి వచ్చారు. నన్ను గెలిపించాలని గట్టిగా ప్రచారం చేశారు. అంతగా ఆయన ప్రచారం చేసినప్పటికీ ఇక్కడి ప్రజలు నన్ను ఓడించారు. నేను చాలా ఆవేదన చెందాను. అందుకే సంగారెడ్డిలో నేను ఎమ్మెల్యేగా జీవితంలో పోటీ చేయను' అని అన్నారు. రాహుల్ గాంధీ నా భుజంపై చేయివేసి జగ్గారెడ్డిని గెలిపించాలని అడిగితే.. నన్ను ఇక్కడి వారు ఓడించారు. నా జీవితంలో ఈ ఓటమి మరిచిపోలేనిది. నా ఓటమికి కారణం పేద ప్రజలు కాదు. సంగారెడ్డిలోని మేధావులు, కొందరు పెద్దలు మాత్రమే. రేపటి రోజు సంగారెడ్డిలో నా భార్య నిర్మలా పోటీచేసినా నేను ప్రచారానికి రాను. భవిష్యత్తులో రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లి ప్రచారం చేస్తాను. కానీ.. సంగారెడ్డిలో మాత్రం చేయను' అంటూ జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు.

## నేడు నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు

**- నగరంలో ఆయన వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి**

**- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్.. ఆ పార్టీ నేతలకు పిలుపు**



**వెలుతురు, అంబర్ పేట జనవరి 17 :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, సమైక్య రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆ మహానియుడిని స్మరిస్తూ తెలుగు రాష్ట్రాల్లో తో పాటు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ వివిధ సంస్థలకి, సామాజిక సంఘాలకు విజ్ఞప్తి చేశారు. శనివారం నల్లకుంటలో ఆయన మాట్లాడుతూ.. ఆనాడు మహానాయకుడు హిందూపూర్ ఎమ్మెల్యేగా తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలకు అంకురాత్మ నాంది పలికిన సంగతి ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆయన వర్ధంతి వేడుకలను నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎన్టీ రామారావుని స్మరించుకోవాలని ఈ సందర్భంగా దశరథ్ ఎన్టీ రామారావు అభిమాన సంఘాలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు దశరథ్ విజ్ఞప్తి చేశారు.

## రజక యువకుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- బీసీ రక్షణ చట్టం తోనే బీసీలకు న్యాయం జరుగుతుంది**

**- బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**





**హైదరాబాద్ వెలుతురు జనవరి 17:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా లోని పెదచెర్లోపల్లి మండలానికి చెందిన సిహెచ్. మహర్షి అని రజక కులానికి చెందిన యువకుని ఆటో అగ్రకులానికి చెందిన ద్విచక్ర వాహనానికి తగిలిందనే నెపంతో అగ్రకులానికి చెందినటువంటి కొంత మంది కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు మహర్షిని స్తంభానికి కట్టేసి అత్యంత విచక్షణారాహితంగా కొట్టడం దారుణమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలపై దాడులు ఆగాలంటే కచ్చితంగా బీసీ రక్షణ చట్టం ఉండాల్సిందేనని ఆ రక్షణ చట్టంతో నైనా దాడులు కొంచెం మేరకు జరగకుండా ఉంటాయని పేర్కొన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

## ధూప దీప నైవేద్య పథకంపై దుష్ప్రచారం మానుకోవాలి

**వనపర్తి వెలుతురు ప్రతినిధి జనవరి 17:**



ధూప దీప నైవేద్య పథకంతో పాటు అర్చకులపై పలువురు చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని వనపర్తి జిల్లా అధ్యక్షులు పీ.వీ లక్ష్మీకాంతచార్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరుట్ల మాధవమూర్తి శనివారం ఒక ప్రకటనలో అన్నారు. కొందరు అర్చకులు పెద్దమనుషులుగా ప్రచారం చేసుకుంటూ వారి ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తూ దేవాదాయ కార్యాలయంపై పెత్తనం చేస్తున్నారని అన్నారు. నిరంతరం వారి పబ్బం గడుపుకోవడం కొరకు ధూప దీప నైవేద్య పథకంపై దుష్ప్రచారం చేయడం జరుగుతున్నదని ప్రభుత్వం వారి ఆరోపణలు నిగ్గుతెల్చాలని సోషల్ అడిట్ కు ఆదేశించడాన్ని ధూప దీప నైవేద్య సంఘం స్వాగతిస్తున్నదని అన్నారు. అర్చక సంఘంపై అధ్యక్ష కార్యవర్గంపై అసత్య ఆరోపణలు చేసే వారిపై సంఘం అంతే దురుసుగా ప్రవర్తిస్తుందని హెచ్చరించారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ ప్రజలు పాలకులు బాగుండాలని ప్రభుత్వం ద్వారా అర్చక సంక్షేమం జరిగి అర్చక కుటుంబాలు బాగుండాలనే ఉద్దేశంతో కీ.శే గంగు భానుమూర్తి ఆలోచనతో సంఘం ఆవిర్భవించిందన తెలంగాణ ప్రజల క్షేమం కొరకు ధూప దీప నైవేద్య అర్చకుల సహకారంతో ప్రతి సంవత్సరం సంఘం ద్వారా యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహిస్తామని లోకాః సమస్తా సుఖినో భవంతు అన్న వేదసూక్తిని ఆధారంగా చేసుకొని సంఘం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన స్నేహహస్తం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

**నూతనకల్ జనవరి 17 వెలుతురు:**



నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ యువకుడు గుణగంటి పరమేష్‌కు ఎదురైన దుర్ఘటన అతని జీవితాన్నే మలుపు తిప్పింది. ఇటీవల ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి కిందపడిన పరమేష్‌కు కాలు తీవ్రంగా గాయపడి పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, పరీక్షలు నిర్వహించిన వైద్యులు కాలు తొలగించకపోతే శరీరమంతా ఇన్ఫెక్షన్ వ్యాపించి ప్రాణాపాయం సంభవిస్తుందని స్పష్టంగా తెలిపారు. వైద్యుల సూచన మేరకు కఠిన నిర్ణయం తీసుకుని ఆ యువకుడి కాలు తొలగించారు. ఈ విషాద వార్త తెలుసుకున్న చిల్పకుంట్ల గ్రామానికి చెందిన 'బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శనివారం రూ.10,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా పరమేష్‌కు తాము అండగా ఉంటామని, భవిష్యత్తులో కృత్రిమ కాలు ఏర్పాటుకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సహాయ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు బిక్కి పరమేష్, బిక్కి రమేష్, నామాల చైతన్య, నామాల శ్రీధర్, నామాల శ్రీకాంత్, బిక్కి వెంకన్న, తొట్ల సుధాకర్, తొట్ల దయాకర్, బిక్కి ప్రవీణ్, బిక్కి మల్లేష్, పులుసు సుధాకర్, పులుసు మహేష్, కారపోతుల వెంకట్ నారాయణ, గుండగాని రమేష్, తొట్ల అనిల్, చీమల అంజయ్య, జలగం గోపాల్‌తో పాటు బాధితుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పగడాల ఎట్టయ్య యాదవ్ అనారోగ్యంతో మృతి

**- పగడాల ఎట్టయ్య యాదవ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు**

**- ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పిసిసి సభ్యుడు మర్రి నిరంజన్ రెడ్డి**



**మంచాల వెలుతురు జనవరి17:**
మంచాల మండలం చెన్నారెడ్డి గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పగడాల శ్రీశైలం యాదవ్ తండ్రి పగడాల ఎట్టయ్య యాదవ్ అనారోగ్యం తోమృతి చెందాడు మరణ వార్త తెలుసుకున్న ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ టిపిసిసిసభ్యులుమర్రి నిరంజన్ రెడ్డి చెన్నారెడ్డి గూడ గ్రామానికి చేరుకొని పగడాల శ్రీశైలం నివాసానికి వెళ్లి పగడాల ఎట్టయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చిన మర్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పగడాల ఎట్టయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు ఎట్టయ్య యాదవ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్ మంచాల సహకార సంఘం డైరెక్టర్ జెనిగె వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ముచ్చర్ల వెంకటేష్ యాదవ్ వైయ స్సార్ మాధగోని జంగయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కార్యదర్శి గ్యార రాజు వార్డు సభ్యులు కాట్రోత్ మధు నాయక్ కాట్రోత్ హర్యనాయక్ మంచార్ల క్రాంతి కుమార్ రత్నావత్ హర్య నాయ కులు పగడాల రాములు వంగల బుగ్గరాములు పగడాల లక్ష్మణ్ ఎం ఎస్ ఆర్ యువసేన నా యకుడు వంశీ నాయక్ ఓరిగంటి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలి క్రీడల్లో బాగా రాణించాలి

**- వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన గ్రామసర్పంచ్ అమ్మనబోలు సంజీవరెడ్డి, ఉపసర్పంచ్ బద్దుల కుమార్ యాదవ్**

**- లింగంపల్లి గ్రామ సర్పంచ్ అమ్మనబోలు సంజీవరెడ్డి**



**మంచాల వెలుతురు జనవరి 17:**
మంచాల మండలం లింగంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా నవజ్యోతి యూత్ అ సోసియేషన్ అమ్మనబోలు భరత్ రెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ క్రీడోత్సా లు నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన గ్రామ సర్పంచ్ అమ్మనబోలు సంజీవరెడ్డి ఉపసర్పంచ్ బత్తుల కుమార్ యాదవ్ వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన టీంసభ్యులకు బహు మతులు అందజేశారు ఈసందర్భంగా క్రీడాకారులు లింగంపల్లి గ్రామస ర్పంచ్ అమ్మన బోలు సంజీవరెడ్డి ఉపసర్పంచ్ బద్దుల కుమార్ యాదవ్ ను శాలువతో ఘనంగా సన్మానించా రుఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంజీవరెడ్డి మాట్లాడుతూ యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి మద్యపానానికి బానిస కావొద్దు చెడు మార్గం వదిలిపెట్టి మంచి మార్గంలో నడవాలి క్రీడల్లో బాగా రాణించి మంచి పేరు తెచ్చుకోవాలి అని అన్నారు యువకులు క్రీడలు ఆ డడం వల్ల ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారు అన్నారు ప్రతి యువకుడు క్రీడలు ఆడటం అలవా టు చేసుకోవాలి అని అన్నారు క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని అన్నారు ఈ కార్యక్రమంలో లింగంపల్లి మాజీ సర్పంచ్ పెరిక మూర్తి బూరుగు బా లరాజు వైయస్సార్ బూర జంగయ్యగౌడ్ క్రీడాకారులుఅమ్మన బోలు కృష్ణరెడ్డి బూరుగు ఐలేష్ కొట్టం శివ బూర అశోక్ గౌడ్ పగడాల బాలరాజు అవుతపురం శివ బైండ్ల నవీన్ కుమార్ గ్రామ వార్డు సభ్యులు గ్రామపెద్దలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, వెలుతురు ప్రతినిధి జనవరి 17:**
ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, సీప్–2024 సర్వే ఆధారంగా మున్సిపల్ ఎన్నికలకు వార్డుల వారీగా రిజర్వేషన్లను అత్యంత పారదర్శకంగా ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేశారు. లాటరీ పద్ధతిలో మహిళా రిజర్వేషన్ల ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, సీప్–2024 సర్వే జనాభా ప్రతినిథ్య ప్రాతిపదికన మున్సిపల్ ఎన్నికలకు వార్డుల వారీ రిజర్వేషన్లను అత్యంత పారదర్శకంగా ఖరారు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు జనరల్ కేటగిరీలలో మహిళలకు కేటాయించాల్సిన వార్డులను లక్కీ డ్రా (Lot System) ద్వారా ఎంపిక చేశామన్నారు. రిజర్వేషన్ల ఖరారు అనంతరం గెజిట్ విడుదల చేసి, తదుపరి జాబితా ప్రతులను కలెక్టరేట్ మరియు సంబంధిత మున్సిపల్ కార్యాలయాల్లో నోటీసు బోర్డులపై ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు, ప్రతినిధులు మరియు ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.





## నాయక్ నగర్ బంజారా కాలనీలో మాన్‌హోళ్ల శుభ్రత

### విఠల్ నాయక్ చొరవతో మురుగు సమస్యకు పరిష్కారం





**కాప్రా, జనవరి 17 వెలుతురు:**
కాప్రా నాయక్ నగర్ బంజారా (ఎస్టీ) కాలనీలో భూగర్భ డ్రైనేజీ మాన్‌హోళ్లలో మురుగు నీరు నిండిపోవడంతో రోడ్లపై పొంగిపొర్లుతున్న సమస్యను మేడ్చల్––మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు విఠల్ నాయక్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన విఠల్ నాయక్ సంబంధిత అధికారులకు సమాచారం అందించి, మురుగు శుభ్రపరుచు వాహనాన్ని తెప్పించి సిబ్బందితో కలిసి మాన్‌హోళ్లను శుభ్రం చేయించారు. మురుగు నీరు ఇళ్లలోకి చేరి, రోడ్లపై నిలిచిపోవడంతో దుర్వాసన వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు విన్నవించగా, నాయక్ తక్షణ చర్యలు తీసుకోవడంతో సమస్యకు పరిష్కారం లభించింది. విఠల్ నాయక్ చొరవతో కాలనీలో పారిశుధ్య సమస్య తొలగినందుకు నాయక్ నగర్ బంజారా (ఎస్టీ) కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ విఠల్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 17**
కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు గత రెండు సంవత్సరాలుగా పిఎఫ్, డబ్బులు తక్షణమే కార్మికుల ఖాతలో జమ చేయాలని, ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ, ఐడి కార్డు నెంబర్లు ఇవ్వాలని, కామారెడ్డి పట్టణంలో ఈఎస్ఐ హాస్పిటల్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అనారోగ్యంతో మరణించిన, ప్రమాదాల్లో మరణించిన 60 సంవత్సరాలు నిండిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ ఈఎస్ఐ సోమవారం వరకు కార్మికుల ఖాతాలో డబ్బులు చెల్లించాలని లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మెరుపు సమ్మెకు పిలుపునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజన్న, జిల్లా అధ్యక్షులు మహబూబ్, వాటర్ సప్లై అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు ప్రభు, దీవెన, జ్యోతి, శివరాజవ్వ, భూలక్ష్మి, దీపక్ ,సంతోష్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు

**- బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎల్లప్పుడు అండగా ఉంటా ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై నాయకులు కార్యకర్తలు పోరాటం చేయాలి**

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 17:**
ఇబ్రహీంపట్నం బి అర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఆరుట్ల గ్రామనికి చెందినకాంగ్రెస్ పార్టీ పలువురు నా యకులు ఆరుట్ల గ్రామ సర్పంచ్ మణిపాటి శోభ కుమార్ఆధ్వర్యం లో బి అర్ ఎస్ పార్టీ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ బిఅర్ ఎస్ పార్టీ మండలపార్టీ అధ్యక్షులు చీరాల రమేష్ మంచాల సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ మొద్దుసికిందర్ రెడ్డి సమక్షం లో బిఅర్ ఎస్ చేరారుకాంగ్రెస్ పార్టీలో నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడు తూ కాంగ్రె స్ పార్టీలో కొంత నాయకుల తీరు నచ్చక విధివిధానాలునచ్చక బిఆర్ ఎస్ పార్టీలో చేరాం అని అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మా ట్లాతూరానున్న కాలంలో బిఅర్ పార్టీ అధికారంలోకి రావడంకాయం అని అన్నారు పార్టీ కార్య కర్తలకు బి అర్ ఎస్ పార్టీ సమూ చితస్థానం ఉంటుందని అందరు పార్టీ కోసం పనిచెయ్యాలని అన్నారుకాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చేయక పోవడంపై పోరాడుతు బి అర్ ఎస్ పార్టీ చేసిన అభి వృద్ధి పతకాలు జనం లోకి తీసుకు పోవాలని అన్నారుబి అర్ ఎస్ పార్టీ నాయ కు లకుకార్యకర్తలకు ఎల్లప్పుడూఅండగా ఉంటాను అని అన్నారు.

నాయకులు కార్యకర్తలు ప్రజల తో మమేకమై ప్రజాసమస్యలపై ప్ర భుత్వం పోరాటం చేయాలి ప్రజల సమస్యలపరి ష్కారం కోసం కృషి చేసి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండాలి అన్నారు బి అర్ ఎస్ పార్టీ లో చేరినవారు గుడిమల్లి శ్రీనివాస్ ముదిరాజ్ మానీపాటీ గణేష్ తవిటి మల్లేష్ ముదిరాజు ఆడపు రాజు దాసరమోనిసాయి ముదిరాజ్ దాసర మోనిరాజు ముదిరాజ్ కాసుల శేఖర్ దాసరమోని నవీన్ ముదిరా జ్ మంకు అంజయ్య దసరమోని శేఖర్ ముదిరాజ్ ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంకు ఇందిర యువజన సంఘాల సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నూతన గంటి శే ఖర్ గ్రామశాఖ అధ్యక్షులు పున్నం రాము చిందం రఘుపతి మొర్రి ఐలయ్య చిందశీ వెంకటేష్ లాలగారి జంగయ్య మంకు వినోద్ కటి కృష్ణ బర్మలవెంకటేష్ నీళ్ల శివ గడ్డం అశో క్ గౌడ్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలి

**- : డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్**




**మునుగోడు, జనవరి 17(వెలుతురు న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల్లో భాగమైన యూత్ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలని, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ అమలు చేయాలని, నిరుద్యోగ భృతి 4000 తక్షణమే అందించాలని, నిరుద్యోగులకు వడ్డీ లేని రుణాలను ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అయితగోని విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, భగత్ సింగ్, సామ్రాట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాల బహుమతుల ప్రధానోత్సవ సభ డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి కట్ట ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక హామీల నెరవేర్చడంలో విఫలం అయిందని, ముఖ్యంగా యువతకు నిరుద్యోగ భృతి లాంటి అనేకమైనటువంటి హామీలు ఇచ్చి మాట తప్పిందని విమర్శించారు. గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల పేరుతోటి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి క్రీడా మైదానాలను చేసిందని,ఈ ప్రభుత్వం క్రీడా మైదానాలను పట్టించుకోకుండా గ్రామస్థాయి క్రీడాకారులకు ఇలాంటి క్రీడా వస్తువులు అందులో బాటలో లేకుండా గ్రామీణ క్రీడాకారులకు క్రీడలను దూరం చేసేటటువంటి నిర్లక్ష్యమైన ధోరణి ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులను కేటాయించి గ్రామాల్లోని యువతను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి క్రీడల వైపుకు యువతను వెళ్లే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో యువత డ్రగ్స్, గంజాయి, మద్యం అనేక ఆసాంఘిక కార్యక్రమాల వైపు వెళుతున్నారని అలా వెళ్లకుండా ఉండాలంటే ప్రభుత్వం యువతను క్రీడల వైపు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని కోరారు. మతోన్మాద శక్తులు రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ, రాజ్యాంగం మీద విషం చిమ్ముతున్నారని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు, లేబర్ కోట్లకు వ్యతిరేకంగా యువకులు పెద్ద ఎత్తున పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే బస్సు సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో కొన్ని ప్రధానమైన సమస్యల పైన డివైఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని. డివైఎఫ్ఐ చేసే పోరాటాలకు ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతు తెలపాలని కోరారు. యువజన సమస్యల మీదనే కాకుండా ప్రజా సమస్యల మీద కూడా డివైఎఫ్ఐ పనిచేస్తుందని తెలిపారు. అనంతరం క్రీస్తు శేషులు మేక కృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుటుంబసభ్యుల సహకారంతో సర్పంచ్ సింగపంగా లక్ష్మమ్మ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కమిటీ కళాకారులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని గుర్తుచేసే వీర తెలంగాణ వీధి నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, పగిళ్ల మధు, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, వనం సంపత్, కుక్కల బాలస్వామి, సింగపంగా నరేష్, కుక్కల మహేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి, కుమ్మరి శంకర్, పిఎన్ఎమ్ డివిజన్ కార్యదర్శి చికూరి బిక్షం, బొందు ముత్యాలు, చేకూరి ప్రేమ్ సాగర్, బొందు శివ, జిల్లపల్లి శివ, గోస్కొండ శ్రీకాంత్, భయ్యా సురేష్, చేకూరి అరుణ్ సాగర్, కుక్కల కార్తీక్, నారగోని పవన్, వరికుప్పల వినయ్, పగిళ్ల సాయి తేజ, సింగపంగా మధుకర్, సింగపంగా దినేష్, ప్రదీప్, శ్రీకాంత్, శిరస్సు నవీన్, బొందు అనిల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి నుండే హెల్త్ ఫిట్నెస్ ఉండాలి

- చిన్నప్పటినుండి చదువుకు ఎంత ప్రాముఖ్యత ఇస్తామో క్రీడలకు కూడా అంతే ప్రాముఖ్యత ఇవ్వాలి
- వేల కోట్ల రూపాయల ఆస్తులున్న ఆరోగ్యం లేకపోతే ఏమీ చేయలేం
- ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఆడటం ఎంత ముఖ్యమో నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవడం, మద్యపానానికి డ్రగ్స్ కి దూరంగా ఉండడం కూడా అంతే ముఖ్యం
- క్రీడలు ఆడాలంటూ యువతకు పిలుపు
- మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణ కోసం నేను తీసుకున్న మద్యం షాపుల సమయపాలన నిర్ణయాన్ని సహకరించాలని యువతకు చేతులు జోడించి చెప్తున్నా
- మద్యానికి డ్రగ్స్ కి బానిసైన యువత తల్లిదండ్రుల ఆవేదన అంతా ఇంతా కాదు
- మద్యపానానికి డ్రగ్స్ కి బానిస కాకుండా సమాజాన్ని చైతన్యం చేయడంలో యువత కీలకపాత్ర పోషించాలి
- క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి




**నారాయణపురం వెలుతురు జనవరి 17:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సంస్థాన్ నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ 5 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మొదటి బహుమతి గెలిచిన చిమిర్యాల టీం ఫైటర్స్ కి, రన్నరప్ గా నిలిచిన నారాయణపూర్ మండల కేంద్రంకి చెందిన బిజెఆర్ యూత్ టీం లతో పాటు ఈ టోర్నమెంట్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందచేసారు... చిన్ననాటి నుండే చదువుతోపాటు క్రీడలు ఆడడం కూడా అలవాటు చేసుకోవాలని.. ప్రస్తుత సమాజంలో నాణ్యమైన ఆహారం దొరకడం లేదని ఆ ఆహారం తినడం వల్ల అనారోగ్య ల బారిన పడుతూ తొందరగానే మృతి చెందుతున్నారని, అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతిరోజు వ్యాయామం క్రీడలు ఆడితే శారీరక ఆరోగ్యం మెరుగవుతుందని తద్వారా చాలా కాలం జీవించొచ్చు అని అన్నారు... వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నా కూడా ఆరోగ్యంగా లేకపోతే దేనికి పనికిరామని, ఆరోగ్యంగా ఉండాలంటే ఒకవైపు వ్యాయామం క్రీడలాడుతూ నాణ్యమైన ఆహారం తీసుకుంటూ, మరోవైపు మద్యానికి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని కోరారు... మద్యానికి డ్రగ్స్ కు అలవాటైన యువత తల్లిదండ్రుల ఆవేదన అంతా ఇంత కాదని మద్యపానానికి డ్రగ్స్ కు బానిసలు కాకుండా సమాజాన్ని చైతన్య చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు...

### క్రీడలు ఆడాలని యువతకు పిలుపునిచ్చారు

మునుగోడు నియోజకవర్గంలో మద్యాన్ని నియంత్రించడానికి మద్యం షాపుల సమయపాలనలో తీసుకొచ్చిన మార్పులకు అనుగుణంగా యువత సహకరించాలని చేతులు జోడించి చెబుతున్నానన్నారు.. నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఆడడానికి త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటు చేయి స్తానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక మండల నాయకులు పాల్గొన్నారు.







# ఖర్చులు వెల్లడించకపోతే..అనర్హతే

**- నిర్ణీత గడువులోపు ఖర్చుల వివరాలు సమర్పించాలి**

**- ఎంపీడీఓ కే. ఉమేష్ నార్కట్ పల్లి**

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 17:** పంచాయతీ పోరు ముగిసింది అభ్యర్థులంతా ప్రచార ఖర్చులను సమర్పించాలి. ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. నామినేషన్ జారీచేసిన నాటి నుంచి పలితాలు వెల్లడించిన తేదీ వరకు ఎంత ఖర్చు చేశారో 45రోజులో నివేదిక సమర్పించాలి మొదటి విడతలో పోటీ చేసినవారు జనవరి 24 వరకు వివరాలివ్వాలని ఎన్నికల సంఘం పేర్కొంది ఎవరికీ మినహాయింపు లేదు: గెలుపు. ఓటములకు సంబంధం లేకుండా అభ్యర్థుల ఖర్చుల వివరాలు అందజేయాలి . దీనికి సంబంధిత బ్యాంకు ఖాతా తెరిచిన విషయం తెలిసిందే . వివరాలను నిర్ణీత ప్రొఫార్మాలో స్థానిక ఎంపీడీఓ లకు సమర్పించాలి. వారు ఎన్నికల సంఘానికి నివేదిస్తారు.

# బిఆర్ఎస్ యువ నాయకుడు బొజ్జ సిద్ధూ కుమారుడు మహాన్ పుట్టినరోజు వేడుకల్లో

**- దుబ్బ రవికుమార్. బండారు చంద్రశేఖర్**




**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 17:** నార్కట్ పల్లి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకుడు బొజ్జ సిద్ధూ కుమారుడు మహాన్ మొదటి పుట్టిన రోజు వేడుకలకు హాజరయ్యి బొజ్జ మహాన్ నీ ఆశీర్వదించిన కుల పెద్దమనుషులు లింగాల వేణుగోపాల్ మంద యెట్టేష్ వారితోపాటు దుబ్బ రవికుమార్ బండారు చంద్రశేఖర్ లు ఈ కార్యక్రమంలో మంద గోపాల్ మామిడి పాపయ్యా లింగాల రమేష్ ముప్పిడి జానీ ధైద అనిల్ పాల పరశురాం ముంత నాగరాజు లింగాల నాగరాజు లింగాల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు బి-ఫామ్ అందజేస్తాం

**- టీఆర్పీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి గట్టు మొగలయ్య ముదిరాజ్**

**- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసిన నేతలు**



**చౌటుప్పల్ వెలుతురు న్యూస్, జనవరి 17:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (TRP)ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి, ప్రజా పక్షాన పోరాటాలు చేయడమే లక్ష్యంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో "గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి గట్టు మొగలయ్య ముదిరాజ్ గారు మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో సామాజిక న్యాయం సాధించేందుకు, 'ఎవరికి అంతా వారికి అంత' అనే బలమైన నినాదంతో మన పార్టీ పుట్టింది. పోటీ చేయాలనే అభ్యర్థులు సంప్రదించవలసిన మా ఫోన్ నెంబర్ 9948964906 , మా పార్టీ అధిష్టానానికి పంపడం జరుగుతుంది. రాబోయే చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికలలో మా పార్టీ బరిలో ఉంటుంది. పోటీ చేసే ప్రతి బీసీ బిడ్డకు పార్టీ తరపున బి-ఫామ్‌లు అందజేస్తాం. మన చౌటుప్పల్ మున్సిపాలిటీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలంతా ఏకతాటిపైకి రావాలి. మన పార్టీ గుర్తు అయిన 'కత్తెర' తో ఈ దోపిడీదారులను కట్ చేయాలి. అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలి. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అరూరి శివ కుమార్, సాయికుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**నారాయణపురం వెలుతురు జనవరి 17:** నారాయణపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మండల వ్యాప్తంగా 22 మంది లబ్ధిదారులకు 22 లక్షల 2552 రూపాయల విలువ గల చెక్కులను అందించారు... ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్ తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు...

# డా. ఆర్.ఎల్.ఆర్ స్కూల్‌లో 'అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం





**జహీరాబాద్ వెలుతురు జనవరి 17 :** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న మరణాలను తగ్గించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం జహీరాబాద్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ డీఎస్పీ సైద నాయక్ ఆధ్వర్యంలో జహీరాబాద్ టౌన్ సీఐ శివలింగం, టౌన్ ఎస్ఐ కె. వినయ్ కుమార్, పోలీస్ సిబ్బంది కలిసి జహీరాబాద్ పరిధిలోని డా. ఆర్.ఎల్.ఆర్ స్కూల్ లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రోడ్డు నిబంధనలు పాటించకపోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లు నడిపే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదని విద్యార్థులకు వివరించారు. అనంతరం 'అరైవ్ అండ్ అలైవ్' అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించగా, పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# తిరుగు ప్రయాణంలో జనం

**- రద్దీ తట్టుకునేలా ట్రాఫిక్ మళ్లింపు**

**నల్లగొండ,జనవరి17( వెలుతురు):** సంక్రాంతి రద్దీ నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. పండగ అనంతరం ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్-65 విస్తరణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. చిట్యాల, పెద్దకాపర్తి, కొర్లపహాడ్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఉండటంతో.. పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు. గుంటూరు నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు.

గుంటూరు-మిర్యాలగూడ- హాలియా- చింతపల్లి- మాల్ మీదుగా హైదరాబాద్‌కు వాహనాల మళ్లింపు చేపట్టారు. మాచర్ల- సాగర్- పెద్దవూర- చింతపల్లి- మాల్ మీదుగా వాహనాలను దారి మళ్లిస్తున్నారు. విజయవాడ నుంచి వచ్చే భారీ వాహనాలు కోదాడ- మాల్ మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్-65పై ట్రాఫిక్ జామ్ ఏర్పడితే చిట్యాల నుంచి భువనగిరి మీదుగా వాహనాలను దారిమళ్లించనున్నారు. డ్రోన్ కెమెరాలు, సీసీ టీవీలతో ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# టీఎన్‌జీఓల సెంట్రల్ యూనియన్ డైరీ-క్యాలెండర్ 2026 ఆవిష్కరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





**మేడ్చల్ వెలుతురు జనవరి 17:**
తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (సెంట్రల్ యూనియన్) ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ--క్యాలెండర్ 2026 ఆవిష్కరణ కార్యక్రమం జూబ్లీహిల్స్‌లోని డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎ=ఐ) లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఐఏఎస్ అధ్యక్షత వహించి డైరీ--క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తూ, ప్రభుత్వానికి--ఉద్యోగులకు మధ్య సమన్వయకర్తగా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముజీబ్ హుస్సైని, ఉద్యోగుల ఐక్యత, సంఘ బలపాటుకు డైరీ--క్యాలెండర్ ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా తరఫున, ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ / తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాశ్ జిల్లా కార్యదర్శి భారత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ క్యాంపైన్--2026లో భాగంగా కుషాయిగూడలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం



**కుషాయిగూడ, జనవరి 17 వెలుతురు:**



"అరైవ్ అలైవ్ క్యాంపైన్--2026"లో భాగంగా శనివారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఒమేగా డిగ్రీ కాలేజ్ ఫర్ విమెన్‌లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వై. వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ అవగాహన, ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలు, సురక్షిత వాహన డ్రైవింగ్ విధానాలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే అంశాలపై విస్తృతంగా వివరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ అవేర్నెస్ ప్రోగ్రాంలో దాదాపు 100 మంది విద్యార్థినులు పాల్గొని కుషాయిగూడ పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సే రైటింగ్, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి చిరు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎస్సై కె. సతీష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని, పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే రోజువారీ రోడ్డు ప్రమాద కేసులు, వాటికి వర్తించే చట్టపరమైన సెక్షన్ల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# క్రికెట్ పోటీలలో విజేతలుగా నిలిచిన యువతకు రవాణా శాఖ అధికారుల అభినందనలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 17**
కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో క్రికెట్ పోటీలలో విజేతలుగా నిలిచిన యువతకు శనివారం నాడు రవాణా శాఖ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యువతలో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ కె మధుకర్ మాట్లాడుతూ, యువత రహదారి భద్రతకు మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయాలు ఏర్పడతాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని యువతను ఉద్దేశించి వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్లు శ్రవణ్, కృష్ణ తేజ పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ బరిలో జనసేన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 17**
కామారెడ్డి మున్సిపల్ బరిలో జనసేన పార్టీ 49 వార్డుల్లో పోటీ చేస్తుందని జనసేన పార్టీ నాయకుడు నక్క మల్లేశం తెలిపారు ఈరోజు రిజర్వేషన్లు ఖరారు కావడంతో 49 వార్డుల్లో బలమైన అభ్యర్థులను నిలబెడతామని మల్లేశం తెలిపారు ప్రజా సమస్యలపై పోరాడేందుకే మున్సిపల్ బరిలో ఉంటున్నామని ఆయన తెలిపారు జనసేన అధినేత ఆదేశాల మేరకు పోటీ చేస్తున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో దినేష్ జీవన్ నాయక్ అరవింద్ అరుణ్ ప్రసాద్ శ్రీకాంత్ తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.
రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం

# మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించాలి

**- జనరల్ స్థానాల్లో కూడా అన్ని రాజకీయ పార్టీలు కౌన్సిలర్లుగా బీసీలకు అవకాశం కల్పించాలి**
**- పార్టీలకతీతంగా బీసీల ఓట్లు బీసీలకే వేసి మున్సిపల్ ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలి**
**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు జనవరి 17:**
రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి 32 శాతం రిజర్వేషన్లతోని ఎన్నికలు జరపడం బాధాకరమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా జనరల్ మహిళలకు రిజర్వ్ అయినందున బీసీ మహిళకు అవకాశం కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా అందరూ అగ్ర కులానికి చెందిన వారే ఉన్నారని. ప్రస్తుతం కూడా అగ్ర కులానికి చెందిన వారే ఉన్నారు కాబట్టి జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం పాటించి మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకే కేటాయించాలని అన్నారు. అంతే కాకుండా జనరల్ స్థానంలో కూడా బీసీలకు కౌన్సిలర్లుగా అవకాశం కల్పించి రాజకీయంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత ఈ పార్టీలదే అన్నారు. పార్టీలకతీతంగా బీసీల ఓట్లు బీసీలకే వేసుకొని మున్సిపల్ ఎన్నికల్లో బీసీల చెత్త చాటాలని లింగంగౌడ్ పిలుపునిచ్చారు.

# కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ రిజర్వేషన్ ఖరారు చేసిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)జనవరి 17**
కామారెడ్డి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఖరారు అయినాయి శనివారం నాడు కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ నాయకుల సమక్షంలో డ్రా తీశారు నాలుగు మున్సిపాలిటీల్లో రిజర్వేషన్ వివరాలు ఇలా ఉన్నాయి




**బిచ్కుంద మున్సిపాలిటీ**

1. ఎస్సీ
2. జనరల్
3. జనరల్ మహిళ
4. జనరల్ మహిళ
5. జనరల్ మహిళ
6. ఎస్టి
7. జనరల్
8. బిసి
9. బిసి
10. బీసీ మహిళ
11. జనరల్ మహిళ
12. జనరల్ మహిళ

**కామారెడ్డి మున్సిపాలిటీ**

1. జనరల్
2. ఎస్టి జనరల్
3. జనరల్
4. బీసీ జనరల్
5. జనరల్ మహిళ
6. బీసీ జనరల్
7. బిసి మహిళ
8. జనరల్
9. జనరల్
10. జనరల్ మహిళ
11. జనరల్ మహిళ
12. జనరల్ మహిళ
13. ఎస్సీ మహిళా
14. బిసి మహిళ
15. బిసి మహిళ
16. బీసీ మహిళ
17. బీసీ జనరల్
18. జనరల్
19. జనరల్
20. ఎస్సీ మహిళా
21. జనరల్ మహిళ
22. జనరల్ మహిళ
23. జనరల్ మహిళ
24. బీసీ జనరల్
25. బీసీ జనరల్
26. ఎస్సీ జనరల్
27. జనరల్ మహిళ
28. జనరల్
29. జనరల్
30. జనరల్ మహిళ
31. జనరల్
32. ఎస్సీ జనరల్
33. జనరల్
34. బీసీ మహిళ
35. జనరల్ మహిళ
36. బీసీ జనరల్
37. బీసీ జనరల్
38. బీసీ మహిళ
39. జనరల్
40. బిసి మహిళ
41. జనరల్ మహిళ
42. జనరల్ మహిళ
43. బీసీ జనరల్
44. జనరల్ మహిళ
45. బీసీ జనరల్
46. జనరల్
47. బిసి మహిళ
48. బిసి మహిళ
49. బీసీ జనరల్

**ఎల్లారెడ్డి మున్సిపాలిటీ**

1. జనరల్ మహిళా
2. జనరల్ మహిళ
3. బిసి మహిళ
4. జనరల్ మహిళ
5. ఎస్సీ జనరల్
6. జనరల్
7. జనరల్ మహిళ
8. జనరల్
9. బిసి జనరల్
10. బీసీ జనరల్
11. ఎస్సీ మహిళా
12. ఎస్టి జనరల్

**బాన్సువాడ మున్సిపాలిటీ**

1. జనరల్ మహిళ
2. బీసీ జనరల్
3. జనరల్
4. ఎస్సీ జనరల్
5. జనరల్ మహిళ
6. జనరల్ మహిళ
7. బీసీ మహిళ
8. ఎస్సీ మహిళ
9. జనరల్ మహిళ
10. ఎస్టి జనరల్
11. జనరల్
12. జనరల్
13. జనరల్
14. జనరల్ మహిళ
15. బీసీ జనరల్
16. జనరల్
17. బిసి మహిళా
18. బిసి మహిళా
19. బీసీ జనరల్

# శ్రీ సోమనాథ క్షేత్రంలో అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**చౌటుప్పల వెలుతురు జనవరి 17:**





చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోనీ శ్రీ సోమనాథ క్షేత్రం లో మాస శివరాత్రి సందర్భంగా శనివారం అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహించారు. భక్తులు దంపతులుగా యజ్ఞంలో పాల్గొన్నారు. యాగానంతరం శ్రీ సోమనాథ మహర్షి కి హారతి సమర్పించారు. ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. శ్రీ సోమనాథ మహర్షి ప్రవేశపెట్టిన మనోయోగ సాధన, ప్రకృతి శక్తి ప్రయోగం, యోగ సాధన పద్ధతులను శిక్షకుడు మండలోజు సుభాష్ చంద్ర చారి వివరించారు. 2026 సంవత్సర క్యాలెండర్ ను డాక్టర్ వేముల నరసింహబి యమున దంపతులు, సూరోజు సత్యనారాయణ, బత్తుల శ్రీశైలం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సోమనాథ క్షేత్రం అధ్యక్షుడు బడుగు నరసింహ, ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, రవీందర్, కృష్ణమూర్తి, రామ్ రెడ్డి, ఈశ్వరయ్య, బడుగు బాలరాజు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.

# చౌటుప్పల్ మున్సిపల్ రిజర్వేషన్ నిష్పక్షపాతంగా నిజాయితీగా జరగలేదు

**- చౌటుప్పల్ బిజెపి నేతలు**

**చౌటుప్పల్ వెలుతురు జనవరి 17:**
చౌటుప్పల్ మున్సిపల్ రిజర్వేషన్ నిష్పక్షపాతంగా నిజాయితీగా జరగలేదని భారతీయ జనతా పార్టీచౌటుప్పల్ బిజెపి నేతలు ఆరోపించారు. శనివారం రోజున భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న బిజెపి నేతలు మాట్లాడుతూచౌటుప్పల్ మున్సిపల్ రిజర్వేషన్ సక్రమంగా జరగలేదన్నారు. గతంలో వచ్చిన రిజర్వేషన్లే చాలావరకు మళ్లీ యధా విధంగా కొనసాగించినారు మహిళల కేటాయించవలసిన సీట్లు మాత్రమే డ్రా రూపంలో అందరి ముందు తీసి దానికి సంబంధించిన స్క్రిప్ట్ కాంగ్రెస్ నాయకుల అండదండలతో సహాయ సహకారాలతో వారు అనుకున్న విధంగా ఒకరోజు ముందే తయారు చేసుకొని ఈరోజు అదే లిస్టును ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ మున్సిపల్ వార్డుల యొక్క రిజర్వేషన్లు నిజాయితీగా శాస్త్రీయంగా జరగలేదని , కలెక్టర్ కి సంబంధిత మున్సిపల్ కమిషనర్ కి పత్రికాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. చిన్నపిల్లలు పిప్పరమేట్లు పంచుకున్న విధంగా మున్సిపల్ కమిషనర్ సహకారంతో కాంగ్రెస్ నాయకులు ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని, సమయము ఉన్నందున రిజర్వేషన్లపై



పునరాలోచించి నిష్పక్షపాతంగా నిజాయితీగా రొటేషన్ పద్ధతిలో మళ్లీ ఖరారు చేయాలని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య మాజీ కౌన్సిలర్ శ్రీధర్ బాబు సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఆలే చిరంజీవి నల్ల అంజయ్య యాదవ్ ఉబ్బు బిక్షపతి కడవేరు పాండు కడారి ఐలయ్య చికూరి ప్రభాకర్ నల్ల శివప్రసాద్ బత్తులరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సికింద్రాబాద్ అస్తిత్వ పరిరక్షణ కోసం పోరాటం

**- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీని అడ్డుకున్న పోలీసులు**

**హైదరాబాద్,జనవరి17( వెలుతురు):**
సికింద్రాబాద్ చుట్టూ రాజకీయ రగడ రాజుకుంది. సికింద్రాబాద్‌కు ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్‌కు మద్దతుగా 'సికింద్రాబాద్ బచావో' పేరుతో ర్యాలీ నిర్వహించేందుకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. అయితే ఈ ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ వద్ద బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోగా, ర్యాలీ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జాయింట్ సీపీ హెచ్చరించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌కు ఎంతో గొప్ప చరిత్ర ఉందని ఆయన గుర్తుచేశారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని తొలగించే విధంగా ప్రస్తుతం ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. సికింద్రాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు ఉండాలని, దాన్ని కాపాడేందుకే బీఆర్ఎస్ ఈ ఉద్యమానికి పిలుపునిచ్చిందని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజలు ఆలోచించాలని, సికింద్రాబాద్ అస్తిత్వ పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# జహీరాబాద్ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**- 37 వార్డులకు అధికారిక ప్రకటన...**




**జహీరాబాద్ వెలుతురు జనవరి 17:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీకి సంబంధించి రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్ల వివరాలను అధికారులు శనివారం అధికారికంగా విడుదల చేశారు. మొత్తం 37 వార్డులకు గాను 111 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 78,819గా ఉందని అధికారులు తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 39,352 మంది కాగా, మహిళా ఓటర్లు 38,464 మంది ఉన్నట్లు వివరించారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా ప్రతి వార్డులో సక్రమంగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వార్డు రిజర్వేషన్ వివరాలను పరిశీలిస్తే బీసీ (జనరల్) కేటగిరీకి 11, 12, 15, 17, 25, 28, 36 వార్డులు కేటాయించారు. అలాగే బీసీ (మహిళలు) కేటగిరీకి 21, 24, 29, 33, 34, 35 వార్డులు కేటాయించడంతో మొత్తం 13 వార్డులు బీసీ రిజర్వేషన్ పరిధిలోకి వచ్చాయి. అన్‌రిజర్వ్డ్ (జనరల్) కేటగిరీకి 1, 3, 9, 10, 13, 14, 22, 31, 37 వార్డులు కేటాయించగా, అన్‌రిజర్వ్డ్ (మహిళలు) కేటగిరీకి 2, 4, 5, 6, 16, 18, 23, 27, 30, 32 వార్డులు కేటాయించారు. ఈ విధంగా మొత్తం 19 వార్డులు అన్‌రిజర్వ్డ్ కేటగిరీకి చెందాయి. ఎస్సీ (జనరల్) రిజర్వేషన్‌కు 19, 26 వార్డులు, ఎస్సీ (మహిళలు) రిజర్వేషన్‌కు 8, 20 వార్డులు కేటాయించగా, ఎస్టీ (జనరల్) రిజర్వేషన్‌కు 7వ వార్డు ఒక్కటే కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. జహీరాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# ఆదర్శ కమ్యూనిస్టు నేత జ్యోతి బసు

**- ఆయన ఆశయాలు నేటికీ మార్గదర్శకమే...**




**జహీరాబాద్ వెలుతురు జనవరి 17:**
సిపిఎం పార్టీ స్థాపకుల్లో ఒకరైన, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతి బసు ఆదర్శాలు నేటి తరానికి కూడా ప్రేరణగా నిలుస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు అన్నారు. జ్యోతి బసు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిపిఎం పార్టీ నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. జ్యోతి బసు వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లో సుదీర్ఘ కాలం పాటు సిపిఎం ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన ఆదర్శవంతంగా నడిపిన మహానాయకుడు జ్యోతి బసు అని కొనియాడారు. భూసంస్కరణలు, కార్మిక వర్గ హక్కులు, పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటాలు దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. సాధారణ జీవితం గడుపుతూ ప్రజల మధ్యే ఉండే నాయకత్వానికి జ్యోతి బసు ప్రతిరూపమని అన్నారు. నేటి రాజకీయాల్లో ఇలాంటి విలువలు మరింత అవసరమని అభిప్రాయపడ్డారు. జ్యోతి బసు ఆశయ సాధన దిశగా సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగుతుందని జయరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి రాంచందర్‌తో పాటు నాయకులు మహిపాల్, అశోక్, ప్రభు, శివ, సలీం, ముత్తబీర్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానగర్‌లో పేలిన వాషిగ్ మెషిన్

**- పేలుడు ధాటికి ముక్కలైన మెషిన్**



**హైదరాబాద్,జనవరి17( వెలుతురు):**
నగరంలో వాషింగ్ మెషిన్ పేలుడు ఘటన కలకలం రేపింది. ఇటీవల.. అమీర్‌పేటలోని ఓ ఇంట్లో వాషింగ్ మెషిన్ పేలిన ఘటన మరువక ముందే కృష్ణానగర్‌లో అలాంటి ఘటనే చోటు చేసుకుంది. మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో రన్నింగ్‌లో ఉన్న వాషింగ్ మెషిన్ ఒక్కసారిగా పేలింది. బట్టలు ఉతకేందుకు.. మెషిన్ ఆన్ చేసి ఉంచగా.. అకస్మాత్తుగా పేలుడు సంభవించింది. రన్నింగ్‌లో ఉండగానే భారీ శబ్దంతో పేలిపోయింది. పేలుడు ధాటికి ఆ వాషింగ్ మిషన్ ముక్కలు ముక్కలైంది. అయితే.. ఘటనా సమయంలో వాషింగ్ మెషిన్ దగ్గర ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పేలుడు ప్రభావంతో ఇంట్లోని వస్తువులు దెబ్బతిన్నాయి. ఒక్కసారిగా వాషింగ్ మెషిన్ పేలడంతో ఇంట్లోని వారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కాగా.. ఇటీవల కాలంలో ఇలాంటి ఘటనలు హైదరాబాద్‌లో తరుచుగా చోటు చేసుకున్న విషయం తెలిసిందే. గత నవంబర్‌లోనూ అమీర్‌పేట్‌లోని ఒక ఇంటి బాల్కనీలో వాషింగ్ మెషిన్ రన్నింగ్‌లో ఉండగా భారీ శబ్దంతో పేలి తునాతునకలైంది. ఆ ఘటనలోనూ ఎవరూ మెషిన్ దగ్గర లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. అలాగే.. డిసెంబర్ 2025లో ఎస్ఆర్ నగర్ పరిధిలో వాషింగ్ మెషిన్ పేలిన ఘటనలో కంపెనీపై కేసు నమోదైంది. ఇలా తరచుగా వాషింగ్ మెషిన్‌లు పేలుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

# ఎస్ఐఎస్ఎఫ్--2026కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్..**

**- సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నతాధికారులు...**






**జహీరాబాద్ వెలుతురు జనవరి 17 :**
రాష్ట్రం, జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేసేలా సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ (SISF)--2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 19 నుంచి రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరగనున్న సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను శనివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. స్కూల్ ప్రాంగణం అంతటా కలియతిరిగి ఎంట్రెన్స్, ఎగ్జిట్ మార్గాలు, సూచిక బోర్డులు, విద్యుత్ కనెక్షన్లు, భద్రతా ఏర్పాట్లు, వసతి సౌకర్యాలు, పారిశుధ్యం, తాగునీటి వసతులను సమగ్రంగా తనిఖీ చేశారు. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు, ఉపాధ్యాయులు, అతిథులకు అవసరమైన వసతి, భోజనం, రవాణా ఏర్పాట్లపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుని పలు కీలక సూచనలు చేశారు. దక్షిణ భారతదేశం నలుమూలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, అతిథులు హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. సైన్స్ ఫెయిర్‌ను సందర్శించేందుకు వచ్చే ప్రజలకు స్పష్టమైన సూచిక బోర్డులు, పార్కింగ్ వసతులు, భద్రతా చర్యలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సభ్యులు పరస్పర సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. వసతి, భోజనం, రవాణా, భద్రత, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్, తాగునీరు వంటి విభాగాల కమిటీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఆరు రాష్ట్రాల నుంచి వచ్చే విద్యార్థులు ఆనందంగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేలా ఏర్పాట్లు ఉండాలని నికోలస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, నోడల్ అధికారి లింబాజీ, ప్రింట్ & మీడియా కమిటీ కన్వీనర్ ఎండీ జాకీర్ హుస్సేన్‌తో పాటు మండల విద్యాశాఖ అధికారులు, వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్‌లో చెత్త చెదారం తొలగింపు

**- స్వంత ఖర్చులతో పరిశుభ్రత పనులు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు ఎండీ గౌస్...**





**జహీరాబాద్ వెలుతురు జనవరి 17:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ 21వ వార్డు నేతాజీ నగర్ కాలనీలో చాలా రోజులుగా రోడ్డుల ఇరువైపులా చెత్త చెదారం పేరుకుపోయి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుర్వాసనతో పాటు దోమలు, ఈగల బెడద పెరగడంతో ప్రజలు అనారోగ్య భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను కాలనీ వాసులు పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమైంది. చివరకు కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ 21వ వార్డు అధ్యక్షులు మహమ్మద్ గౌస్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన వార్డు అధ్యక్షులు ఎండీ గౌస్ శనివారం రోజు తన స్వంత ఖర్చులతో జేసీబీ సహాయంతో నేతాజీ నగర్ కాలనీలో రోడ్డుల ఇరువైపులా పేరుకుపోయిన చెత్త చెదారాన్ని పూర్తిగా తొలగించి పరిశుభ్రత పనులు చేపట్టించారు. ఈ చర్యతో కాలనీ పరిసరాలు శుభ్రంగా మారి ప్రజలు ఊరట చెందారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, తమ సమస్యను తక్షణమే పరిష్కరించిన వార్డు అధ్యక్షులు ఎండీ గౌస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే స్పందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫహీం, ఆర్షద్, గౌస్(గైబు), జావిద్, బాబా(గౌస్),సజ్జద్,యూసుఫ్, కెబి ఇర్ఫాన్ భాయ్, మహమ్మద్ మజర్, మహమ్మద్ జీషాన్, మహమ్మద్ ఫైజాన్, ఫైసల్ ఖాన్, సయ్యద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్డుల రిజర్వేషన్లు ఖరారు




**ములుగు,జనవరి17( వెలుతురు):**
ములుగు మున్సిపాలిటీలో వార్డులకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన రాజకీయ పార్టీల సమక్షంలో కలెక్టర్ దివాకర్ టీఎస్ రిజర్వేషన్లను వెల్లడించారు. వార్డుల వారీగా రిజర్వేషన్లు..ఎస్టీ: 1వ వార్డు(మహిళ), 20వ వార్డు (జనరల్)ఎస్సీ: 2వ వార్డు (మహిళ), 5వ వార్డు(జనరల్), 13వ వార్డు (జనరల్)బీసీ: 11వ వార్డు (జనరల్), 15వ వార్డు (మహిళ ), 17వ వార్డు (జనరల్), 18వ వార్డు (మహిళ), 6వ వార్డు (జనరల్)ఇతరులు: 3వ వార్డు (మహిళ ), 4వ వార్డు (మహిళ), 7వ వార్డు (జనరల్), 8వ వార్డు (మహిళ), 9వ వార్డు (మహిళ), 10వ వార్డు (మహిళ), 12వ వార్డు (జనరల్), 14వ వార్డు (మహిళ ), 16వ వార్డు (జనరల్ ), 19వ వార్డు (జనరల్)కు రిజర్వేషన్ అయ్యాయి.

# మహిళలకు వార్డు రిజర్వేషన్లు లాటరీ పద్ధతి

**- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**




**కరీంనగర్ జనవరి 17 ( వెలుతురు) :**
మహిళలకు వార్డు రిజర్వేషన్లు ఇలాంటి పద్ధతిలో లాటరీ ద్వారా కరీంనగర్ జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చొప్పదండి హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో, కరీంనగర్ కార్పొరేషన్ లో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపోల్ దేశాయ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాలో ఆగని హింస

**- మరో హిందూ యువకుడి దారుణ హత్య**

**ఢాకా,జనవరి17( వెలుతురు):**
బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా మరో హిందువును కారుతో తొక్కించి మరీ దారుణంగా హత్య చేశారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మీడియా కథనాల ప్రకారం రాజ్‌బరిలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో రిపోన్ సాహా (30) పనిచేస్తున్నాడు. శుక్రవారం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి) రాజ్‌బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అబుల్ హషేమ్ పెట్రోల్ కోసం వచ్చాడు. పెట్రోల్ కొట్టించుకున్నాక డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. రిపోన్ డబ్బు ఇవ్వాల్సిందిగా హషేమ్‌ను అడగ్గా అతడిపైకి కారుతో దూసుకెళ్లాడు. కారు తనపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాల పాలైన రిపోన్ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబుల్ హషేమ్‌ను, అతడి కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మరుపురాని రోజు - పాలమూరు భవిష్యత్తుకు అద్భుతమైన ఘట్టం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ జనవరి 17 వెలుతురు:**
ఇది మరుపురాని రోజు. మనం ఎందుకోసం పోరాడామో తెలంగాణను ఎందుకు సాధించుకున్నామో, అందుకు అనుగుణంగా తెలంగాణ ఆవిర్భావం తర్వాత మన పాలమూరు జిల్లాకు అనుకున్న స్థాయిలో అభివృద్ధి ఫలాలు అందలేదన్నది వాస్తవం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంవిఎస్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో జరిగిన ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ. పాలమూరు జిల్లా సహజ వనరులు లేని ప్రాంతమని, నదులు, అడవులు, ఖనిజ సంపద లేవని తెలిపారు. భగవంతుడు మనకు ఇచ్చిన ఏకైక వరప్రసాదం సరస్వతి కటాక్షం (విద్య) మరియు కృష్ణానది నీళ్లు మాత్రమేనని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణానది నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టు పెట్టి, మన పాలమూరు రైతులకు ద్రోహం చేశారని, ప్రాజెక్టులు కట్టకుండా మోసం చేశారని, విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఒకలా, ఏర్పడిన తర్వాత మరోలా మనలను నిర్లక్ష్యం చేసిన గత బీఆర్ఎస్ పాలకులు పాలమూరును వెనక్కి నెట్టే ప్రయత్నం చేశారని, కానీ, ఈ పరిస్థితిని మార్చాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చారని ఈ సందర్భంగా స్పష్టంగా చేశారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని చెప్పారు. గత పాలకులు తడి గుడ్డలతో గొంతులు కోసినట్టుగా, మనలను అతలపాతాళంలోకి నెట్టే ప్రయత్నం చేశారన్న విషయాన్ని సీఎం అసెంబ్లీ సాక్షిగా నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు అర్థమయ్యేలా వివరించారని చెప్పారు. అందుకే పాలమూరు జిల్లా ఎప్పటికీ ముఖ్యమంత్రికి రుణపడి ఉంటుంద న్నారు. గత పదేళ్ల కాలంలో పాలమూరుకు ఒక కాలేజీ లేదు, ఒక విశ్వవిద్యాలయం లేదు, పేరు చెప్పుకునే ఒక్క ఉన్నత విద్యాసంస్థ కూడా రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు మేధావుల ఆకాంక్ష ట్రిపుల్ ఐటీ. ఆ కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి దే అని, వలసలు పోతున్న ప్రజలనే కాదు, కనుమరుగవుతున్న విద్యను కూడా పాలమూరు గడపలోకి తీసుకువచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. పాలమూరు కు ట్రిపుల్ ఐటీ కోసం అడిగిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా అనుమతి ఇవ్వడమే కాకుండా, భూమిపూజకు తానే వస్తానని హామీ ఇవ్వడం ఆయనకు పాలమూరు పైన ఉన్న మమకారానికి నిదర్శనం అని అన్నారు. ఇది కచ్చితంగా భగవంతుడి నిర్ణయమే, ఆ భగవంతుడు పంపిన స్వరూపమే మన ముఖ్యమంత్రి అని ఆయన చెప్పారు. ఎన్నో ఏళ్లుగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం మహబూబ్‌నగర్‌కు శాపంగా మారిందని. దానికి పరిష్కారంగా రూ.603 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, 220 కోట్లతో శాశ్వత తాగునీరు పరిష్కారం కోసం, అలాగే 200 కోట్లతోనూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి, 40 కోట్లతో నర్సింగ్ కళాశాల నిర్మాణానికి, 20 కోట్లతో ఎంవిఎస్ డిగ్రీ కళాశాల నిర్మాణానికి ఈ రోజు శంకుస్థాపన చేయడం సంతోషదాయకం అని అన్నారు. ఉమ్మడి జిల్లా ఆత్మ మహబూబ్‌నగర్ కార్పొరేషన్, ఆ ఆత్మను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. గత పాలకులు మహబూబ్‌నగర్ గొప్పతనాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తే, ఇప్పుడు ముఖ్యమంత్రి ప్రపంచానికి పాలమూరు గొప్పతనాన్ని చాటాలనే దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత మహబూబ్‌నగర్‌ను మహానగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని ఆయన చెప్పారు. ఎంబీఎస్ డిగ్రీ కళాశాల స్థాపించి 60 ఏండ్లు, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీగా 75 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ తరుణంలో రూ.1400 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం మహబూబ్‌నగర్ చేసుకున్న భాగ్యమని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యంగా గత రెండేళ్లలో ప్రభుత్వం పనిచేసిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి జిల్లా అభివృద్ధిపై చర్చించడం అరుదైన, చారిత్రాత్మక సందర్భంగా ఆయన అభివర్ణించారు. రాజకీయాలు కాదు, అభివృద్ధియే లక్ష్యంగా ఒక తల్లి బిడ్డలుగా, ఒక కుటుంబ సభ్యులుగా పనిచేస్తున్నామని, అది కేవలం మన పాలమూరు బిడ్డల వల్లనే సాధ్యం అని ఆయన స్పష్టం చేశారు. పాలమూరును ఇప్పటికే ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చిన ముఖ్యమంత్రి , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ సహకారంతో మెడికల్ హబ్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారని, అలాగే ఇంటర్ స్టేట్ టెర్మినల్ ఏర్పాటుకు చేస్తున్న కృషికి మనం కృతజ్ఞతలు తెలపాలని ఆయన కోరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వెంట మనమంతా నడవాలని పిలుపునిచ్చారు .రైజింగ్ తెలంగాణ 2047 , అలాగే విజన్ పాలమూరు 2047 ముఖ్యమంత్రి మనసులో స్పష్టంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు.



# ఈశాన్య సైన్యం మోహరింపు..

## బంగ్లాదేశ్‌లో మొదలైన వణుకు



**న్యూఢిల్లీ, జనవరి 17, ( వెలుతురు)**

భారత ప్రభుత్వం హఠాత్తుగా సైన్యాన్ని త్రిపుర, మిజోరాం వైపు తరలిస్తోంది. వాస్తవంగా ఈ రాష్ట్రాలకు ఎలాంటి ముప్పు లేదు. కానీ ఈశాన్య రాష్ట్రాల్లో సైనిక కార్యకలాపాలు వేగవంతం చేస్తోంది. 1971 యుద్ధంలో అగర్తల భారత కేంద్రంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సహాయం చేసినట్లుగా ఇప్పుడు కొత్త పరిణామాలు సూచిస్తున్నాయి. బంగ్లాదేశ్ చిట్టగాంగ్ హిల్ ట్రాక్‌లో జరుగుతున్న ఘర్షణలు ఇందుకు కారణం.బంగ్లాదేశ్ మైదానాల మధ్య చిట్టగాంగ్ హిల్ ట్రాక్ కొండలు, అడవులతో భారత్ (మిజోరాం, త్రిపుర), బర్మాను వేరుచేస్తుంది. ఇక్కడ 13 గిరిజన తెగలు (జోమా పీపుల్) బుద్ధిస్టులు, హిందువులు, క్రై స్తవులుగా ఉన్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ ముస్లిం స్థిరనివాసులను పెంచి గిరిజనుల సంఖ్యను తగ్గించాయి. కుకీ చిన్ నేషనల్ ఫ్రంట్ (కేఎన్‌ఎఫ్) ఏడాదిన్నరగా బంగ్లాదేశ్ ప్రభుత్వంతో పోరాడుతోంది. ఈ ప్రాంతం దేశ భూభాగంలో 20?25% ఉంటుంది, చిట్టగాంగ్ పోర్టు కీలకం.ఘర్షణల వల్ల గిరిజనులు మిజోరాం, త్రిపురలోకి ప్రవేశిస్తున్నారు. భారత్ వారికి పునరావాసం, మానవీయ సహాయం అందిస్తోంది. గూఢచార సంస్థలు బంగ్లాదేశ్‌లో శరణార్థులతో చర్చలు జరిపాయి. బంగ్లాదేశ్ భారత్ ఆయుధాలు, శిక్షణ ఇస్తోందని అనుమానిస్తోంది.1971 ముందు ఆగస్టు 15న చిట్టగాంగ్‌లో త్రివర్ణ పతాకం ఎగిరింది. పాకిస్తాన్ ఆక్రమించి ముస్లింలను స్థిరపరిచింది. 1969 కప్తా డ్యాం గిరిజనులను తరిమేసింది. ఈ చరిత్ర మధ్య భారత్ 1971లో అగర్తల నుంచి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యానికి సహకరించింది.చిట్టగాంగ్ హిల్ ట్రాక్ భారత్‌లోని రెండు, బర్మాలోని రెండు ప్రాంతాలతో లింక్. దీన్ని ఉపయోగించుకుంటే చికెన్ నెక్‌పై ఒత్తిడి తగ్గుతుంది. కేఎన్‌ఎఫ్ గెరిల్లా దాడులు బంగ్లాదేశ్ సైన్యాన్ని ఇబ్బంది పెడుతున్నాయి. భారత మద్దతు, బర్మా ఉగ్రవాదుల సహకారం అనుమానాలు పెరుగుతున్నాయి.మహ్మద్ యూనస్ అధికారంలోకి వచ్చాక హిందువులపై 2,900 దాడులు జరిగాయి. చిట్టగాంగ్ పోర్టు, భూభాగ నష్ట ప్రమాదం బంగ్లాదేశ్‌ను భయపెడుతోంది. భారత సైన్య మోహరాయనం దీన్ని మరింత తీవ్రతరం చేస్తోంది. బంగ్లాదేశ్ భారత్‌ను నిందించకపోయినా ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# ఏప్రిల్ నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ - కేంద్ర ఎన్నికల సంఘం

**న్యూ ఢిల్లీ జనవరి 17, ( వెలుతురు)**

తె లుగు రాష్ట్రాలు ఎపి, తెలంగాణల్లో ఏప్రిల్ నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను మొదలు పెట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసిఐ) అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో ఎస్ఐఆర్ ప్రారంభించి, మే నెల మూడవ వా రానికి ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. కాగా కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియ తొలి దశను బిహార్ లో పూర్తి చేయగా ప్రస్తుతం రెండో దశలో దేశంలోని 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగిస్తోంది. రెండవ దశలో గుజరాత్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్ వంటి పలు రాష్ట్రాల్లో కొ నసాగుతున్న ఎస్ఐఆర్ తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఎపి, తెలంగాణతో పాటు మరికొన్ని రాష్ట్రా ల్లో మూడవ దశ ఎస్ఐఆర్ ప్రక్రియను చేపడతామని అధికారులు వెల్లడించారు. అయితే ఈ ప్రక్రియపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలుపుతున్న విషయం తెలిసిందే.

# బెట్టింగ్ యాప్ లపై కొరడా..



**న్యూఢిల్లీ, జనవరి 17, ( వెలుతురు)**

బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వెబ్‌సైట్లపై కేంద్రం కొరఢా ఝుళిపించింది. ఆన్‌లైన్ జూదం, బెట్టింగ్ వల్ల యువత ఆర్థికంగా చితికిపోకుండా ఉండేందుకు కేంద్రం తాజాగా 242 చట్ట విరుద్ధమైన వెబ్‌సైట్లను బ్లాక్ చేసింది. అక్టోబర్ 2025 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త గేమింగ్ చట్టం ప్రకారం ఇప్పటివరకు దాదాపు 8 వేల వెబ్‌సైట్లపై నిషేధం విధించింది. నగదు ప్రమేయం ఉన్న ఆన్‌లైన్ గేమ్స్‌ను నిర్వహిస్తే భారీ జరిమానాలు తప్పవని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది.ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం వెబ్‌సైట్లపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ఉక్కుపాదం మోపింది. జనవరి 16వ తేదీన (శుక్రవారం) ఒక్కరోజే దేశవ్యాప్తంగా 242 చట్టవిరుద్ధమైన వెబ్‌సైట్లను బ్లాక్ చేసినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దేశ యువతను ఈ చెడు వ్యసనాల నుంచి కాపాడటమే లక్ష్యంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా బ్లాక్ చేసిన 242 సైట్లతో కలిపి.. ఇప్పటివరకు దేశంలో మొత్తం 7,800 కంటే ఎక్కువ బెట్టింగ్, జూదపు ప్లాట్‌ఫామ్‌లను నిలిపివేశారు. గత ఏడాది తీసుకొచ్చిన కొత్త చట్టం తర్వాత ఈ చర్యలు మరింత వేగవంతం అయ్యాయిఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని క్రమబద్ధీకరించడానికి కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ 2025 ను అమలులోకి తెచ్చింది. ఈ కొత్త చట్టం 2025 అక్టోబర్ 1వ తేదీ నుంచి అధికారికంగా అమల్లోకి వచ్చింది. డబ్బుతో కూడిన అన్ని రకాల ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ సైట్లపై ఈ చట్టం పూర్తిగా నిషేధం విధిస్తుంది. ఇందులో నైపుణ్యంతో కూడిన ఆటలైనా లేదా అదృష్టంపై ఆధారపడే ఆటలైనా నగదు ప్రమేయం ఉంటే అవి చట్టవిరుద్ధమేనని కేంద్రం తేల్చి చెప్పింది. ఈ చట్టం ప్రకారం చట్టవిరుద్ధమైన గేమ్స్ నిర్వహించే వారికి 3 ఏళ్ల వరకు జైలు శిక్ష, రూ. 1 కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.ఈ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం గేమింగ్ సేవలను అందించే సంస్థలు.. బెట్టింగ్ సైట్లను ప్రచారం చేసే ప్రకటనదారులు, ప్రమోటర్లు.. ఆ ప్లాట్‌ఫామ్‌లకు ఆర్థిక సహకారం అందించే వారిపై ప్రధానంగా చర్యలు తీసుకుంటుంది. ఈ ఆటలు ఆడే ప్లేయర్స్‌పై ప్రస్తుతానికి ఎలాంటి జరిమానాలు విధించబడవని.. కేవలం నిర్వాహకులపైనే చర్యలు ఉంటాయని తెలుస్తోంది. ఈ-స్పోర్ట్స్‌కు ప్రోత్సాహం అన్ని ఆటలను నిషేధించడం కాకుండా.. విద్య, సామాజిక స్పృహను పెంపొందించే ఈ-స్పోర్ట్స్.. ఎడ్యుకేషనల్ గేమ్స్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. వీటి నియంత్రణకు ఒక ప్రత్యేక అథారిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు.

# సంక్షేమం సరే...ప్రజాసమస్యలు సంగతేంటీ

**హైదరాబాద్, జనవరి 17, ( వెలుతురు)**



తెలంగాణలో ప్రస్తుతం సంక్షేమం వర్సెస్ అభివృద్ధి అనే అంశం హాట్ టాపిక్ గా మారుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన ఆరు గ్యారెంటీల అమలుకు పెద్దపీట వేసింది. 2025-26 బడ్జెట్‌లో ఏకంగా రూ. 56,000 కోట్లను కేవలం ఈ గ్యారెంటీల కోసమే కేటాయించడం ప్రభుత్వ ప్రాధాన్యతలను స్పష్టం చేస్తోంది. అయితే, ప్రజలను నేరుగా ఆకట్టుకునే నగదు బదిలీ, ఉచిత పథకాలపై పెడుతున్న దృష్టి, రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనపై తగ్గిపోతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్ల మరమ్మతులు, మురుగునీటి పారుదల వంటి ప్రాథమిక పనులు కూడా నిధుల లేమితో అగిపోవడం ప్రజల్లో అసంతృప్తికి కారణం అవుతోంది. ముఖ్యంగా గతంలో ఆర్భాటంగా ప్రకటించి శంకుస్థాపనలు చేసిన పలు ప్రాజెక్టుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఉదాహరణకు, ఓఓఆ రెండో దశ పనులకు రాష్ట్ర ప్రభుత్వం తన వంతు వాటాగా ఇవ్వాల్సిన సుమారు రూ. 381 కోట్లు విడుదల చేయకపోవడంతో ఆ ప్రాజెక్టు పట్టాలెక్కడం లేదు. అదేవిధంగా, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు రైల్వే ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధుల బకాయిలు పెరిగిపోవడం వల్ల పనులు మందగించాయి. కేవలం రైల్వేలే కాకుండా, సాగునీటి రంగంలో అత్యంత కీలకమైన దేవాదుల వంటి ప్రాజెక్టులు నిధుల కొరత కారణంగా 2025 నాటికి పూర్తి కావాల్సిన గడువును దాటి 2027కు వాయిదా పడ్డాయి.ప్రభుత్వ వ్యూహం ప్రధానంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం , పేదలకు తక్షణ ఊరటనివ్వడం చుట్టూ తిరుగుతోంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి వంటి పథకాలు లబ్ధిదారులకు మేలు చేస్తున్నా.. దీర్ఘకాలికంగా ఆదాయాన్ని సృష్టించే మౌలిక సదుపాయాల కల్పన అటకెక్కడం ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వ కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో, కొత్త పనులు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీనివల్ల గ్రామాలు, పట్టణాల్లో చిన్న చిన్న అభివృద్ధి పనులు సైతం నిలిచిపోయి, ప్రజలు రోజువారీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ , రీజినల్ రింగ్ రోడ్ వంటి భారీ ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో భూసేకరణ సవాళ్లు , నిధుల సమీకరణ పెద్ద అడ్డంకులుగా మారాయి. ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనం వంటి అత్యవసర ప్రాజెక్టుల విషయంలో శంకుస్థాపన చేసినా, అసలు పనులు ప్రారంభం కావడానికి నెలల తరబడి సమయం పడుతోంది. ఆరోగ్య, విద్యా రంగాల్లో మౌలిక వసతుల లేమిపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఆరు గ్యారెంటీల అమలు కోసం చేస్తున్న అప్పులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టే అవకాశం ఉండటంతో, భవిష్యత్తులో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం మరింత కష్టతరం కానుందిన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కేవలం సంక్షేమ పథకాలతోనే ఓటర్లను మెప్పించవచ్చని భావించడం ప్రభుత్వానికి రాజకీయంగా రిస్క్ తో కూడుకున్న వ్యవహారమే. ఎందుకంటే, ప్రజలు పథకాలతో పాటు మెరుగైన రోడ్లు, సాగునీరు, మౌలిక సదుపాయాలను కూడా కోరుకుంటారు. నిధులన్నీ పథకాలకే మళ్లిస్తూ, కంటికి కనిపించే అభివృద్ధిని విస్మరించడం వల్ల మధ్యతరగతి, పట్టణ ఓటర్లలో వ్యతిరేకత మొదలవుతోంది. సంక్షేమానికి, అభివృద్ధికి మధ్య సరైన సమతుల్యత పాటించకపోతే, అది రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# క్రిషాంక్ ఆశలమీద తలసాని నీళ్లు

**హైదరాబాద్, జనవరి 17, ( వెలుతురు)**



భారత రాష్ట్ర సమితి రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చలాయించింది. రెండు పర్యాయాలు కూడా ప్రతిపక్షాన్ని తొక్కి అవతలపడేసింది. ఇతర పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలను ఆపరేషన్ ఆకర్ష్ ద్వారా చేర్చుకుంది. 2023లో మాత్రం భారత రాష్ట్ర సమితి పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో వ్యతిరేకమైన ఫలితం వచ్చింది. హ్యాట్రిక్ సాధించాలని కలలు గన్న గులాబీ పార్టీకి చుక్కెదురైంది.ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉంది గులాబీ పార్టీ. పార్టీ అధికారం లేకపోయినప్పటికీ.. సోషల్ మీడియా మాత్రం బలంగా ఉంది. గులాబీ పార్టీ సోషల్ మీడియాను ఈ స్థాయిలో బలోపేతం చేసిన వ్యక్తుల్లో క్రిషాంక్ కచ్చితంగా ఉంటారు. ఈయన కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అల్లుడు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిగా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. అనేక పర్యాయాలు జైలుకు కూడా వెళ్లి వచ్చారు. గులాబీ పార్టీకి కీలకమైన సమాచారం అందించడంలో ఈయన దిట్ట అని చెబుతుంటారు.క్రిషాంక్ కంటోన్మెంట్ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా గెలవాలని భావిస్తున్నారు. 2023లో టికెట్ లభిస్తుందని అనుకున్నప్పటికీ అవకాశం రాలేదు. అప్పుడు గులాబీ పార్టీ సాయన్న కుమార్తెకు అవకాశం ఇచ్చింది. సాయన్న కుమార్తె చనిపోవడంతో.. మళ్లీ క్రిషాంక్ కు టికెట్ ఇస్తారని ప్రచారం జరిగింది. కానీ, ఈసారి కూడా రిక్త హస్తమే మిగిలింది. దీంతో క్రిషాంక్ ఎమ్మెల్యే ఆశలు నెరవేరలేదు.ప్రస్తుతం గులాబీ పార్టీలో సోషల్ మీడియాను ముందుండి నడిపిస్తున్నారు క్రిషాంక్. అయితే ఆయన ఎంతో శ్రమ పడుతున్నప్పటికీ.. గులాబీ పార్టీలో కొంతమంది వ్యక్తులు ఆయనను నాయకుడిగా చూడడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు క్రిషాంక్ కు టికెట్ లభించలేదు. అప్పుడు ఆయన మామ సర్వే సత్యనారాయణకు టికెట్ ఇచ్చారు. దీంతో దానిని కారణంగా చూపి క్రిషాంక్ గులాబీ పార్టీలో చేరారు. అక్కడ కూడా ఆయనకు అవకాశం లభించడం లేదు. సికింద్రాబాద్ నగరానికి సంబంధించి గులాబీ పార్టీని పర్యవేక్షిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్.. కంటోన్మెంట్ ఏరియా కు గులాబీ పార్టీకి సంబంధించి కొత్త బాధ్యులు వస్తారని ప్రకటించారు. ఆ సమావేశానికి క్రిషాంక్ ను పిలవలేదు. క్రిషాంక్ ఆశల మీద తలసాని శ్రీనివాస్ యాదవ్ నీళ్లు చల్లుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రిషాంక్ పార్టీ కోసం తీవ్రంగా కష్టపడుతున్నారు. అనేక కేసులను ఎదుర్కొంటున్నారు. కొన్ని సందర్భాలలో దాడులకు కూడా గురయ్యారు. ఈ పరిణామాలు క్రిషాంక్ ను ఆవేదనకు గురి చేస్తున్నాయని అతడి అభిమానులు అంటున్నారు. ఆయన చేస్తున్న పోరాటానికి గుర్తింపు ఏ మాత్రం లభించడం లేదని అభిమానులు వాపోతున్నారు. కేటీఆర్ తో బలమైన బంధం ఉన్నప్పటికీ.. క్రిషాంక్ ను పార్టీ అధిష్టానం ఎందుకు గుర్తించడం లేదో అర్థం కావడం లేదు. కేటీఆర్ మీద సంపూర్ణ విశ్వాసంతో ఉన్నానని అనేక సందర్భాలలో క్రిషాంక్ చెప్పారు. క్రిషాంక్ కు కూడా కేటీఆర్ హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆ హామీ కార్యరూపం దాల్చలేదు. దీనికి తోడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటోన్మెంట్ విషయంలో వేలు పెట్టడంతో అసలు క్రిషాంక్ రాజకీయ భవిష్యత్తు ఏమిటో అర్థం కావడం లేదు.

# అభాగ్యనగరం... వామ్మో... కాలుష్యం...

**హైదరాబాద్, జనవరి 17, ( వెలుతురు)**




సంక్రాంతి పండు గకు సొంతూళ్లకు వెళ్లారు.. హైదరాబాద్ నగరం సగం ఖాళీ అయ్యింది.. రోడ్లపై ట్రా ఫిక్ తగ్గింది.. సిటీ బస్సులు, మెట్రో రైళ్లు సగం ఖాళీగానే కనిపిస్తున్నాయి. అస లే చలికాలం. వాహనాలు వదిలే పొగతో ముక్కులకు మాస్కులు ధరించి, బతుకుజీవుడా అంటూ ఇంటికి చేరే నగరవాసులకు ఈ నాలుగు రోజులు పండగే. పండుగ, పబ్బం లేనిరోజుల్లో అటు వాహనాల రద్దీ, ఇటు కాలుష్యంతో పొగచూరుతున్న నగ రం కూడా త్వరలోనే కాలుష్యంలో ఢిల్లీ స్థాయికి 'ఎదుగుతున్నదా' అనే ప్రశ్న అందరిని వెంటాడుతున్నది. ఢిల్లీలో రియల్ టైమ్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 400 దాటింది. 'ప్రమాదకర' విభాగంలోకి ప్రవేశించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) ప్రకారం ఢిల్లీలో ఏఐక్యూ 411గా న మోదైంది. -ఇది తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగించే స్థాయి కావడం గమ నార్హం. హైదరాబాద్ ఇప్పటికీ ఆ తీవ్రస్థాయికి చేరలేదు గానీ, నగరంలో క్రమంగా దిగజారుతున్న గాలి నాణ్యతను నిర్లక్ష్యం చేయలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే, హైదరాబాద్ కూడా అదే పరిస్థితిని ఎదుర్కొనే ప్రమా దం ఉందని వారు చెబుతున్నారు.హైదరాబాద్‌లో పరిశ్రమలు నగరమంతటా చెల్లాచెదురుగా విస్తరించి ఉన్నాయి. ఇది వ్యవస్థీకృత పరిశ్రమల జోనింగ్ సూత్రాలను ఉల్లంఘిస్తోంది. నగర విస్తరణ సమయంలో శాస్త్రీ య విశ్లేషణలు, పౌర సంప్రదింపులు ఎక్కువగా లేకపోయాయి. ఒకప్పుడు హైదరాబాద్‌లో మూసారాంబాగ్ వంటి చారిత్రక 'బాగ్‌లు', అనేక చెరువులు ఉండేవి. కానీ అవి కనుమరుగవడం గాలి నాణ్యతపై నే రుగా ప్రభావం చూపింది. ప్రజా రవాణా ఇప్పటికీ విశ్వసనీయంగా లేకపోవడం, అం దుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు వ్యక్తిగత వాహనాలపై ఆధారపడాల్సి రావడం మరో ప్రధాన కారణం.'హైదరాబాద్‌లో ఇప్పుడు ద్విచక్ర, త్రిచక్ర వాహనాల సాంద్రత అత్యధికంగా ఉంది. ఏటా లక్షల సంఖ్యలో వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయి, దీనివల్ల ఉద్గారాలు గణనీయం గా పెరుగుతున్నాయ'ని ఒక పౌరుడు తెలిపారు. ప్రణాళిక లేని పరిశ్రమల అభివృద్ధి, ముఖ్యంగా రసాయన, ఔషధ పరిశ్రమలు, కాలుష్య భారాన్ని మరింత పెంచుతూ హైదరాబాద్ గాలిని రసాయనపరంగా మరింత విషపూరితంగా మారుస్తున్నాయి. కాలుష్యానికి మరో ప్రధాన కారణం హైదరాబాద్‌లో శాస్త్రీయ పట్టణ ఘన వ్యర్థాల నిర్వహణ లేకపోవడమే. 'చెత్తను తరచుగా కాల్చడం లేదా రోడ్ల పక్కన పడేయడం జరుగుతోంది. భారీ చెత్త కొండలు ఏర్పడి, జవహర్‌నగర్ వంటి ప్రాంతాలు డంపింగ్ యార్డులుగా మారా యి.ఇది పౌరులూ, జీహెచ్‌ఎంసీ రెండింటికీ చెందిన వైఫల్యం' అని ఆయన వివరించారు. అత్యంత కీలకమైన చివరి అంశం పౌర స్ఫూ ర్తి అని ప్రొఫెసర్ రెడ్డి పేర్కొన్నారు. గాలిలో నూ, నీటిలోనూ మైక్రో ప్లాస్టిక్స్ ఉన్నాయని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణను రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ(జీ) తప్పనిసరిగా పేర్కొన్నప్పటికీ, పౌరులు పర్యావరణా న్ని దెబ్బతీసే ఆచారాలను కొనసాగిస్తూనే ఉన్నారని ఆయన విమర్శించారు. స్థిరమైన ప్రణాళికలు అమలు చేయడానికి ప్రత్యేక రాష్ట్ర పర్యావరణ అభివృద్ధి కమిషన్ ఏర్పా టు చేయాలని పిలుపునిచ్చారు. మునిసిపల్ వ్యవస్థపై మరింత బలమైన బాధ్యత నిర్ధారణ అవసరమని డిమాండ్ చేశారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలికి చెందిన పర్యావరణ శాస్త్రవేత్త శరత్ కుమార్ హైదరాబాద్‌లో కాలుష్యం ఉందని అంగీకరించినప్పటికీ, అది ఢిల్లీ స్థాయికి చేరదని అన్నారు. 'ఏఐక్యూను అర్థం చేసుకోవడంలో చాలాసార్లు గందరగోళం ఏర్పడుతుంది. మనకు 50-100 మంచి స్థాయి, 100-200 సంతృప్తికర స్థాయి. ఢిల్లీ ఏఐక్యూ గణాంకాలు జాతీయ సగటుగా తీసుకోవడం వల్ల అవి తరచూ తప్పుగా అర్థం చేసుకోవాల్సి వస్తుంద'ని ఆయన వివరించారు. హైదరాబాద్‌లో ఏఐక్యూ ప్రాంతానికి, ప్రాంతానికి చాలా తేడా ఉంటుందని, సనత్‌నగర్, జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాల్లో స్థానిక పరిస్థితుల ఆధారంగా మారుతుందని చెప్పారు. వాతావరణ పరిస్థితులు కూడా కొన్నిసార్లు కాలుష్యాన్ని తాత్కాలికంగా పెంచుతాయని తెలిపారు.ఐఐటీ కాన్పూర్‌తో కలిసి దాదాపు రూ.1 కోటి వ్యయంతో నిర్వహించిన సోర్స్ అపోర్షన్‌మెంట్ అధ్యయనం ప్రకారం రోడ్డు ధూళి 27--30 శాతం, వాహనాలు మరో 20--30 శాతం, పరిశ్రమలు సుమారు 15 శాతం కాలుష్యానికి కారణమని వెల్లడైంది. ప్రస్తుతం దాదాపు 500 అనుబంధ పరిశ్రమలను కవర్ చేసే కార్యాచరణ ప్రణాళిక అమల్లో ఉందని ఆయన తెలిపారు. ఇందులో ఆకస్మిక తనిఖీలు, వాహనాల పర్యవేక్షణ, ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహం, చార్జింగ్ మౌలిక వసతుల విస్తరణ, మొక్కల నాట్లు, రియల్‌టైమ్ గాలి నాణ్యత పర్యవేక్షణ వంటి చర్యలు ఉన్నాయి.

'మన అవగాహన, చర్యలే కీలకం. ఉల్లంఘనలను అరికట్టడంలో పౌరుల భాగస్వామ్యం అత్యంత అవసరమ'ని శరత్ కుమార్ అన్నారు.ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కే పురుషోత్తం రెడ్డి ఒక కఠిన హెచ్చరిక జారీ చేస్తూ హైదరాబాద్ నిజంగానే ఢిల్లీ దిశగా కదులుతోందని అన్నారు. ఢిల్లీ భౌగోళిక పరిస్థితులు అక్కడి కాలుష్యాన్ని మరింత తీవ్రం చేస్తున్నాయని ఆయన వివరించారు. హిమాలయాలు, ఉత్తర పర్వత శ్రేణులు గోడలా నిలిచి, గాలిని అడ్డుకుంటాయని, దాంతో ధూళి అక్కడే చిక్కుకుపోతుందని చెప్పారు. అనేక ప్రాంతాల నుంచి వచ్చే ధూళి, థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుకతో కలిసిపోయి, సూక్ష్మ కణాలను పెంచి గాలిని అత్యంత విషపూరితంగా మారుస్తోందని ఆయన అన్నారు.ఢిల్లీ అభివృద్ధిని ప్రణాళిక చేయడంలో పర్యావరణ పరిమితులను పర్యావరణ మంత్రిత్వ శాఖ చాలా ముందే పరిగణనలోకి తీసుకోవాల్సింద'ని ఆయన తెలిపారు. భారత ప్రభుత్వం అప్పుడప్పుడు మాత్రమే జాతీయ పట్టణీకరణ కమిషన్లను ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు. 'వారు మూడు లేదా నాలుగు సిఫారసులు చేశారు గానీ, ప్రకృతి పరిమితులను ఎప్పుడూ గంభీరంగా పరిగణించలేద' అని ఆయన అన్నారు.

# తెలంగాణలో కుల రాజకీయాలు సాధ్యమేనా



**కరీంనగర్, జనవరి 17,( వెలుతురు)**

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రెండు పడవలపై కాళ్లు పెట్టకూడదు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి తో అధికారంలోకి వచ్చిన పవన్ కల్యాణ్ తెలంగాణలోనూ పార్టీని విస్తరించాలని భావిస్తున్నట్లు కనపడుతుంది. ఇటీవల కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం పర్యటనలో భాగంగా ఒక రిసార్ట్ లో తెలంగాణ జనసేన నేతలు, కార్యకర్తలతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. అయితే పవన్ కల్యాణ్ ను అభిమానించే వారు తెలంగాణలో లేరని కాదు. అది సినిమా హీరోగానే అభిమానించేవాళ్లు. అంతే తప్ప రాజకీయంగా ఆయనను ఓన్ చేసుకునే వారు దాదాపుగా లేరనే చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు,తెలంగాణ పాలిటిక్స్ కు చాలా తేడా ఉంది.ఇక్కడ కుల రాజకీయాలు అస్సలు పనిచేయవు. అలాగే సెంటిమెంట్ బాగా పనిచేస్తుంది. గతంలో జరిగిన అనేక ఎన్నికలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. అందుకే వైసీపీ తెలంగాణలో దుకాణం మూసేసింది. తన పార్టీని ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే పరిమితం చేసింది. అసలు జగన్ తెలంగాణ రాజకీయాల్లో వేలు కూడా పెట్టడం లేదు. ఇక కూటమిలో తన మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ కూడా దాదాపు అదే బాటలో పయనిస్తుంది. తెలంగాణలో టీడీపీ ఇంతవరకూ రాష్ట్ర కమిటీని కూడా ఏర్పాటు చేయలేదు. జగన్, చంద్రబాబును చూసినట్లుగానే పవన్ కల్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ వాసిగానే తెలంగాణ ప్రజలు చూస్తారు. అంతే తప్ప తండోపతండాలుగా వచ్చి ఓట్లు గుమ్మరించే సీన్ మాత్రం లేదనే చెప్పాలి.అందుకే ఆంధ్రప్రదేశ్ లో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకుంటే మంచిది. పార్టీ పెట్టి ఇన్నేళ్లయినా ఆంధ్రప్రదేశ్ లోని అన్ని నియోజకవర్గాల్లో జనసేన లేదు. ఇది వాస్తవం. అలాంటిది తెలంగాణలో రాజకీయం చేసి చేతులు కాల్చుకోవడం తప్ప మిగిలేది ఏమీ ఉండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. బహుశ బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పటికీ ఇక్కడ పెద్దగా రాజకీయంగా ఒరిగేది లేదు. వచ్చేది లేదు.అందుకే ముందు ఆంధ్రప్రదేశ్ లో పార్టీపై ఫోకస్ పెట్టి వచ్చే ఎన్నికల్లో మరిన్ని సీట్లు గెలిచి ముఖ్యమంత్రి పదవికి దగ్గర దారి ఏర్పరుచుకుంటే మంచిదన్న సూచనలు పవన్ కల్యాణ్ కు కొందరు సోషల్ మీడియా వేదికగా చెబుతున్నారు. మరి పవన్ చెవికి ఈ మాటలు ఎక్కుతాయో? లేదో? చూడాలి.

# వ్యూహాత్మక మౌనమే పరిష్కారమా




**హైదరాబాద్, జనవరి 17,( వెలుతురు)**

ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తప్పులు జరగడం సహజం, ప్రజలు క్షమించడానికి సమయం పడుతుంది. తర్వాతి ఎన్నికల్లో ప్రజలే భవిష్యత్‌ను నిర్ణయిస్తారు. కానీ పదేళ్ల అధికారంతో తెలంగాణ చాంపియన్‌లుగా ప్రచారం చేసుకున్న బీఆర్ఎస్‌ను 2023 ఎన్నికల్లో ప్రజలు ఓడించారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది. రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత లేదు. హామీలు అమలు చేయకపోయినా విపక్షాల నుంచి తప్ప ప్రజల నుంచి విమర్శలు రావడం లేదు. ఇక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అయితే రేవంత్ సర్కార్‌ను నిత్యం టార్గెట్ చేస్తున్నారు. దీంతో విశ్లేషకులు నేతలకు ఓపిక ఉండాలని సూచిస్తున్నారుకేటీఆర్ ప్రతీ మాట సామాన్యుడి మనసులో కౌంటర్‌గా మారుతోంది. ఇది తన మాటల విలువను తగ్గిస్తూ, పార్టీకి నష్టం కలిగిస్తోంది. రేవంత్‌పై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ కేటీఆర్ స్వయం పార్టీ బలోపేతానికి అడ్డంకిగా మారుతున్నారు. గత అధికార కాలంలోని తప్పులు గుర్తుంచుకోకుండా విమర్శిస్తుండడంతో ప్రజలు పెద్దగా కనెక్ట్ కావడం లేదు.తాజా పార్టీ మార్పులపై కేటీఆర్ వ్యాఖ్యలు గతాన్ని గుర్తు చేస్తున్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉంటూ ప్రతిపక్షాలను అణచివేసి, తెలంగాణ పోరాటకారులను దూరం చేసి, కొత్తలకు పదవులు పంచారు. ఇప్పుడు కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి వంటి ఎమ్మెల్యేలపై ఆరోపణలు చేస్తున్నారు. స్పీకర్ ఆధారాలు లేవని ప్రకటించినా, కేటీఆర్ సోషల్ మీడియాలో రాజ్యాంగ విలువలను ప్రశ్నిస్తున్నారు. అప్పటి ఫిరాయింపులు 'బంగారు తెలంగాణ' పేరుతో జరిగాయని ప్రజలు మరువలేదు కేటీఆర్.ప్రస్తత పరిణామాల్లో మౌనం చాలా మంచిది. ప్రజలకు ఆలోచనకు సమయం ఇవ్వాలి. గత తప్పులకు పశ్చాత్తాపం చెంది, భవిష్యత్తులో అవి జరగకుండా హామీ ఇవ్వాలి. పడిగట్టు మాటలు, నాన్ స్టాప్ విమర్శలు ప్రజల మద్దతు ఆకర్షించవు. కేటీఆర్ దీన్ని గుర్తించి వ్యూహం మార్చితే పార్టీకి లాభం.అధికారంలో ఉంటూ అందరినీ 'గులాబీ కారు'లో ఎక్కించిన గతం ప్రజల మనసుల్లో ఉంది. ఇప్పుడు విమర్శలు చేసినా, స్వీయ పరిశీలన లేకపోవడం వల్ల ప్రజలు దూరమవుతున్నారు. తగిన సమయం కోసం వేచి ఉండి.. ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన తర్వాత స్పందిస్తే ప్రజల మద్దతు లభిస్తుంది.

# భూభారతిలోనూ...అవే లోపాలు

**హైదరాబాద్, జనవరి 17,( వెలుతురు)**

బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ఒక ప్రధాన కారణమైన ధరణి పోర్టల్‌లోని లోపాలను సరిదిద్ది, పారదర్శకమైన భూ రికార్డుల నిర్వహణ కోసం ప్రస్తుత ప్రభుత్వం భూభారతి ని ఎంతో ఆర్భాటంగా తీసుకువచ్చింది. అయితే, ఆచరణలో ఈ కొత్త వ్యవస్థ కూడా పాత రోగాలనే ప్రదర్శిస్తుండటం ఇప్పుడు రైతాంగాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవల జనగామ, యాదాద్రి జిల్లాల్లో వెలుగుచూసిన చలాన్ల కుంభకోణం ఈ వ్యవస్థలోని సాంకేతిక లొసుగులను బట్టబయలు చేసింది. పేరు మార్చారు కానీ, అక్రమార్కులు చొరబడే మార్గాలను మాత్రం మూసివేయలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి.భూభారతి వెబ్‌సైట్‌లో ఎడిట్ ఆప్షన్లను వాడుకుని నిందితులు ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల గండి కొడుతున్నారు. కేవలం సాఫ్ట్‌వేర్ కోడింగ్‌లో ఉన్న లోపాల వల్ల అక్రమార్కులు చలాన్ల విలువను మార్చి, ప్రభుత్వానికి తక్కువ డబ్బు చెల్లిస్తూ రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సింది పోయి, సమస్య బయటపడినప్పుడు మాత్రమే స్పందిస్తూ అండర్ ప్లే చేస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. లోపాలను ఆదిలోనే గుర్తించి అరికట్టడంలో ఐటీ విభాగం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది.క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. భూముల మార్పిడి, వారసత్వ సంక్రమణ, పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పుల సవరణ వంటి అంశాల్లో భూభారతి ఇంకా వేగం పుంజుకోలేదు. స్లాట్ బుకింగ్ దొరకకపోవడం, డాక్యుమెంట్లు అప్‌లోడ్ కాకపోవడం వంటి సాంకేతిక సమస్యలతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ధరణిలో ఉన్న సమస్యలే ఇక్కడా కొనసాగుతున్నాయి, మాకు ఒరిగిందేమిటి అని రైతులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ లోపించడం వల్ల మధ్యవర్తులు మళ్లీ రంగప్రవేశం చేసి రైతులను నిలువునా దోచుకుంటున్నారు.గత ఎన్నికల్లో ధరణిపై ఉన్న ప్రజా వ్యతిరేకతను బీఆర్ఎస్ ప్రభుత్వం తక్కువ అంచనా వేసి భారీ మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు అదే బాటలో భూభారతి వల్ల వచ్చే ఫిర్యాదులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భూమి అనేది సగటు మనిషికి అత్యంత సెంటిమెంట్ , ఆర్థిక మూలాధారం. అక్కడ చిన్న తప్పు జరిగినా అది పాలనపై తీవ్ర వ్యతిరేకతకు దారి తీస్తుంది. భూభారతి పట్ల పెరుగుతున్న అసంతృప్తిని ప్రభుత్వం సకాలంలో గుర్తించకపోతే, అది రాబోయే ఎన్నికల్లో ప్రస్తుత ప్రభుత్వానికి చేదు అనుభవాలను మిగిల్చే అవకాశం ఉంది.అసలు ఇలాంటి స్కాములు ఎందుకు జరుగుతున్నాయి? వ్యవస్థలో పారదర్శకత ఎక్కడ లోపిస్తోంది? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. కేవలం ఒక పోర్టల్‌ను మార్చి మరొకటి తీసుకురావడం వల్ల ప్రయోజనం ఉండదు. అది పటిష్టమైన భద్రతతో, సామాన్యుడికి అర్థమయ్యేలా ఉండాలి. అధికారులు, ఐటీ నిపుణులు నిరంతరం పర్యవేక్షించని పక్షంలో ఏ వ్యవస్థ అయినా అక్రమార్కులకు అడ్డాగా మారుతుందన్న ఆందోళన కనిపిస్తోంది.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో కొత్త రూల్



**హైదరాబాద్, జనవరి 17,( వెలుతురు)**

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్, పట్టణ అభివృద్ధిని ప్రభావితం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 10 అంతస్తులు దాటి నిర్మించే భవనాలకు టీడీఆర్ కొనుగోలు తప్పనిసరి చేసింది. చెరువులు, నదుల పరిరక్షణకు భూసేకరణను వేగవంతం చేసేందుకు ఆకర్షణీయమైన టీడీఆర్ ప్యాకేజీని ప్రకటించింది. హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని, పట్టణ అభివృద్ధిని ప్రభావితం చేసేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని చెరువులు, నదుల పరిరక్షణతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం భూసేకరణను వేగవంతం చేసేందుకు 'టీడీఆర్' నిబంధనలను సవరిస్తూ పురపాలక శాఖ జీవో నం.16ను విడుదల చేసింది. ఈ కొత్త ఉత్తర్వులు ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించిన తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని 300 డివిజన్లకు వర్తిస్తాయి.కొత్త నిబంధనల ప్రకారం.. నగరంలో 10 అంతస్తులు దాటి నిర్మించే ప్రతి భవనానికి టీడీఆర్ కొనుగోలు తప్పనిసరి చేశారు. 11వ అంతస్తు నుంచి పై అంతస్తుల వరకు మొత్తం నిర్మాణ విస్తీర్ణంలో 10 శాతానికి సమానమైన టీడీఆర్ సర్టిఫికెట్లను బిల్డర్లు సమర్పించాల్సి ఉంటుంది. దీనివల్ల మార్కెట్‌లో నిల్వ ఉన్న టీడీఆర్ బాండ్లకు విపరీతమైన డిమాండ్ పెరుగుతుంది. ఒకవేళ బిల్డర్లు తమ భూమిని ప్రభుత్వానికి ఉచితంగా అప్పగిస్తే.. వారికి సెట్‌బ్యాక్, భవన ఎత్తు నిబంధనలలో ప్రత్యేక సడలింపులు కూడా కల్పిస్తారు.చెరువులు, నదుల సమీపంలోని పట్టా భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ఆకర్షణీయమైన ప్యాకేజీని ప్రకటించింది. ఎఫ్‌టీఎల్ పూర్తిస్థాయి నీటి మట్టం పరిధిలోని భూములకు 200 శాతం టీడీఆర్, చెరువుల బఫర్ జోన్లలోని భూములకు 300 శాతం టీడీఆర్, బఫర్ వెలుపలి భూములు అభివృద్ధి కోసం సేకరిస్తే ఏకంగా 400 శాతం టీడీఆర్ ఇవ్వాలని నిర్ణయించారు. అయితే, భూసేకరణ విస్తీర్ణం ఒక ఎకరా కంటే ఎక్కువగా ఉంటే ఆ దరఖాస్తును ప్రభుత్వం నేరుగా పరిశీలిస్తుంది. మూసీ నది పరీవాహక ప్రాంతం, చెరువుల సుందరీకరణకు భూ యజమానుల నుంచి ఎదురవుతున్న అడ్డంకులను తొలగించడానికి ఈ నిర్ణయం దోహదపడనుంది.గతంలో జారీ చేసిన సుమారు రూ. 10 వేల కోట్ల విలువైన టీడీఆర్ సర్టిఫికెట్లు మార్కెట్‌లో పేరుకుపోయి, వాటి విలువ పడిపోయింది. ఫలితంగా యజమానులు భూములు ఇచ్చేందుకు నిరాకరిస్తూ నగదు పరిహారం కోరుతున్నారు. ఇప్పుడు పెద్ద భవనాల నిర్మాణానికి టీడీఆర్ తప్పనిసరి చేయడం వల్ల, బిల్డర్లు వీటిని కొనుగోలు చేయక తప్పదు. దీనివల్ల మార్కెట్‌లో టీడీఆర్ ధర పెరగడంతో పాటు, ప్రభుత్వంపై నగదు పరిహారం భారం తగ్గుతుంది. తద్వారా నిధుల కొరతతో ఆగిపోయిన రోడ్ల విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు వేగవంతం కానున్నాయి.

# మూసీ ప్రక్షాళనకు టీడీఆర్




**హైదరాబాద్, జనవరి 17,( వెలుతురు)**

హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణలో ఒక కొత్త అధ్యాయానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నగరం చుట్టూ ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు, నదుల పరిరక్షణే ధ్యేయంగా రేవంత్ రెడ్డి సర్కారు అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు తీసుకొచ్చిన రూల్స్ వల్ల చెరువుల సంరక్షణతోపాటు ప్రతిష్టాత్మకంగా భావించే మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టులో కదలిక రానుంది. టీడీఆర్‌లో మార్పులు చేర్పులు కేవలం ఆక్రమణ తొలగింపు మాత్రమే కాకుండా భూమిని కోల్పోయే పట్టాదారులకు ఊరట కల్పించేలా ఉన్నాయి. తెలంగాణ పురపాలక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 16 ద్వారా భవన నిర్మాణ నిబంధనలు -2012లో కీలక సవరణలు చేసింది. సుప్రీంకోర్టు, ఎన్‌జీటీ ఆదేశాలతో జలాశయాల పరిరక్షణకు ఈ నిర్ణయం తీసుకుంది. చెరువుల ఎఫ్టీఎల్, నదుల ఎంఎఫ్ఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న పట్టా భూములను స్వాధీనం చేసుకునే క్రమంలో భూ యజమానులకు భారీగా నగదు పరిహారానికి ప్రత్యామ్నాయంగా టీడీఆర్‌ను ఇవ్వబోతోంది. ఈ సవరణలు కేవలం నోటిఫైడ్ ప్రాజెక్టులకు, అంటే హైడ్రా, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ వంటి సంస్థలు చేపట్టే పనులకు మాత్రమే వర్తిస్తాయి. ఇది తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని 300 డివిజన్ల వరకు అంటే ఔటర్ రింగ్ రోడ్డు వరకు అమలులోకి రానుంది. గతంలో ఉన్న టీడీఆర్ నిబంధనలను ప్రభుత్వం మరింత వెసులుబాటు కల్పించింది. స్వచ్ఛందంగా భూమిని అప్పగించే వారికి ప్రోత్సాహకాలు పెంచింది. ఇప్పుడు విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం పరిహారం మార్చింది. చెరువుల పూర్తి స్థాయి ఈఒఅ, ఓఈఒ పరిధిలో ఉన్న భూములకు, ఆ యజమాని వదులుకున్న నిర్మిత విస్తీర్ణానికి ఏకంగా 200 శాతం టీడీఆర్ మంజూరు చేస్తారు. చెరువులు లేదా నదుల బఫర్ జోన్‌లలో ఉన్న భూములను అప్పగిస్తే 300 శాతం టీడీఆర్ లభిస్తుంది. జవనరుల అభివృద్ధి, రహదారి విస్తరణ లేదా బఫర్ జోన్ వెలుపలి భూములను ప్రభుత్వం సేకరించాల్సి వస్తే ఏకంగా 400 శాతం టీడీఆర్ ఇవ్వనున్నారు. ప్రైవేటు భూముల్లో నాలా విస్తరణ చేపడితే, రోడ్డు విస్తరణకు ఇచ్చే విధంగా 400 శాతం టీడీఆర్ వర్తింపజేస్తారు. దీని వల్ల నిర్వాసితులు ప్రభుత్వం నుంచి నగదు కోసం ఎదురు చూడాల్సిన పని లేదు. టీడీఆర్ సర్టిఫికెట్ల ద్వారా మార్కెట్‌లో మంచి లాభం పొందే ఛాన్స్ ఉంది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు 10వేల కోట్లకుపైగా విలువైన టీడీఆర్ సర్టిఫికెట్లు జారీ అయ్యాయి. దీని వల్ల మార్కెట్‌లో వాటి సరఫరా పెరిగింది. దీంతో డిమాండ్ పడిపోయింది. దీని వల్ల భూ యజమానులు టీడీఆర్ తీసుకోవడానికి అంగీకరించడం లేదు. కేవలం నగదు రూపంలోనే పరిహారం అడుగుతున్నారు. అందుకే రూల్స్ మార్చిన ప్రభుత్వం ఈ ఇబ్బందిని అధిగమించాలని చూస్తోంది. అందుకే బిల్డర్స్‌కు కొన్ని రూల్స్ పెట్టింది. హైదరాబాద్‌లో పది అంతస్తులకు మించిన భవనాలు నిర్మిస్తే టీడీఆర్ వినియోగించుకోవాలి. అంటే 11 అంతస్తు నుంచి నిర్మించే ప్రతి ఫ్లోర్‌కు చదరపు అడుగు విస్తీర్ణంలో పది శాతానకకి సమానమైన టీడీఆర్ కచ్చితంగా కొనుగోలు చేయాలి. ఈ రూల్ వల్ల మార్కెట్‌లో టీడీఆర్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది. టీడీఆర్‌లు చెల్లుబాటు అవుతాయని ప్రజలకు మేలు జరుగుతుందని అంచనా వేస్తున్నారు. టీడీఆర్ జారీ ప్రక్రియలో ఎటువంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ కఠినమైన రూల్స్ పెట్టింది. టీడీఆర్ ఇచ్చే ముందు ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారుల నుంచి తప్పనిసరిగా క్లియరెన్స్ తీసుకోవాలి. భూ యజమాని అందుబాటులో లేకపోయినా లేదా టైటిల్ వివాదాలు ఉన్నా ఆ టీడీఆర్‌ను టీడీఆర్ బ్యాంకులో జమ చేస్తారు. వివాదం పరిష్కారమైన తర్వాత అసలు ఓనర్‌కు అప్పగిస్తారు. ఒక ఎకరం కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న భూములకు టీడీఆర్ ఇవ్వాలంటే ముందస్తుగా రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. భూమిని ఉచితంగా ప్రభుత్వానికి అప్పగించే సంస్థలకు మరిన్ని ఆఫర్లు ప్రకటించింది ప్రభుత్వం. వారు తమ ప్రాజెక్టులో సెట్ బ్యాక్‌ల సడలింపు ఉంటుంది. అదనపు అంతస్తుల నిర్మాణం, అదనపు నిర్మిత విస్తీర్ణంలో వెసులుబాటు పొందవచ్చు. ఏ నిబంధన అయినా సరే ఫైర్, ఎయిర్‌పోర్టు అథారిటీ రూల్స్‌కు అనుగుణంగానే ఉంటుంది.

# గంటాకు క్యాబినెట్ హోదా...



**విశాఖపట్టణం, జనవరి 17,( వెలుతురు)**

ఉత్తరాంధ్రలో ఆయనో పవర్ ఫుల్ లీడర్. ఎమ్మెల్యేగా గెలిచినా, పార్టీ పవర్‌లో ఉన్నా సరే ఆయనకు అత్యంత ఇష్టమైన పదవి మాత్రం దక్కలేదు. బుగ్గకారు యోగం కోసం 18 నెలలుగా ఊగిసలాటలో ఉన్న ఆయనకు ఎట్టకేలకు లక్కీ ఛాన్స్ దక్కబోతోందట. అత్యంత కీలకమైన పదవి ఆయన తలుపు తట్టబోతోందట. ఇప్పటికే సీఎం చంద్రబాబు ఆయనకు ఇండికేషన్ ఇచ్చారట. ఇంతకు ఎవరా నేత? ఆయన ఆశిస్తున్న పదవేంటి? ఆ లీడర్‌కు దక్కే పోస్ట్ ఏంటి?మంత్రి పదవి కోసం వెయిటింగ్‌లో ఉన్న మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు..త్వరలోనే గుడ్ న్యూస్ రాబోతోందట. గతంలో రెండుసార్లు మంత్రిగా పనిచేసి ఓ రేంజ్‌లో హవా నడిపించిన ఆయన..18నెలలుగా తనకు ఇష్టమైన పదవి దక్కకపోవడంతో అన్ హ్యాపీగా ఉన్నారట. కూటమి ప్రభుత్వంలో ఆయనకు ఎదురుచూపులు తప్పడం లేదట. తనకంటే జూనియర్లు, ఒకప్పుడు తాను టికెట్ రికమెండ్ చేస్తే పాలిటిక్స్‌లోకి వచ్చిన వాళ్లు మంత్రి పదవిలో ఉంటే..తాను మాత్రం ఓ ఎమ్మెల్యేగా ఉండిపోవాల్సి వచ్చిందనే అసహనంలో ఉన్నారట. అయితే గంటాకు లక్కీ ఛాన్స్ దక్కబోతోందట.ఆయను అదృష్టం వరించబోతోందని..మంత్రి పదవి కాకపోయినా సరే, దాదాపుగా అదే స్థాయి కలిగిన పదవి దక్కబోతోందని తెలుగు తమ్ముళ్లలో జోరుగా చర్చ సాగుతోంది. ఇంతకీ ఏంటా పదవి అంటే ఉత్తరాంధ్ర ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ పోస్ట్. ఈ పదవిని సీఎం చంద్రబాబు గంటాకు కట్టబెట్టబోతున్నారని పెద్దఎత్తున ప్రచారం సాగుతోంది. ఈ మధ్యే ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీలను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమలు, పెట్టుబడులు తేవడం, పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ అభివృద్ధి వికేంద్రీకరణ చేపట్టాలని ప్రభుత్వం టాస్క్‌గా పెట్టుకుంది.ఉత్తరాంధ్ర ఎకనామిక్ రీజియన్ పరిధిలోకి 9 జిల్లాలు వస్తున్నాయి. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, పాడేరు, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, రాజమహేంద్రవరం వరకు విస్తరించారు. 9 జిల్లాల పరిధిలో ఎకనామికి రీజియన్ అథారిటీ ఛైర్మన్ పదవి చాలా ప్రతిష్టాత్మకమైనదిగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఉత్తరాంధ్ర ఎకనామిక్ రీజియన్‌లో భారీగా పరిశ్రమలు వస్తున్నాయి. గూగుల్, రైడన్, బ్రూక్ ఫీల్డ్ డేటా సెంటర్లతో పాటుగా, దిగ్గజ ఐటీ కంపెనీలు, ప్రఖ్యాత స్టార్ హోటల్స్, ఏరో స్పేస్ ప్రాజెక్టులు, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, మిట్టల్ స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్కు, ఎంఎస్ఎంఈ పార్కులు వంటివి వేలాది ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు.ఈ పరిశ్రమలకు అవసరమైన ప్రభుత్వ భూమి చాలా ఉన్నప్పటికీ, ఇంకా రైతుల నుంచి సేకరణ చేయాల్సి వస్తోంది. ఈ ప్రాసెస్‌ను కూల్‌గా డీల్ చేయడం ప్రభుత్వానికి ఛాలెంజ్‌గా మారింది. చాలా గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు విపక్ష వైసీపీ ఆధీనంలో ఉండటంతో గ్రామసభల తీర్మానాలు చేయడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ పనికి స్థానికంగా చాకచక్యంగా పావులు కదిపి..సమస్యలు లేకుండా స్మూత్‌గా భూసేకరణ పూర్తి చేయగల లీడర్ కోసం కూటమి సర్కారు చూస్తోంది. ఉత్తరాంధ్ర ఎకనామిక్ రీజియన్ పరిధిలో అంత సమర్ధత ఉన్న నేత గంటా శ్రీనివాసరావు మాత్రమేనని చంద్రబాబు, లోకేశ్ భావిస్తున్నారట. అందుకే ఆయనకు లోపాయికారీగా ఈ వ్యవహారాలు అప్పగించారట.గంటా శ్రీనివాసరావు నియోజకవర్గం భీమిలిలో..డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలు, ఏరో స్పేస్ రిలేటెడ్ ఇండస్ట్రీస్, స్టార్ హోటల్స్, ఇన్ ఫ్రా ప్రాజెక్టుల పేరుతో లక్షలాది కోట్ల రూపాయలు పెట్టుబడులు రాబోతున్నాయి. వీటి కోసం కొన్ని వేల ఎకరాల భూమి అవసరం. ఇప్పటికే గూగుల్, అదానీ డేటా సెంటర్ కోసం భీమిలిలో 200 ఎకరాల వరకు ప్రభుత్వం భూమిని కేటాయించగా, రైతుల నుంచి భూమి సేకరించాల్సి వచ్చింది. దీంతో సీఎం చంద్రబాబు..ఎమ్మెల్యే గంటాతో మాట్లాడి..భీమిలిలో ల్యాండ్ అక్విజేషన్‌కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారట. అంతేకాదు ఉత్తరాంధ్ర ఎకనామిక్ రీజియన్ అథారిటీ ఛైర్మన్ పదవి ఇస్తామని ఆఫర్ కూడా ఇచ్చారట. దీంతో గంటా తన నియోజకవర్గంలో వైసీపీ వర్గానికి చెందిన నేతలు, రైతలను కూడా ఒప్పించి ప్రభుత్వానికి భూమి అప్పగించేలా చేయడంలో చక్రం తిప్పుతున్నారట.కేవలం భీమిలిలోనే కాదు, విశాఖ, అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా గంటాకు పెద్దఎత్తున అనుచరగణం ఉండటంతో ఆయా ప్రాంతాల సమీకరణల బాధ్యతలు కూడా అప్పగించారంటున్నారు. ఉత్తరాంధ్ర ఎకనామిక్ రీజియన్ పరిధిని హ్యాండిల్ చేయాలని గంటాకు ఇండైరెక్ట్‌గా బాధ్యతలు అప్పగించినట్లు టాక్. దీంతో గంటా తనదైన శైలిలో చక్రం తిప్పుతూ తన సత్తా ఏటో చంద్రబాబు, లోకేశ్‌లకు చూపుతున్నారట. వచ్చే మార్చిలో గూగుల్ డేటా సెంటర్ భూమి పూజ చేయడానికి వీలుగా గంటా అడ్డంకులు తొలగించడంతో ఇటు గంటా, అటు టీడీపీ అధిష్టానం ఫుల్ హ్యాపీ అంటున్నారు. తన స్థాయికి తగ్గ సరైన పదవి లేకపోయిందని అసంతృప్తిలో ఉన్న గంటాకు మంత్రిగా మాత్రమే పరిమితం కాకుండా, ఏకంగా 9 జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతోనూ సమీక్షలు చేయగల లక్కీ పోస్టు వచ్చినట్లేనని విశాఖ రాజకీయవర్గాల్లో ప్రచారం ఊపందుకుంది. అయితే గంటా కల నెరవేరడానికి ఎంత టైమ్ పడుతుందో చూడాలి.

# మన శంకరవరప్రసాద్ గారు


## రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు





టాలీవుడ్‌లో సంక్రాంతి సీజన్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్న సినిమాగా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, విజయవంతమైన దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పండగకు విడుదలై థియేటర్లలో జోరుగా సాగుతోంది. ప్రమోషన్ల దశ నుంచే భారీ అంచనాలు ఏర్పడగా, విడుదల తర్వాత ఆ అంచనాలను వసూళ్ల రూపంలో నిజం చేస్తోంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో థియేటర్లకు తరలిరావడంతో అన్ని ప్రాంతాల్లోనూ షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. వీకెండ్ కావడంతో కలెక్షన్లు మరింత ఊపందుకున్నాయి. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్‌లోనూ ఈ సినిమానే ముందంజలో ఉంది. బుక్‌మైషో వేదికగా ఇప్పటివరకు దాదాపు 2.5 మిలియన్ల టికెట్లు అమ్ముడవడం ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనం.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా తొలి రోజే భారీ ఓపెనింగ్‌ను నమోదు చేసింది. ఆ తర్వాత రోజురోజుకీ వసూళ్లు పెరుగుతూ మూడో రోజుకు రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను, నాలుగో రోజుకు రూ.200 కోట్ల క్లబ్‌ను దాటింది. తాజాగా ఐదు రోజుల కలెక్షన్లను మేకర్స్ అధికారికంగా ప్రకటించగా, ప్రపంచవ్యాప్తంగా రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు వెల్లడించారు. ఇది ఒక ప్రాంతీయ సినిమాకు ఆల్‌టైమ్ రికార్డు అని పేర్కొంటూ స్పెషల్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేశారు.నిర్మాతల ప్రకటనలో 'ప్రతి మార్కెట్‌లో 'మన శంకర వరప్రసాద్ గారు' డామినేషన్ కొనసాగుతోంది. మెగా సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా ఈ చిత్రం ఐదు రోజుల్లోనే రూ.226 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. ఇది రీజినల్ సినిమా చరిత్రలో అరుదైన ఘట్టం' అని పేర్కొన్నారు. వీకెండ్ మొత్తం సినిమా ట్రెండ్ కొనసాగుతుందని కూడా వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవికి జోడీగా నయనతార నటించగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించారు. వీటీవీ గణేశ్, యూట్యూబర్ నందన తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.

# చేతులు మారిన మద్రాస్ ఎన్టీఆర్ ఇల్లు

## కొత్తగా తీర్చిదిద్దుతున్న చదలవాడ సోదరులు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటుడు, దివంగత ఎన్.టి.రామారావు నివసించిన చెన్నైలోని ఇల్లు నందమూరి సోదరుల నుంచి చదలవాడ సోఓదరుల చేతుల్లోకి వెళ్లింది. దానిని అమ్మేయడంతో ఇప్పుడు వారు పూర్వపుశోభ తీసుకొచ్చే దిశగా పునరుద్ధరణ పనులు చేపట్టారు. జరుగుతున్నాయి. ఇవి పూర్తయిన తర్వాత ప్రజలు సందర్శించడానికి అనుమతించనున్నారు. నేడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన ఇంటికి సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. చెన్నై త్యాగరాయనగర్‌లోని బజుల్లా రోడ్డులో సుమారు వెయ్యి గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటిని 1953లో ఎన్టీఆర్ తన సతీమణి బసవతారకం పేరిట కొనుగోలు చేశారు. ఈ ఇల్లు ఆయనకు ఎంతో కలిసి వచ్చిందని చెబుతారు. కొన్నేళ్లకు కళా విహీనంగా మారిన ఆ ఇంటికి పూర్వపు వైభవం తీసుకొచ్చేందుకు పలువురు అభిమానులు ప్రయత్నించినా సుమారు 30 మంది వారసులు ఉండటంతో ఆ ప్రయత్నాలు కొలిక్కిరాలేదు. ప్రస్తుతం ఆ ఇంటిని తాము కొనుగోలు చేసినట్లు నందమూరి కుటుంబానికి సన్నిహితులు, బంధువులైన చదలవాడ సోదరులు తిరుపతిరావు, శ్రీనివాసరావు వెల్లడించారు. ఆ ఇంటికి మరమ్మతు పనులు ప్రారంభించారు. నిర్మాణశైలిని మార్చకుండా తీర్చిదిద్దుతున్నారు. ఇంటి ముందు ఉన్న ఫ్లైవర్ పైనుంచి వెళ్లేవారు చూసినా కనిపించేలా ఇంటి ప్రధాన ద్వారం పైన 'శ్రీకృష్ణపాండవీయం' చిత్రంలో సుయోధనుడి పాత్రలో కనిపించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు ఎన్టీఆర్ ఇంటిని చూసి ఆనందించేలా ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇటీవల చదలవాడ శ్రీనివాసరావు వెల్లడించారు. ఎన్టీఆర్ నివాసం అప్పట్లో అభిమానులతో కళకళలాడేది. పలువురు అభిమానులు మద్రాస్‌కు చేరుకుని తమ అభిమాన నటుడు ఎన్టీఆర్‌ను కనులారా చూసి ఆనందించేవారు. తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు తరలడం, ఎన్టీఆర్ కుటుంబం చెన్నైను వీడటం వంటి కారణాలతో ఆ ఇంటిని పట్టించుకునేవారు లేకపోయారు.




# హిట్టు కొట్టి చూపించా

## వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా: శర్వానంద్

'నారీ నారీ నడుమ మురారి'తో చెప్పి మరీ హిట్టు కొట్టాన'ని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఈ కథ విన్న తొలిరోజు నుంచే ఇది తనకెంతో నమ్మకాన్ని కలిగించిందని.. ఈ సినిమా ఎప్పుడు విడుదల చేసినా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవుతుందని ముందే ఊహించానని.. ఇప్పుడా నమ్మకం నిజమైనందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శర్వా హీరోగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు శ్రీను వైట్ల అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. హిట్ కొడతానని చెప్పి మరీ కొట్టాను. సంక్రాంతికి రావాలన్న నా కల నెరవేర్చినందుకు నిర్మాత అనిల్‌కు ధన్యవాదాలు. నేను చాలా రోజులుగా హిట్ కోసం ఎదురు చూస్తున్నా. నాకు ఆ హిట్ ఇచ్చిన దర్శకుడు రామ్ అబ్బరాజుకు కృతజ్ఞతలు. ఈ చిత్రానికి మరో హీరో నరేశ్. మా నాన్న పాత్ర పోషించారు. సినిమా చూసిన వాళ్లంతా 'చాలా రోజుల తర్వాత ఇంతలా నవ్వుకున్నామ'ని చెప్తుంటే ఆనందంగా అనిపించింది. నేనెప్పుడు సంక్రాంతికి వచ్చినా అన్ని సినిమాలు ఆడతాయి. అందుకే ఇకపై ప్రతి సంక్రాంతికి నాకోసం ఒక స్లాట్ పక్కన పెట్టండి ..వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా. శ్రీను వైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీస్ నిర్మించనున్న నా తదుపరి సినిమా పండక్కే వస్తుందని అన్నారు. పండగ చివర్లో రావడం వల్ల ఎక్కువ థియేటర్లు ఇవ్వలేకపోయాం. కానీ, వచ్చే వారం నుంచి స్క్రీన్స్ పెరగబోతున్నాయి. ఇది చాలా పెద్ద హిట్ కొట్టబోతుందని అన్నారు నిర్మాత దిల్‌రాజు.

# యుఫోరియా అందరికీ కనెక్ట్ అవుతుంది

## ట్రైలర్ విడుదలలో దర్శకుడు గుణశేఖర్




'యుఫోరియా'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు దర్శకుడు గుణశేఖర్. ఆయన దర్శకత్వంలో భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రమిది . ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ ఆలోచింపచేస్తుందన్నారు. యుఫోరియా'కు ప్రతి కుటుంబంలో ఒకరు కనెక్ట్ అవుతారు. కొత్త వాళ్లతో ఈ సినిమా చేయాలని 6 నెలలు ఆడిషన్స్ చేశాం. 20 మంది కొత్తవారిని తీసుకున్నాం. టీనేజ్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన వయసు. ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించినవారు అందరూ టీనేజ్ వాళ్లే. కథ వింటున్నప్పుడే సారా అర్జున్ అయితే బాగుంటుందని నిర్మాత నీలిమ చెప్పింది. సారా అర్జున్ నటిస్తేనే ఈ సినిమా తీద్దాం లేదంటే ఆపేద్దాం అని ఆమెతో చెప్పా. రేపు సినిమా చూశాక కూడా అందరూ ఇదే అంటారు. అంత గొప్పగా నటించింది. ఈ అమ్మాయి వయసు 17 ఏళ్లు అయినా.. చాలా ఉన్నతంగా ఆలోచిస్తుంది. ఈ రోజుల్లో ఇలాంటి కథ కచ్చితంగా ప్రేక్షకుల చెప్పాలి అని వెంటనే ఓకే చేసేసిందని అన్నారు. ఇందులో ఎంతో కీలకమైన మరో పాత్ర వింధ్య.. ఈ పాత్ర కోసం భూమికని తీసుకుందాం అని నీలిమ చెప్పగానే వద్దు అన్నాను. ఎందుకంటే భూమికను తల్లి పాత్రలో చూడడం నాకు ఇష్టం లేదు. తను ఎప్పటికీ నాకు ఒక్కడు'లో స్వప్నగానే కనిపిస్తుంది. కానీ, ఆమె అయితేనే ఈ పాత్రకు న్యాయం చేస్తుందనిపించింది. వెళ్లి అడగ్గానే కొడుతుందేమో అనుకున్నా.. స్క్రిప్ట్ చదివి ఓకే చేసింది. కొందరు నటీమణులు కేవలం గ్లామర్ పాత్రలే చేస్తామంటున్నారు. భూమిక ఈ సినిమాలో 17 ఏళ్ల అబ్బాయికి అమ్మగా నటించి వాటిని బ్రేక్ చేసింది. 'యుఫోరియా' రిలీజ్ అయిన తర్వాత ఆమె కచ్చితంగా ప్రశంసలు అందుకుంటుంది. అంటూ గుణశేఖర్ ప్రశంసలు కురిపించారు.

# మరో భిన్నమైన కథతో ధనుష్..కర మూవీ

రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు పరిమితం కాకుండా, ఎప్పటికప్పుడు కొత్త కథలు, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న తమిళ స్టార్ ధనుష్ మరోసారి వార్తల్లో నిలిచారు. కథల ఎంపికలో తనకంటూ ప్రత్యేకమైన స్టైల్‌ను కొనసాగిస్తున్న ధనుష్, గత ఏడాది మూడు భాషల్లో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించాడు.గత ఏడాది తెలుగులో 'కుబేరా', తమిళంలో 'ఇడ్లీ కడాయ్', హిందీలో 'తేరే ఇష్క్ మేన్' చిత్రాల్లో నటించిన ధనుష్, ఈ మూడింటిలో 'ఇడ్లీ కడాయ్' మినహా మిగిలిన రెండు సినిమాలతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందుకున్నాడు. ఈ విజయాలతో మరోసారి తన మార్కెట్‌ను మరింత పెంచుకున్న ఈ హీరో, ఇప్పుడు మరో సరికొత్త పాత్రతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఆ సినిమానే 'కర'. 'పోర్ తోజిల్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని తాజాగా సంక్రాంతి కానుకగా మేకర్స్ టైటిల్‌తో పాటు టీజర్‌ను విడుదల చేశారు. విడుదలైన టీజర్ ఒక్కసారిగా సినిమాపై అంచనాలను భారీగా పెంచింది.రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ధనుష్ ఇప్పటివరకు చేయని కొత్త రోల్‌లో కనిపించనున్నాడని టీజర్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. మట్టి వాసనతో కూడిన కథనం, పవర్‌ఫుల్ ప్రెజెన్స్‌తో ధనుష్ కనిపించిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. కథ, పాత్ర పరంగా ఈ సినిమా పూర్తిగా భిన్నంగా ఉండబోతోందనే సంకేతాలు టీజర్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి.




# ప్రభాస్ స్పిరిట్‌కు డేట్ ఫిక్స్

## 2027 మార్చి5న విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్,సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరిగిపోతున్నాయి, గత కొన్ని రోజులుగా ఈ చిత్రం 2027 సంక్రాంతి బరిలో నిలుస్తుందని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ విడుదల తేదీపై చిత్ర యూనిట్ క్లారిటీనిస్తూ ఒక కీలక ప్రకటన చేసింది, అందరూ ఊహించినట్లుగా సంక్రాంతికి కాకుండా, ఈ చిత్రం 2027, మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సంక్రాంతి రేసు నుండి తప్పుకున్నప్పటికీ, మార్చి 5న విడుదల కావడం వల్ల ఈ సినిమాకు లాంగ్ సమ్మర్ సీజన్ ప్లస్ పాయింట్‌గా మారనుంది, పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రభాస్ కనిపించనున్న ఈ సినిమా కోసం సందీప్ రెడ్డి వంగా ఒక విభిన్నమైన, రా యాక్షన్ డ్రామాను సిద్ధం చేస్తున్నారు. ప్రభాస్ తన కెరీర్లో మొదటిసారిగా ఒక సీరియస్ ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ప్రభాస్ సరసన తృప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రలో మెరవనున్నారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత వంగా తీస్తున్న సినిమా కావడంతో వరల్డ్ వైడ్ మార్కెట్ ఈ చిత్రంపై కన్నేసింది, అధికారిక విడుదల తేదీ వెల్లడి కావడంతో ప్రభాస్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన 'సౌండ్ స్టోరీ' టీజర్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చింది, ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

# మేడారం జాతరకు దగ్గరపడుతున్న ఘడియలు

**- భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులకు ప్లాన్**



**వరంగల్,జనవరి( వెలుతురు):**
ఆసియా ఖండంలోనే అతిపెద్ద మహోత్సవం మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు శరవేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇంటిల్లిపాది తరలివెళ్లి మొక్కులు చెల్లించడం ఆనవాయితీ. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర సమీపిస్తున్న వేళ ఇప్పటికే చాలా మంది భక్తులు మేడారం బాట పడుతున్నారు. ఈనెల 28, 29, 30, 31 తేదీల్లో మహాజాతర జరగనుండగా భక్తులను తరలించేందుకు ఆర్టీసీ అధికారులు సమాయత్తం అవుతున్నారు. జాతర జరిగే మూడు రోజుల ముందు నుంచే ప్రత్యేకంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుంచి వివిధ ప్రాంతాల మీదుగా మేడారానికి భక్తులతను సురక్షితంగా తరలించేందుకు భూపాలపల్లి ఆర్టీసీ డిపో అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ నెల 25 నుంచి మొదలై జాతర మొదలు ఫిబ్రవరి 1 వరకు ప్రత్యేక బస్సులను నడిపించనున్నారు. 8 రోజుల పాటు భక్తులను తరలించేందుకు ప్రత్యేకంగా 340 బస్సులను సిద్ధం చేశారు. రోజుకు సుమారు 50 ట్రిప్పులను నడిపించనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఇందుకు నాలుగు టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. సకాలంలో ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడంలో గతంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపించాయి. ఫలితంగా ప్రైవేటు వాహనాల్లోనే భక్తులు తరలివెళ్లడంతో అతి తక్కువ మంది ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఎదురైందనే ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం మహిళల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఈ జాతరలో ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలను కల్పించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న తరహాలోనే సూపర్ లగ్జరీ బస్సులు మినహా ఎక్స్‌ప్రెస్, ఆర్డీనరీల్లో మేడారానికి తరలివెళ్లే భక్తులకు ఉచిత ప్రయాణ సదుపాయం ఉంటుందని అధికారులు వెల్లడించారు. అయితే, చార్జీల పెంపు ఉంటుందనే చర్చ సాగతుండగా వాటిపై ప్రభత్వం ఇప్పటికి స్పష్టతనివ్వలేదు. గత జాతర మాదిరిగానే చార్జీలను అమలు చేస్తారా.. లేదా పెంచుతారా? అనే విషయం తెలియాల్సి ఉంది. మరోవైపు 340 బస్సులను ఏర్పాటు చేస్తున్న అధికారులు వీటిని సమయానుకూలంతో పాటు ప్రయాణికలకు సరిపడా బస్సులను సకాలంలో అందుబాటులో ఉంచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలనే డిమాండ్ భక్తుల నుంచి వ్యక్తమవుతోంది.

# అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- కారు పల్టీలు కొట్టడంతో ఇద్దరు టీచర్ల మృతి**

**- మరో ముగ్గురు టీచర్లకు తీవ్ర గాయాలు**



**సూర్యాపేట,జనవరి17( వెలుతురు):**
అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు. మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులున్న కారు.. స్కూల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం.. శనివారం స్కూళ్లు తెరుచుకోవడంతో రోజువారీ విధుల్లో భాగంగా నల్గొండ నుంచి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలోని ప్రభుత్వ పాఠశాలకు కారులో బయలుదేరారు. అయితే.. అర్వపల్లి వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి పల్టీలు కొట్టి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు ఉపాధ్యాయుల్లో కస్తూర్బా గాంధీ ఏఎస్‌వో కల్పన అక్కడికక్కడే మృతి చెందారు. హెడ్‌మాస్టర్ గీత పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ఆమె ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన మిగిలిన ముగ్గురు ఉపాధ్యాయులు ప్రస్తుతం.. సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే.. డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం శనివారం నుంచి పాఠశాలలు ప్రారంభం కావడంతో తుంగతుర్తిలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఓ కారులో తుంగతుర్తికి వెళు_న్నారు. ఈ క్రమంలో అరవపల్లి వద్ద కారు అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తుంగతుర్తి కస్తూర్బా విద్యాలయంలో ఎస్వోగా పనిచేస్తున్న కల్పన (40) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న గీతకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో తుదిశ్వాస విడిచారు. డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులకు గాయాలు కావడంతో 108లో సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు.

# నంద్యాలలో దారుణ ఘటన

**- పిల్లలకు విషమిచ్చి తల్లి ఉరేసుకుని ఆత్మహత్య**

**నంద్యాల,జనవరి 17( వెలుతురు):**
నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎన్ జి ఓ కాలనీ లలిత నగర్ లో శనివారం దారుణం జరిగింది. తన పిల్లలకు విషాన్ని ఇచ్చి తల్లి ఉరేసుకొని మరణించింది. టూ టౌన్ సిఐ తెలిపిన వివరాల ప్రకారం సుధా మల్లికా (26), ఉదయ్ లకు ఐదు ఏళ్ల కిందట వివాహం అయింది. వీరు గత కొంత కాలంగా లలిత నగర్ లో నివాసముంటున్నారు. వీరికి 5 ఏళ్ల బాబు, 6 నెలల పాప ఉన్నారు. ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తల్లి ఉరేసుకొని మరణించింది. మల్లికా మృతికి కుటుంబ కలహాలే కారణంగా ప్రాథమిక విచారణలో తేలినట్లు సిఐ తెలిపారు. ఆమెది హత్యనా.. లేక ఆత్మహత్యనా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సిఐ చెప్పారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని సమగ్ర విచారణ చేస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా ? తమ అమ్మాయిని అత్తా ఆడపడుచులు, భర్త కలిసి కొట్టి చంపారని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వార్డుల రిజర్వేషన్లపై ఉత్కంఠ

**- ఆయా వార్డులపై నేతల్లో ఆందోళన**

**- సమాచారం కోసం నేతలతో సంప్రదింపులు**




**కామారెడ్డి,జనవరి17( వెలుతురు):**
ఉమ్మడి జిల్లా మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సందడి మొదలైంది. నిజామబాద్ జనరల్ మహిళకు రిజర్వ్ అయ్యింది. అయతే వార్డులు, ఇతర మున్సిపాలిటీల వివరాలు అందా÷–లసి ఉంది. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు రిజర్వేషన్లపై ఆందోళన చెందుతున్నారు. గతానికి భిన్నంగా ఇప్పుడు రిజర్వేషన్లు కేటాయించే అవకాశం ఉండడంతో తమకు కలిసి వస్తుందో లేదోనని ఉత్కంఠకు గురవుతున్నారు. ఎన్నికల పక్రియలో భాగంగా అధికారులు సోమవారం తుది ఓటరు జాబితాను ప్రకటించగా, ఇక రిజర్వేషన్ల ఖరారు మాత్రమే మిగిలి ఉండంతో అంతా ఎదురుచూశారు. ఇప్పుడు అవికూడా ఖరారు కావడంతో మెల్లగా రంగంలోకి దిగుతున్నారు. వారం రోజుల క్రితం ఓటరు జాబితా డ్రాఫ్ట్‌ను విడుదల చేసిన అధికారులు, సోమవారం ఫొటోలతో కూడిన తుది ఓటరు జాబితాను అధికారికంగా ప్రచురించారు. మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ల వివరాలు, బూత్‌లను ప్రకటించనున్నారు. ఓటర్లు, వార్డులు, పురుష, మహిళా ఓటర్ల వివరాలను ప్రకటించిన అధికారులు ఇప్పుడు రిజర్వేషన్లకు సంబంధించిన వివరాల సేకరణలో నిమగ్నమైనట్లు సమాచారం. ఉన్నతాధికారులు సమాచారం అడిగిన వెంటనే ఇవ్వడానికి వారు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఆయా మున్సిపాలిటీలకు సంబంధించిన సమగ్ర సమాచారం తీసుకున్న రాష్ట్ర స్థాయి అధికారులు రాజధానిలోనే వాటిని ఖరారు చేయనున్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో అమలుచేసిన రిజర్వేషన్లు, జనాభా లెక్కల సమాచారాన్ని క్రోడీకరించి నిబంధనల ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను యూనిట్‌గా తీసుకొని రిజర్వేషన్లను ప్రకటిస్తారని తెలుస్తున్నది.ప్రతి మున్సిపల్‌లో వార్డులకు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పటికే సంబంధిత జిల్లా అధికారులు తీసుకున్నారు. రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు ఆయా మున్సిపాలిటీల్లో గత పాలక వర్గంలో ఉన్న రిజర్వేషన్లు, ఇప్పుడు ఉన్న ఓటర్ల వివరాల ఆధారంగా ఖరారు చేసే అవకాశం ఉన్నదని అధికారులు చెబుతున్నారు. ఆయా వార్డుల్లో పెరిగిన ఓటర్ల సంఖ్య, పెరిగిన కులాల వారీగా ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా ఇప్పటి రిజర్వేషన్లు ఉండనున్నాయి. పెరిగిన మున్సిపాలిటీల్లో వార్డుల సంఖ్య పెరుగుతుంది. దీని ఆధారంగా అక్కడ వార్డుల రిజర్వేషన్లు పూర్తిగా మారే అవకాశం ఉన్నదని అధికారులు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో బీసీ, ఎస్సీ, ఎస్టీల వారీగా ఓటర్ల వివరాలను సేకరించడంలో అధికారులు బిజీగా ఉన్నారు.

# జిల్లాలో పురపాలక ఎన్నికల హీట్

**- నేతల్లో మొదలైన కోలాహలం**




**మహబూబాబాద్,జనవరి17( వెలుతురు):**
జిల్లాలోని ఐదు పురపాలక సంఘాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. పురపాలక ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ వెలువడనుండడంతో పాటు, రిజర్వేషన్లు కూడా కొలిక్కి వచ్చాయి. దీంతో పట్టణాల్లో సందడిమొదలయ్యింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల పురపాలక సంఘాల్లో సామాజిక వర్గాల వారీగా వార్డుల సంఖ్య కోటాను ప్రకటించింది. దీంతో ఆశావాహులు ఏ వార్డులు ఏ కేటగిరికి రిజర్వు కావచ్చు అంటూ అంచనాలు వేస్తున్నారు. దీంతో పట్టణాల్లో సర్వత్రా వార్డుల రిజర్వేషన్లపై చర్చకొనసాగుతుంది. 2011 జనాభా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ రిజర్వేషన్లను నిర్ణయించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పురపాలక సంఘం అధికారులు కూడా వార్డుల రిజర్వేషన్ల ఖరారుకు కసరత్తులు చేసి సంబంధిత వివరాలను జిల్లా కలెక్టర్‌కు అందించినట్లు సమాచారం. సమావేశాలు.. సంప్రదింపులు వార్డు కౌన్సిలర్లు, ఛైర్మన్లు/ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు కానప్పటికీ ఇప్పటికే ప్రధాన పార్టీల నాయకులు ఆశావాహుల నుంచి పేర్లను తీసుకోవడంతో పాటు గెలుపు గుర్రాలు ఎవరనే అంశాలపై దృష్టి సారించారు. కాంగ్రెస్, భారాస, భాజపా, సీపీఐ, సీపీఎం పార్టీలు పుర ఎన్నికలకు సై అంటూ అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. అధికార పార్టీ పురపాలక సంఘాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఇటీవల మహబూబాబాద్, డోర్నకల్‌లో పర్యటించి అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించి పట్టణంలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశంచేశారు. గత నెలలో బిఆర్స్ నేత కేటీఆర్ సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హాజరై పురపాలికల్లో కూడా భారాస విజయం సాధించేందుకు సమష్టి కృషి చేయాలంటూ ముఖ్యనేతలకు సూచించి ఉత్సాహాన్ని నింపారు. భాజపా నాయకులు సైతం జిల్లా, పురపాలక సంఘాలవారీగా సమావేశాలను నిర్వహిస్తున్నారు. సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా పోటీకి మేము సై అంటూ వార్డుల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించారు.







Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com